

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 261, పేజీలు : 10+4 వెల : 6.50




## బంగ్లాపై భారత్ ఘన విజయం

7 వికెట్ల తేడాతో గెలుపు

వరుసగా నాలుగో విజయం

సెంచరీ చేసిన కోహ్లీ

– '7'లో

# 'జగనన్న చేదోడు'తో భారీ సాయం

## ● 'ఆరోగ్య సురక్ష'తో ఉచిత వైద్య సేవలు ● దేశమంతా మన రాష్ట్ర పొదుపు సంఘాలవైపే చూస్తోంది: సిఎం జగన్



గురువారం ఎమ్మిగనూరులో అబ్దిదారుల ఖాతాలకు నగదు జమచేస్తున్న సిఎం జగన్

**ఎమ్మిగనూరు అక్టోబరు19 ప్రభాతవార్త:** వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు కార్యక్రమం గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయి బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ముల, అక్కచెల్లమ్మలకు రూ.325.02 కోట్లు ఆర్థిక సహాయం కింద బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. ప్రతి ఏటా రూ.10 వేల ఆర్థిక సహాయం చేస్తూ ఈ నాలుగేళ్లలో ఈ పథకానికి రూ.1,252,52 కోట్లు ఖర్చు చేశామని సిఎం తెలిపారు. జగనన్న చేదోడు పథకంలో 1.80లక్షల మంది టైలర్లుకు మంచి జరుగుతోందని, 1.45లక్షల మంది నాయి బ్రాహ్మణలకు, రజకులకు మంచి జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

**ఆరోగ్య సురక్షతో ఉచిత వైద్య సేవలు..!**

ఆరోగ్య సురక్షతో అందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించామని సిఎం జగన్ పేర్కొన్నారు. నిరుపేద బిడ్డలు వెళ్లే స్కూళ్లను ప్రైవేట్‌కి అమ్మేసిన చంద్రబాబు పాలనకి నా నిరుపేద పిల్లలు బాగా చదవాలనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం పెట్టి సాధారణ క్లాసులను డిజిటల్ క్లాసులుగా మార్చిన మీ బిడ్డ పరిపాలనకు తేడా గమనించాలని సిఎం జగన్ కోరారు.

**దేశమంతా మన రాష్ట్ర పొదుపు సంఘాలను చూస్తోంది..!**

పొదుపు సంఘాల అక్కచెల్లమ్మలను మోసం చేస్తూ చంద్రబాబు అన్న మాటలు జ్ఞాపకం ఉందా? అని, అప్పట్లో టీవిల్లో ప్రకటనలు వచ్చేవని గుర్తు చేసి సిఎం వివరించారు. మంగళసూత్రం లాక్కెళ్లుతుంటే బాబు వచ్చి కాపాడారు అంటూ అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చేదని, బాబు సిఎం అయ్యాక అక్కచెల్లమ్మల పొదుపు సంఘాలు సి, డి గ్రేడ్‌కు దిగజారిపోయాయని, 18 శాతం పొదుపు సంఘాలు దిగజాయిపోయాయని, పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ పథకం కూడా చంద్రబాబు ఎత్తేశాడని సిఎం జగన్ ధ్వజమెత్తారు. అక్కచెల్లమ్మలకు తోడుగా మంచి అన్నగా, తమ్ముడిగా మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలోకి వచ్చి చేయి పట్టుకుని నడిపిస్తున్నాడని సిఎం అన్నారు. వైయస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ పథకం, వైయస్ఆర్ చేయూత, అమ్మఒడి ద్వారా ఆదుకోగలిగామని చెప్పారు. ఈరోజు ఆ సంఘాలు ఏ,బీ గ్రేడ్‌లుగా వర్థిల్లుతున్నాయని, బ్యాంకులు సెల్యూట్ కొట్టి పొదుపు రుణాలు ఇస్తున్నారని అన్నారు. దేశం మొత్తం మనరాష్ట్రంలోని పొదుపు సంఘాలను, అక్కచెల్లమ్మల వైపు చూస్తోందనిగర్వంగా చెప్పారు. చేతి వృత్తులను నమ్ముకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి ≫2



## చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ మరో 2 వారాలు పొడిగింపు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ నవంబరు1 వరకు విజయవాడ ఎసిబి కోర్టు పొడిగించింది.స్కిల్‌స్కామ్ కేసులో నేరారోపణలపై చంద్రబాబు ఎపి సిఐడి గత నెల9న అరెస్ట్ చేసింది. ఆయనను విజయవాడ ఎసిబి కోర్టులో హాజరు పరిచింది.కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది.అప్పటి నుంచి ఆయన రిమాండ్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు పొడిగిస్తూ వచ్చింది. తాజాగా ఆయనకు విధించిన చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ 19న ముగుస్తోంది. దాంతో ఆయనకు వర్చువల్ విధానంలో ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముందుంచారు.ఈ సందర్భంగా కోర్టులో ఆయనకు ఎటువంటి సదుపాయాలు అందుతున్నాయనే విషయాన్ని న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.వైద్యులు చికిత్స అందిస్తున్నారా అని ప్రశ్నించారు.చంద్రబాబు ఆ విషయంలో మంచి సేవలు అందుతున్నా తన భద్రత విషయంలో పలు అనుమానాలున్నాయని చంద్రబాబు న్యాయమూర్తికి వివరించారు.తనకు ఈ నేరంతో సంబంధంలేదని బెయిల్ ఇవ్వాలని కోరారు.చంద్రబాబుకు భద్రత విషయంలో అనుమానాలుంటే రాత పూర్వకంగా ఇవ్వాలని చంద్రబాబుకు జడ్జి సూచించారు.ఈ అంశంపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.చంద్రబాబు తనకు రాసే లేఖను,ఆయన వైద్యనివేదికలను అందివ్వాలని న్యాయమూర్తి జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.చంద్రబాబు రిమాండ్‌ను మరో రెండువారాలు పొడిగిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

'స్కిల్‌స్కామ్' విచారణ వెకేషన్ బెంచ్‌కి 2లో

## డిప్యూటీ కలెక్టర్లు భారీగా బదలీ

### తిరుపతి, కడప ఆర్డీఓల బదలీ

**రాజంపేట అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఇఆఆర్‌టి నంబరు, జిఒ ఆర్‌టి నంబరు 2057విడుదలచేశారు. పలాసఆర్‌డిఒగా ఎస్.భరత్ నాయక్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న టి.సీతారామమూర్తిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అమలాపురం ఆర్‌డిఒగా జి.కేశవర్దన్ రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న వసంత రాయులును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవరకొండ అఖిలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సివిల్ డిపెన్స్‌కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న కె.భవానిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. భీమవరం ఆర్‌డిఒగా కె.శ్రీనివాసులు రావును నియమించారు. అక్కడ పనిచేస్తున్న డి.రాజును ఉయ్యూరుకు బదిలీ చేశారు. ఉయ్యూరులో పనిచేస్తున్న ఎల్.విజయ్‌కుమార్‌ను జిఎడిలో రిపోర్టులో చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం ఆర్‌డిఒగా ఎం.వాణిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న కిషోర్‌ను కాకినాడ ఆర్‌డిఒగాబదిలీ చేశారు. కాకినాడలో పనిచేస్తున్న ఎన్‌వివి సత్యనారాయణను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. చింతూరు ఆర్‌డిఒగా కె.చైతన్యను నియమించారు. ఎం.అచ్యుత అంబరీష్‌ను నరసాపురం ఆర్‌డిఒగా బదిలీ చేశారు. కొత్త మాధవిని ≫2

## నీటి కొరతతో ఎండుతున్న పైర్లు

### ఆరుతడి పంటలకు నీరివ్వలేని ప్రభుత్వం

### 25లోగా రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

### మీడియాతో తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



**అమరావతి, అక్టోబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే సిఎం జగన్ కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.. తాము పిలిస్తే దేవుడు పలుకుతాడన్న సజ్జల, ప్రస్తుతం వరుణదేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారు కదా.. అని వ్యాఖ్యానించారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో మర్రెడ్డి మీడియాతో మాట్లాడారు.. రైతుల విషయంలో జగన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించటంలో చూపిస్తున్న శ్రద్ధ రైతులపట్ల చూపటం లేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలపట్ల నిరన తెలుపుతున్న వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర అవసరాలను మరిచారన్నారు. రైతుల ఖాతాల్లో ఇవ్వని డబ్బులు ఇచ్చినట్టు బటన్లు నొక్కడాలే తప్ప ఇవ్వటం అంటూ లేదని విమర్శించారు. ఎపుడు చూసినా ప్రపంచ బ్యాంకువద్ద అప్పు కోసం ఆలోచనలేతప్ప, రైతు బాగు కోసం ఆలోచించటం లేదన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదైందని, ≫2



## నవంబరులో కులగణన ఆరంభం

### - మంత్రి వేణుగోపాల్

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవంబరు 15 నుంచి కులగణను ప్రారంభిస్తున్నట్లు బిసి సంక్షేమ, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ తెలిపారు. బిసి జనగణన జరపాలనే కీలక లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. చెల్లుబోయిన మీడియాతో మాట్లాడుతూ బిసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ, సచివాలయ వాంటీర్ల వ్యవస్థనను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, కర్నూలు నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బిసి సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్,మెయిల్ ద్వారా కుడా సూచనలు ≫2

## సర్కారీ బడులలో విద్యార్థులకు 'చాట్‌బోట్'

### అందుబాటులోకి 'కృత్రిమ మేధ'

### స్కూళ్లలో డిజిటలైజేషన్ ప్రక్రియ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చింది.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజెషన్ చేసే దిశలో సిఎం జగన్ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు ఆయా అంశాలపై సందేహ నివృత్తి కోసం చాట్‌బోట్ పేరిట ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిజానం అందుబాటులో ఉంచుతుంది. ఎపి పాఠశాల విద్యాశాఖ చాట్‌బోట్‌కు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది.మొబైల్ యాప్ ద్వారా ఎఐ చాట్ బోట్ పనిచేస్తుందని ఈ ఉత్తర్వుల్లో వెల్లడించింది. సిఎం జగన్ కీలకాదేశాలకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ ఈ ఎఐ చాట్ బోట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో అంతర్జాతీయ సంస్థ కొన్వే జీనియస్ ఎఐ సోల్యూషన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబులు, పాఠశాలల్లో స్మార్ట్ బోర్డుల ద్వారా ఎఐ సందేహ నివృత్తి చాట్‌బోట్ అందుబాటులోకి వస్తుంది.దీని ద్వారా విద్యార్డులు తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని వచ్చే దిశగా సిఎం జగన్ ప్రణాళికాయుతంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. విద్యార్థులను అత్యున్నతంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా సిఎం జగన్ చర్యలుంటున్నాయి. నాడు,నేడు కార్యక్రమంతో పాఠశాలల రూపు రేఖలు మారాయి. పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, ప్యానెల్స్ ఇతరంశాలు అందుబాటులోకి వచ్చాయి.దాదాపుగా ప్రాథమికోన్నత దశలోనే విద్యార్డులకు కంప్యూటర్‌పై పరిజ్ఞానంతో పాటు, అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే పరిస్థితులు అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వం దాదాపు 53నెలల కాలంలో తీసుకుని వచ్చిన క్రమంలో ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులు దాదాపు నాలుగు దశాబ్దాల కాలం తరువాత గత విద్యా సంవత్సరంలో మొదటి 10 ర్యాంకులు సాధిం ≫2






బీహార్‌లోని మోతీహరిద్ మహాత్మా గాంధీ సెంట్రల్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఉన్నారు

# డిప్యూటీ కలెక్టర్లు భారీగా బదిలీ

తిరుపూరు ఆర్‌డిఒగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వైవి ప్రసన్నలక్ష్మిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె.కౌసర్‌బానును తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పిఎగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.రవికరారెడ్డిని శ్రీకాళహస్తి ఆర్‌డిఒగా బదిలీ చేశారు. గుంటూరు ఆర్‌డిఒగా పి.శ్రీకర్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎం.ప్రభాకర్‌రెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గురజాల ఆర్‌డిఒగా జివి రామకాంత్‌రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న కె.అద్దయ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె.భవానిశంకర్‌ని తిరుపతి కెఆర్‌ఆర్‌సికి బదిలీ చేశారు. కనిగిరి ఆర్‌డిఒగా పాలపర్తిని బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న టి.అజయ్‌కుమార్‌ను జిఎడిలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. అలాగే అనంతపురం ఆర్‌డిఒగా గ్రంధి వెంకటేశ్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న డికెఆర్ మధుసూదన్‌ను కడప ఆర్‌డిఒగా బదిలీ చేశారు. కడప ఆర్‌డిఒ పి.ధర్మచంద్రారెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. పి.శ్రీలేఖను అన్నమయ్య జిల్లా కెఆర్‌ఆర్‌సికి బదిలీ చేశారు. కళ్యాణదుర్గం ఆర్‌డిఒగా రాణిసుష్మితను బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎ.నిషాంత్‌రెడ్డిని తిరుపతి ఆర్‌డిఒగా బదిలీ చేశారు. తిరుపతి ఆర్‌డిఒగా పనిచేస్తున్న వి.కనకనరసారెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కదిరి ఆర్‌డిఒగా ఎంఎస్ వంశీకృష్ణను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.రాజేంద్రను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అనకాపల్లి కెఆర్‌ఆర్‌సికి ఎ.మహేష్‌ను బదిలీ చేశారు. పలమనేరు ఆర్‌డిఒగా నిమ్మలపల్లి మనోజ్‌రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.శివయ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎస్.రామలక్ష్మిని పత్తికొండ ఆర్‌డిఒగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎం.మోహన్‌దాస్‌ను జిఎడికి బదిలీ రిపోర్టు చేయాలని ఆదేశించారు. రేపల్లె ఆర్‌డిఒగా బిఎస్ హెలేన్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న జె.పార్థసారధిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. విజయనగరం ఆర్‌డిఒగా డి.కీర్తిని నియమించారు. శ్రీకాకుళం ఆర్‌డిఒగా ఎం.సుగ్రకరను నియమించారు. అక్కడ పనిచేస్తున్న బి.శాంతిని చీపురుపల్లె ఆర్‌డిఒగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎం.అప్పారావును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. బొబ్బిలి ఆర్‌డిఒగా ఆదిమూలం సాయిశ్రీని నియమించారు. అక్కడ పనిచేస్తున్న శైలజాను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఆత్మకూరు ఆర్‌డిఒగా కె.మధులతను నియమించారు. అక్కడ పనిచేస్తున్న కరుణకుమారిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎస్.సుధాసాగర్‌ను అమలాపురం ఆర్‌డిఒగా నియమించారు. పి.సింధు సుబ్రహ్మణ్యం జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గుంతకల్ ఆర్‌డిఒగా కె.అనురాధను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.లావణ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. జి.చిన్నయ్యను చిత్తూరు ఆర్‌డిఒగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న సి.రేణుకాను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కుప్పం ఆర్‌డిఒగా జి.శ్రీనివాసులును నియమించారు. కాకినాడ ఎపి గ్యాస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా టి.చంద్రశేఖర్‌నాయుడును నియమించారు. ఎవిఎన్ఎస్ మూర్తిని కాకినాడ ప్రత్యేక ఆర్థికమండలి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు.

# 'జగనన్న చేదోడు'తో భారీ సాయం

పొందుతున్న వారందరికీ కూడా బతకలేని పరిస్థితి వస్తే ఎలా అన్నది కూడా ఆలోచన చేయండి. గత ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఈ ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వం వచ్చాక వారిని ఆదుకునేందుకు ఆలోచన చేస్తూ అడుగులు వేస్తున్నాం. చేదోడు కార్యక్రమం, వాహన మిత్ర, స్వయం ఉపాధిని ప్రోత్సహించే అనేక పథకాల ద్వారా తోడుగా నిలుస్తున్నాం. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది సహాయం అందించే కార్యక్రమం జరుగుతున్నది. ఈ నాలుగేళ్ల పాలనలోనే అన్నది గమనించాలని కోరుతున్నాను అని సీఎం జగన్ అన్నారు. అక్కచెల్లెమ్మల సాధికారతకు, వారికి అండగా తోడుగా నిలబడే మంచి అన్న, తమ్ముడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుందని, ఇలాంటి మార్పులన్నీ కూడా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ, ప్రతి కుటుంబంలోనూ ఇలాంటి మార్పులు కోరుకుంటే అలాంటి పాలన కనిపిస్తే అది మా పాలన, మనందరి పాలన అంటారని, అది మీ బిడ్డ పాలన అంటారని, అది మీ జగనన్న పరిపాలన అంటారని సీఎం జగన్ ఉద్ఘాటించారు.

**చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి**

అన్నా రక్తాన్ని స్వేదంగా మార్చి, శ్రమ తప్ప సేద తీరాలన్న ఆలోచన లేని, కష్టం తప్ప కల్మషం లేని, బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలను నా వాళ్లని చెప్పుకున్న నాయకుడు గతంలో లేరు, వీరంతా జగనన్న బందువులు, అగ్రవర్ణాల్లోని పేదలు కూడా జగనన్న బందువులే, వీరంతా గతంలో మోసపోయారు, మన జీవితాలు మారాలంటే కులవృత్తులకే పరిమితం కాదని, విద్య మాత్రమే మార్గమని నాలు వైఎస్ఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకొచ్చారు. ఆ తర్వాత మళ్లీ కోతలు పెట్టారు, నేడు సిఎం జగన్ ప్రతి బీసీ గర్వపడేలా, మిగిలినవారంతా బాగుపడేలా కులగణన చేయబోతున్నారు. ఇది మన జీవితాలను మార్చబోతుంది, మనమంతా జగనన్న కుటుంబం, కులవివక్షకు గురైన రజకులు, నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చారు. జగనన్న..చేదోడు పథకం బీసీ కుటుంబాలలో దివ్వెను వెలిగిస్తుంది. ఇది అందరికీ భరోసా, భాగ్యం, భద్రత కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## సిఎం జగన్ విధానంతో
# విద్యా వ్యవస్థ అధ్వాన్నం
## టీచర్లకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం
## 2024లో జనసేన-టిడిపిదే విజయం: నాదెండ్ల మనోహర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీతాలు సక్రమంగా ఇవ్వలేని వైఎస్సార్సీ ప్రభుత్వం సిఎం జగన్ అర్థజ్ఞానంతో వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయటానికి స్విట్జర్లాండ్ సంస్థతో ఒప్పందం చేసుకోవడం ప్రజాధనం దుర్వినియోగం చేయటానికేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఈ ఒప్పందం వల్ల విద్యా వ్యవస్థ నాశనం అవుతుంది అంటూ ఉన్నత స్థాయి అధికారులు చెప్పినా సిఎం జగన్ వినిపించుకోవడం లేదని క్విడ్ ప్రోకో కిందకు వస్తుందన్నారు. గురువారం కాకినాడలో మనోహర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఇతర నాయకులతో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడారు. భారతీయ చట్టాలకు ఆమోదయోగ్యంకాని స్విట్జర్లాండ్‌కు చెందిన ఐబీ సంస్థతో రాష్ట్రంలో పాఠశాలలో విద్యా విధానానికి ఒప్పందం చేసుకోవడం వెనుకు చాలా పెద్ద స్కాంఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు నలభై వేల పైచిలుకు పాఠశాలలో ఐబీ విద్యా విధానానికి వేలకోట్ల రూపాయలు చెల్లించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం క్విడ్ ప్రోకో కనిపిస్తుందని ఆరోపించారు. న్యాయ, ఆర్థిక నిపుణులు సైతం ఈ ఒప్పందం మంచిది కాదని చెప్పినా జగన్ గుడ్డి ధోరణితో ఐబీతో ఒప్పందాలు చేసుకోవడం వెనుక పెద్ద కుట్రకోణం కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర సిలబస్ పాఠశాలలను, కేంద్ర సిలబస్ (సిబిఎస్సి)గా మార్చటానికి కేంద్రం అవకాశం కల్పించినా కేవలం వెయ్యి పాఠశాలలు మాత్రమే సిబిఎస్సీ విద్యా విధానంగా మార్చ గల్గిన సీఎం జగన్ ఏ విధంగా వేల కోట్ల రూపాయలు పరాయి దేశం సంస్థలకు రాష్ట్ర ప్రజల సొమ్ము ధారాధత్తం చేస్తారని నాదెండ్ల ప్రశ్నించారు. తమ నాయకుడు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారని, రానున్న రోజుల్లో ఇరుపార్టీలు ఐక్య కార్యాచరణతో వైఎస్సార్సీ విముక్త ఎపి కోసం పనిచేస్తామన్నారు.


భారీ వర్షాల కారణంగా గురువారం రామేశ్వరం ఆలయంలోకి వరదనీరు చేరిన దృశ్యం

# ఎండుతున్న పైర్లు

నష్టపోయిన రైతుల వద్దకు ప్రభుత్వాధికారులు వెళ్లి భరోసా కల్పించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో వరిధాన్యం పొట్ట దశలో ఉందని, ఇలాంటి సమయంలో వరికి నీరు అవసరం అన్నారు. నీటి కొరతతో వరి ఎండిపోతోందని అన్నారు. తాము పిలిస్తే వరుణదేవుడు పలుకు తాడన్న సజ్జల ప్రస్తుతం వరుణదేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారని అన్నారు.. జగన్ చేతకాని తనంతో నదీజలాలన్నీ సముద్రం పాలయ్యాయని అన్నారు.

చంద్రబాబుహయాంలో నదులు,కుంటలు,వాగులు, వంకలు, జలాశయాలు కళకళలాడే వన్నారు. నేడు అవి అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. రాయల సీమ వాసులకు ముఖ్యమైన ఆధార పంట అయిన వేరుశెనగ సాగు కావటం లేదన్నారు.. రాష్ట్రంలో పప్పుధాన్యాల పంట ఆశించిన దిశగా లేదన్నారు. రాష్ట్రంలో వేరుశెనగ పంట 40శాతం మాత్రమే వేశారని, 18లక్షల ఎకరాల్లో వేరుశెనగ పంట పెట్టాల్సి ఉండగా, ఈ ఏడాది ఆరేడు లక్షల ఎకరాల్లో మాత్రమే పంట పెట్టటం జరిగిందన్నారు. పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు.

నేడు ఎకరా పొలంలో పత్తిపంట పెట్టటానికి దాదాపు రూ.40వేలు పెట్టిన పంట ఎండిపోవటంతో రైతులు నష్టపోయారన్నారు. లక్ష రూపాయలు పెట్టి మిరప పంట వేస్తే ఆపంట కూడ ఎండిపోయిందనానరు. ఆరుతడి పంటలకు ప్రభుత్వం నీరివ్వటం లేదన్నారు. రైతులు పంట నష్టపోయి దిగాలుగా ఉన్నారని మర్రెడ్డి పేర్కొన్నారు.

నీటి సౌలభ్యత లేని కారణంగారైతులు దాదాపు 35 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశ్యంతోనే తమ నాయకుడు చంద్రబాబు జైలులో ఉన్నారని అన్నారు. జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను పక్కనపెట్టాలని, ఈనెల 25లోపు రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే ఆ తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తామని తెలుగు రైతు విభాగం నుంచి హెచ్చరిస్తున్నామని ఆయనతెలిపారు.

# కులగణన ఆరంభం

తీసుకుంటామన్నారు. కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రాని పంపామన్నారు.అక్కడ నుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను, కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చయాలని నిర్ణయించిందన్నారు.25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:19/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 639875
2nd Prize Rs.7000/- 88840
3rd Prize Rs.3500/-
13806 19440 22597 25279 41519
41675 45271 46379 76772 92920
4th Prize Rs.200/-
1177 1591 2489 4240 4269 4874 5783
6896 9862 9865
5th Prize Rs.100/-
1835 2436 3672 4608 5275 5517 5771
7030 8362 9902
6th Prize Rs.50/-
0121 1153 2754 3833 5332 7174 8857
0177 1219 2820 3847 5353 7364 8872
0211 1290 2870 3848 5414 7388 9086
0250 1481 2881 3861 5466 7443 9230
0302 1502 2951 4134 5518 7580 9248
0605 1654 3048 4233 6015 8030 9396
0634 1808 3138 4651 6107 8086 9644
0636 1911 3187 4774 6255 8104 9651
0666 2150 3205 4812 6607 8138 9825
0823 2314 3413 4822 6682 8171 9957
0869 2358 3688 4997 6734 8215
0945 2403 3717 5067 6753 8374
1034 2575 3720 5104 6893 8404
1096 2670 3805 5162 6987 8458
1140 2746 3813 5173 7068 8505

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 768359
2nd Prize Rs.7000/- 13450
3rd Prize Rs.3500/-
15943 28882 30376 42439 46882
55820 62765 64341 97279 97655
4th Prize Rs.200/-
1678 1868 3218 6017 7813 7893 7959
8281 8714 8937
5th Prize Rs.100/-
0319 1354 2142 4468 4760 5297 5768
7074 8867 9089
6th Prize Rs.50/-
0024 1564 2833 4949 6048 7537 9168
0051 1653 2834 5146 6067 7570 9307
0056 1986 3249 5225 6110 7617 9366
0260 2023 3398 5262 6228 7684 9531
0467 2206 3417 5272 6573 7842 9597
0568 2234 3445 5285 6586 7914 9693
0702 2286 3744 5301 6659 7968 9809
0832 2528 3955 5335 6729 8028 9858
0898 2626 4052 5589 6786 8222 9879
1026 2627 4306 5618 7092 8294 9972
1207 2705 4373 5693 7202 8317
1258 2716 4421 5782 7331 8472
1481 2725 4475 5809 7389 8682
1534 2790 4511 6029 7426 8837
1540 2823 4887 6044 7440 8948

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:19/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 581187
2nd Prize Rs.7000/- 97692
3rd Prize Rs.3500/-
05324 22428 29099 53128 58509
65042 74527 83096 88469 92744
4th Prize Rs.200/-
0462 1552 2988 4493 4707 6005 7256
7917 9541 9890
5th Prize Rs.100/-
0015 1648 3840 4783 5909 6330 6391
7173 8710 9497
6th Prize Rs.50/-
0000 1476 2600 4480 5624 6759 8350
0096 1551 2746 4604 5652 6776 8366
0098 1632 3286 4642 5740 6888 8385
0153 1837 3357 4754 5744 6923 8431
0738 1908 3597 4766 5814 7090 8612
0786 2037 3662 4825 5889 7303 8685
0813 2103 3687 4845 5917 7310 8866
0888 2196 3739 4857 6000 7464 8963
1068 2243 3744 5005 6010 7514 9095
1084 2264 3922 5234 6116 7722 9172
1085 2265 4010 5328 6186 7810
1108 2507 4076 5332 6219 8067
1319 2513 4137 5412 6410 8081
1338 2532 4321 5424 6433 8112
1403 2599 4441 5525 6504 8142

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 145211
2nd Prize Rs.7000/- 54817
3rd Prize Rs.3500/-
05143 08932 22544 32272 38297
41453 49455 86536 88758 95108
4th Prize Rs.200/-
0040 0661 0873 2035 2626 2738 3220
5179 6296 8521
5th Prize Rs.100/-
0282 1213 3531 3972 4123 4449 5172
5728 8628 9333
6th Prize Rs.50/-
0000 2279 3347 4388 5752 7043 8906
0086 2295 3366 4476 5918 7081 8976
0094 2360 3440 4605 5969 7258 9085
0156 2466 3481 4621 5997 7489 9119
0202 2482 3545 4649 6309 7536 9197
0257 2498 3547 4650 6423 7712 9320
0262 2664 3705 4691 6645 7994 9476
0298 2859 3887 4746 6738 8018 9611
0589 3040 3927 5034 6775 8064 9698
0850 3052 3930 5081 6778 8145 9748
1421 3150 3964 5224 6849 8183
1680 3211 4048 5423 6857 8451
1748 3217 4225 5488 6881 8560
2182 3278 4356 5529 7002 8671
2196 3284 4358 5588 7022 8753

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:19/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 888400
2nd Prize Rs.7000/- 84028
3rd Prize Rs.3500/-
01727 02042 28339 31215 47205
47373 51615 71511 76726 80965
4th Prize Rs.200/-
1634 1686 4251 4349 5655 7110 7312
7771 9281 9796
5th Prize Rs.100/-
3253 3640 4268 4886 4978 5687 5833
6764 9176 9629
6th Prize Rs.50/-
0045 1691 2729 4866 6332 7583 9130
0047 1764 3025 4904 6348 7585 9140
0049 1784 3111 4926 6408 7780 9198
0286 1850 3349 4966 6439 7829 9302
0347 1876 3391 5303 6977 7970 9495
0475 1877 3398 5396 7004 8105 9647
0815 1956 3511 5559 7011 8159 9795
0909 2002 3560 5569 7085 8225 9827
0964 2004 3961 5576 7230 8228 9933
1156 2302 4210 5591 7405 8332 9987
1259 2382 4317 5685 7436 8411
1262 2443 4394 5694 7444 8480
1529 2485 4423 5702 7501 8866
1537 2498 4623 6188 7508 8933
1654 2561 4697 6289 7531 9065

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 475573
2nd Prize Rs.7000/- 62313
3rd Prize Rs.3500/-
11481 36207 37036 51607 54137
55806 58564 87312 93705 95227
4th Prize Rs.200/-
0800 1427 3225 6629 7060 7169 7635
8159 9303 9448
5th Prize Rs.100/-
2404 3257 3439 3449 3506 3556 6755
9330 9749 9922
6th Prize Rs.50/-
0010 1132 2683 4163 5644 7293 9064
0168 1371 2793 4307 5719 7825 9331
0503 1445 2901 4418 5737 7970 9362
0505 1461 3010 4639 5953 8045 9507
0587 1473 3076 4708 5981 8174 9578
0652 1619 3263 4834 6026 8342 9703
0660 1628 3273 4886 6211 8351 9737
0920 1848 3379 4966 6406 8450 9791
0937 1938 3516 5058 6530 8463 9938
0944 2101 3643 5074 6585 8515 9985
0969 2128 3648 5116 6649 8571
1011 2169 3729 5127 6677 8591
1056 2560 3814 5509 6892 8951
1057 2567 3894 5518 7183 9011
1107 2681 3979 5533 7208 9035

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:19/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 641296
2nd Prize Rs.7000/- 69954
3rd Prize Rs.3500/-
03812 05742 18304 26381 35623
42621 50898 65911 71305 81657
4th Prize Rs.200/-
0218 1921 1946 3020 3388 4145 4950
7142 8319 9669
5th Prize Rs.100/-
0202 1767 4200 5580 5906 6110 6675
6784 7569 9024
6th Prize Rs.50/-
0125 1419 2741 3984 5655 7285 8394
0213 1563 2789 3989 5753 7334 8486
0294 1712 2906 4142 6039 7395 8604
0322 2046 2985 4302 6422 7603 8775
0324 2103 3012 4344 6477 7686 8797
0462 2210 3396 4371 6541 7699 8956
0477 2261 3423 4563 6660 7700 9138
0624 2324 3497 4787 6661 7728 9398
0688 2340 3578 4872 6693 7765 9626
0790 2400 3602 5017 6757 7789 9637
0865 2449 3656 5190 6764 7844
0890 2470 3686 5211 6780 8005
1065 2586 3692 5297 6821 8115
1353 2660 3779 5499 6868 8121
1395 2700 3976 5520 7066 8355

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 386904
2nd Prize Rs.7000/- 46876
3rd Prize Rs.3500/-
02845 07886 28044 33868 50225
54925 59286 59586 90556 96793
4th Prize Rs.200/-
0397 1060 1258 2362 2835 6092 8027
8131 8348 9403
5th Prize Rs.100/-
1034 1414 3812 4134 5560 6042 6077
6358 6871 6986
6th Prize Rs.50/-
0028 1366 2826 4881 6578 7975 9306
0091 1518 2871 4896 6601 7993 9315
0180 1566 2942 5239 6624 8144 9372
0226 1795 2962 5322 6818 8151 9619
0274 1834 3047 5596 6859 8303 9676
0400 1893 4082 5635 6887 8306 9694
0470 2007 4129 5794 7038 8392 9731
0527 2297 4140 5830 7068 8445 9891
0572 2343 4166 5889 7071 8585 9939
0632 2451 4185 6024 7378 8591 9941
0783 2499 4188 6098 7602 8752
0785 2586 4305 6202 7766 8792
0845 2592 4396 6220 7859 8840
0896 2733 4843 6250 7910 9191
0991 2756 4860 6338 7927 9237

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:19/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 168739
2nd Prize Rs.7000/- 29130
3rd Prize Rs.3500/-
04381 26486 31311 34786 51764
57705 70452 78410 82048 99311
4th Prize Rs.200/-
2552 4257 4678 7663 7734 7829 8407
8929 9476 9655
5th Prize Rs.100/-
0554 0741 0862 1427 3472 3482 6106
7322 8324 8735
6th Prize Rs.50/-
0016 2282 4194 5519 6567 7785 8559
0074 2342 4212 5523 6687 7835 9065
0134 2387 4319 5573 6738 7874 9355
0200 2413 4356 5589 6780 8015 9481
0313 2694 4402 5598 6893 8070 9507
0329 3190 4537 5688 6926 8122 9552
0713 3233 4617 5726 7204 8182 9621
1038 3377 4650 5812 7248 8255 9679
1122 3429 4838 5861 7287 8268 9828
1213 3616 4909 5906 7400 8371 9858
1563 3663 4968 5985 7502 8383
1770 3695 5088 6026 7503 8405
1942 3811 5252 6144 7597 8495
2116 3871 5276 6189 7650 8528
2183 4062 5419 6230 7730 8533

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 736347
2nd Prize Rs.7000/- 63273
3rd Prize Rs.3500/-
03419 14838 27405 38890 63336
64903 75410 85167 85367 91558
4th Prize Rs.200/-
0359 1690 2604 2838 4453 5917 6150
6675 9030 9653
5th Prize Rs.100/-
0069 1647 1866 4762 5835 8504 8639
9286 9700 9968
6th Prize Rs.50/-
0024 1554 2780 4384 6072 7721 9358
0265 1570 2886 4507 6120 7728 9566
0300 1667 3043 4526 6307 7822 9684
0397 1687 3098 4707 6310 7923 9692
0425 1749 3124 4736 6339 7959 9784
0548 1972 3257 4869 6570 7983 9840
0551 2055 3273 4956 6600 8026 9881
0638 2191 3452 5062 6896 8255 9899
0888 2297 3598 5179 6904 8274 9921
0943 2315 3746 5470 7180 8380 9983
1100 2327 3992 5473 7264 8532
1125 2447 4152 5669 7283 8644
1247 2611 4171 5723 7621 8682
1288 2624 4172 5899 7638 8686
1381 2662 4251 6025 7714 9250

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:19/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 454142
2nd Prize Rs.7000/- 87519
3rd Prize Rs.3500/-
19244 21557 32669 65100 65678
76380 76512 87205 98339 98709
4th Prize Rs.200/-
0130 1453 2284 2307 3004 5723 7390
8539 8968 9617
5th Prize Rs.100/-
1808 4586 5065 5171 6176 6354 6667
8159 8376 9984
6th Prize Rs.50/-
0089 1195 2345 4306 6541 8055 9230
0113 1281 2348 4487 6544 8146 9232
0200 1357 2422 4525 6603 8326 9314
0247 1401 2428 4534 6816 8423 9349
0249 1428 2698 4632 6875 8449 9384
0301 1501 2713 4964 6923 8607 9531
0480 1520 2718 5204 7138 8684 9601
0513 1536 3252 5301 7281 8724 9736
0522 1581 3315 5407 7411 8879 9878
0716 1774 3581 5522 7653 8893 9979
0721 1836 3729 5927 7699 8902
0792 1907 3979 6065 7905 9029
0926 1922 4031 6137 7947 9043
0956 2123 4071 6313 8018 9163
1107 2260 4240 6485 8034 9165

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 475407
2nd Prize Rs.7000/- 42960
3rd Prize Rs.3500/-
18570 29395 31411 42152 53491
64835 75689 86430 97112 97759
4th Prize Rs.200/-
0975 1039 3770 3943 4198 4603 4992
6147 6148 8333
5th Prize Rs.100/-
1085 3419 3677 5484 5835 6141 7004
7383 8832 9907
6th Prize Rs.50/-
0099 1805 3507 5188 7025 7870 9047
0141 1817 3560 5190 7068 7918 9094
0258 1821 3674 5273 7095 7922 9213
0295 1859 3758 5430 7105 8021 9219
0444 1950 3779 5657 7130 8028 9293
0587 2175 3857 5693 7214 8047 9427
0764 2326 3888 5923 7254 8071 9440
1130 2592 4280 5993 7265 8131 9610
1295 2739 4308 6138 7287 8232 9873
1541 2825 4377 6266 7373 8406 9903
1566 3111 4389 6426 7492 8667
1574 3145 4667 6624 7498 8916
1601 3213 4905 6627 7520 8954
1701 3269 4940 6675 7563 9023
1791 3399 5084 6768 7645 9040

# 'స్కిల్‌స్కామ్' విచారణ వెకేషన్ బెంచ్‌కి

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వేకేషన్ బెంచ్‌కు బదిలీ అయింది. నేడు కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంలో బెయిల్ పిటిషన్‌పై దసరా సెలవుల తరువాత విచారణ జరపుతామని హైకోర్టు వ్యాఖ్యానించింది. చంద్రబాబు ఆరోగ్యం. భద్రత దృష్ట్యా బెయిల్ పిటిషన్‌పై విచారణ వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. వాదనల అనంతరం చంద్రబాబు తరపు న్యాయవాదుల అభ్యర్ధనకు హైకోర్టు అంగీకరించింది. చంద్రబాబు ఆరోగ్యపరిస్థితి దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టు ఆయన తరపు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా కోరారు. ఈ కేసులో ఇతర నిందితులు బెయిల్‌పై ఉన్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదిస్తూ ఈఅంశంపై మధ్యాహ్నాం వరకు గడువుఇవ్వాలనికోరారు. మధ్యాహ్నాం తిరిగి కోర్టులో విచారణ ఆరంభమైంది. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు కేసు విచారణను వెకేషన్ కోర్టుకు బదలాయించింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ విషయంలోను ఆయనకు వ్యక్తిగత వైద్యుల ద్వారా ఆరోగ్యపరీక్షలకు అనుమతినివ్వాలని బాబు న్యాయవాది లూథ్రా హైకోర్టును అభ్యర్థించారు స్కిల్‌స్కామ్ కేసుతో చంద్రబాబు ఆరోగ్యస్థితిపై దాఖలైన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారణ జరుపుతుందని జడ్జి తెలిపారు. ఆయన ఆరోగ్య నివేదికను వేకేషన్ బెంచ్‌కు ఇవ్వాలని రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. మరో పక్క చంద్రబాబుతో న్యాయవాదులకు రోజుకు మూడు పర్యాయాలు ములాఖత్‌కు అవకాశం కల్పించాలని ఎసిబి విజయవాడ కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# ఈ దేశాల్లో నేరాలు అతి తక్కువ!

**డెన్మార్క్, అక్టోబరు 19:** జపాన్; సింగపూర్‌లో నేరాలు చాలా తక్కువ స్విట్జర్లాండ్‌లోనూ భద్రత పాళ్లు ఎక్కువే నేరాలు, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన శిక్షలు వీటితో పోలిస్తే మన దేశంల్లో కూడా నేరాలు ఎక్కువే. హత్యలు, అత్యాచారాలు, మోసాల కేసులు ఎక్కువగా నమోదవుతుంటాయిప. వీటి గురించి విన్నప్పుడు.. ఆందోళన పెరిగిపోతుంది. నేరాల్లేని సమాజం ఉంటే బాగుండును. అని అనుకుంటూ ఉంటాం. అసలు నేరాలు లేని సమాజం గురించి పక్కన పెడితే.. నేరాల రేటు అతి తక్కువ దేశాలు చాలానే ఉన్నాయి. ఐస్‌లాండ్ ఎంతో ప్రశాంతత కలిగిన దేశం. నాటి దేశాల్లో తక్కువ జనాభా కలిగినది. ఇక్కడ సైన్యం లేదంటే అర్థం చేసుకోవచ్చు. 2021లో ప్రతి రెండు లక్షల జనాభాకు ఒక నేరం నమోదైంది. ఈ దేశ జనాభా3.73 లక్షలే కావడం గమనార్హం. డెన్మార్క్ నివాసానికి, పర్యాటకానికి సురక్షిత దేశంగా ఉంది. మానవ హక్కులకు ఇక్కడ ఎక్కడాలేని ప్రాధాన్యత ఇస్తారు. పత్రికా స్వేచ్ఛ ఎక్కువ. 2021లో మూడు లక్షల జనాభాకు రెండు నేరాలు నమోదయ్యాయి. ఐర్లాండ్ సంపన్న, అభివృద్ధిచెందిన దేశాల్లో ఒకటి. సంతోషకరమైన దేశం కూడా.ప్రశాంతత, భద్రత కూడా ఎక్కువ. 2021లో 5 లక్షల జనాభాకు రెండు నేరాలు నమోదయ్యాయి. న్యూజిలాండ్ సురక్షిత దేశాల్లో ఒకటి. గొడవలు, నేరాలు చాలా తక్కువ. ఆస్ట్రియా కూడా నివాసయోగ్యమైన దేశం. నేరాలరేటు తక్కువ. నాలుగు లక్షలమందికి మూడు నేరాలు నమోదవుతుంటాయి. సింగపూర్‌లోనూ భద్రత పాళ్లుఎక్కువే. ఇక్కడ నిబంధన ఉల్లంఘన చాలా సీరియస్‌గా తీసుకుంటారు. కఠిన శిక్షలు అమలు చేస్తుంటారు పదిలక్షల జనాభాకు ఒకటే నేరం నమోదవుతుంటుంది. పోర్చుగల్‌లో పని-వ్యక్తిగత జీవితానికి సమ ప్రాధాన్యం ఉంటుంది. పర్యావరణ నాణ్యత మెరుగ్గా ఉంటుంది. వ్యక్తిగత భద్రత ఎక్కువ. ఇక్కడి జనాభా కోటి. 2022లో 3,43,845 నేరాలు నమోదయ్యాయి.

ప్రశాంత జీవనానికి అనుకూలమైన టాప్ 10 దేశాల్లో స్లోవేనియా కూడా ఒకటి. ఇక్కడ భద్రత ఎక్కువ. లక్షల మంది జానాభాకు ఇక్కడ 2021లో 2 నేరాలు నమోదయ్యాయి. జపాన్ నాణ్యమైన జీవనానికి పెట్టింది పేరు. జపాన్ ప్రజలు సగటు ఆయుర్ధాయం 85 సంవత్సరాలు. కానీ మన దేశంలో 70 సంవత్సరాలుగా ఉంది. ఇక్కడి నేరాల రేటు నాలుగులక్షల మందికి ఒక్కటంటే ఒక్కటి. స్విట్జర్లాండ్‌లో నేరాల రేటు చాలా తక్కువ. ప్రతి 2 లక్షల మందికిగాను 2021లో అక్కడ ఒక్కనేరమే చోటుచేసుకుంది. చివరగా మనభారత్ గురించి కూడా చెప్పుకోవాలి. ఇక్కడ ప్రతి లక్షమంది జనాభాకు ఏటా 445.5 (2021 లెక్కల ప్రకారం) నమోదవుతుంటాయి.

## ట్రూడో ఆరోపణలను విభేదించడానికి కారణం లేదు: ఆస్ట్రేలియా ఇంటెలిజెన్స్ చీఫ్

**ఒట్టావో, అక్టోబరు 19:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఇటీవల కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన ఆరోపణలు రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసిన సంగతి విదితమే. ట్రూడో చేసిన వ్యాఖ్యలను తాజాగా ఆస్ట్రేలియన్ ఇంటిలిజెన్స్ చీఫ్ మైక్ బర్జెస్ సమర్థించడం విశేషం. ట్రూడో ప్రకటనతో విభేదించేందుకు తనకు ఎటువంటి కారణం కనిపించడం లేదన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఫైవ్ ఐస్ కూటమి భాగస్వాముల సమావేశంలో పాల్గొన్న సమయంలో విలేకర్ల వద్ద ఈ విధంగా స్పందించారు. 'కెనడా ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలతో విభేదించేందుకు ఎటువంటి కారణం కనిపించడం లేదు. అవి తీవ్రమైన ఆరోపణలు. అలాంటి చర్యలకు ఏ దేశమూ పాల్పడకూడదు' అని బర్జెస్ వ్యాఖ్యానించారు. అలాగే భారత ఏజెంట్ల తదుపిర లక్ష్యం ఆస్ట్రేలియా అవుతుందా? అని ప్రశ్నించగా, 'ఇలాంటి విషయాలపై నేను బహిరంగంగా ఊహాగానాలు చేయను. అది సరైన పద్ధతి కాదనుకుంటున్నాను. మా దేశంలో ఇతర ప్రభుత్వాలు జోక్యం చేసుకుంటున్నాయని లేదా ఆ రకంగా ప్రణాళికలు వేస్తున్నాయని గుర్తిస్తే, అటువంటి పరిస్థితులను మేము సమర్థవంతంగా డీల్ చేస్తామని చెప్పగలను' అని అన్నారు. దాదాపు నెలక్రితం ట్రూడో చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. భారత్‌లోని కెనడాకు చెందిన సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించింది.

## వారం - వర్జ్యం

తేది : 20-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
షష్ఠి రా.11.25, మూల రా.8.41,
వ.రా.7.06-8.41, 2) తె.5.58 ల॥
దు.మ.12.15-1.02, చిత్త కార్తె
శుభసమయం లేదు ఉ.6.00-6.50
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకుని లాభపడతారు.

**మిథునం :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**కర్కాటకం :** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు కొంతవరకు తొలుగుతాయి.

**సింహం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కన్య :** నూతన వస్తు సేకరణ. కుటుంబ సభ్యులలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**తుల :** సంతానంనాకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. తండ్రి నుండి ధనలాభం పొందుతతారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకవ అవసరం.

**మీనం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గరుడుని సేవకు నిండిన కొండ



భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తున్న చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఎవి ధర్మారెడ్డి తదితరులు

**తిరుమల,అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు లక్షలాదిమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. దసరాసెలవులు, వారాంతపురోజులు గరుడసేవ రావడంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా,కర్ణాటక రాష్ట్రాల నుండి భారీగా భక్తులు చేరుకున్నారు. గురువారం ఉదయం మోహినీఅవతారం వాహనం ముగిసిన వెంటనే మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి భక్తులు చేరుకున్నారు. తిరుమలకొండ ఎటుచూసినా బందీఖానాలా మార్చేశారు. పూర్తిగా నాలుగుమఢవీధుల్లోని గ్యాలరీల్లోకి వెళ్లే భక్తులు ఆయా నిర్ధేశిత మార్గాల్లో తప్ప ఇంకెక్కడా ప్రవేశించడానికి వీలులేకపోయింది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడసేవను తిలకించడానికి భారీగా భక్తులు రావడంతో ఇబ్బందులు తప్పలేదు. ఉదయం 7గంటల నుండి రాత్రి 8గంటలవరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, టీ, సుండలు పంపిణీ చేశారు.

## గ్యాలరీల్లోకి చేరిన భక్తులు

గురువారం ఉదయం నుండే తిరుమలలో భక్తుల సంఖ్య మోస్తరుగా పెరిగింది.

గురువారం ఉదయానికి భక్తులు గ్యాలరీల్లోకి చేరుకున్నారు. 2.50 లక్షలు మంది భక్తులు గ్యాలరీల్లో సామర్థ్యంవుంది. మధ్యాహ్నం 2 గంటలకే దాదాపు 1.50లక్షలమంది భక్తులు గ్యాలరీల్లో నిండిపోయారు. మధ్యాహ్నం తిరుమలలో ఆలయ దక్షిణమాడ, ఉత్తరమాడ వీధుల్లో గ్యాలరీలు పూర్తిగానిండాయి. సాయంత్రం 3గంటలకు నాలుగుమాడవీధులు గ్యాలరీలు నిండిపోవడంతో ఆ తరువాత భక్తులను ఖాళీలను బట్టి క్యూలైన్లలో అనుమతించారు. గరుడవాహన సేవకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు,టిటిడి పటిష్ట ఏర్పాట్లుచేసింది. క్షుణ్ణంగా తనిఖీచేసిన తరూవాత భక్తులను గ్యాలరీల్లోకి అనుమతించారు.

**నిరంతరాయంగా అన్నప్రసాదాలు:**

గరుడసేవ వీక్షణకు వచ్చిన భక్తులకు గ్యాలరీల్లో వున్నవారందరికీ ఉదయం 8గంటల నుండినిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం పులిహోర, సుండలు, తదితర అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీచేశారు. అన్నప్రసాదం విభాగం అధికారులు నిరంతర కృషితో శ్రీవారి సేవకులు, స్కౌట్స్‌గైడ్స్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీచేశారు. సాయంత్రం 6.30గంటలకే గరుడవాహనసేవను ప్రారంభించి అర్ధరాత్రి 12గంటల వరకు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

**ఊరటనిచ్చిన ఎల్ఇడి స్క్రీన్లు:**

గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులకు గరుడవాహన సేవను వీక్షించేందుకు ఆలయ మాఢవీధుల్లో ,భక్తుల రద్దీ వున్న ఇతరప్రాంతాల్లో పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. తిరుమలలో అన్ని ప్రధాన కూడళ్లలో పెద్దపెద్ద స్క్రీన్లు ఏర్పాటుచేయడంతో అక్కడి నుండే గరుడసేవపై స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.

**పూర్తితనిఖీల్లో అధికారులు:**

గరుడసేవ ఆరంభానికి ముందు మధ్యాహ్నం నుండే తిరుమలలో అనేక ప్రాంతాలలో, మాఢవీధుల్లోని గ్యాలరీలను టిటిడిఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఎక్కడికక్కడే ఎప్పటికప్పుడు సిబ్బంది,భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తూ తనిఖీలు చేశారు. గ్యాలరీల్లో ఉన్న భక్తులను పలకరిస్తూ అందుతున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడంతో టిటిడి కూడా సేవలపై ఒకింత ఆనందం వ్యక్తం చేసింది.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## మోహినీ అలంకారంలో శ్రీనివాసుడు

**తిరుమల, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం వేంకటాద్రిపర్వతంపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి గురువారం ఉదయం మోహినీ అలంకారంలో ముగ్ధమనోహరంగా భక్తులను కటాక్షించాడు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకుని ఆలయంలోపల నుంచి వెలుపలకు పల్లకీపై వచ్చిన శ్రీనివాసుడు శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపద మొక్కులవాడు శ్రీమలయప్పస్వామి దంతపుపల్లకిపై చేతిలో బంగారపు చిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశాడు. కమనీయమైన శ్రీకాంతునిరూపం జగత్సమ్మోహకంగా కనువిందుచేసింది. "పుంసాంమోహన రూపాయ"అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఈ జగత్తునుంచి బయటపడటానికి మోహినీరూపంలో తిరుమల మాఢవీధులలో ఊరేగిన మలయప్ప దర్శనమిచ్చారు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



## విజయవంతంగా గరుడసేవ

**తిరుమల, అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి జరగడం ప్రత్యేకత. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీనివాసుడు తనకెంతో ప్రియమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళరూపంలో గురువారం రాత్రి భక్తులను కటాక్షించాడు. జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరించారు. రాత్రి 6.30 గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి దాసుడని స్వామి తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు.



## అలరించిన బిహూ, సోంగి ముఖోటా, డ్రమ్స్

**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకండలవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం మోహినీఅలంకారంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన అపూర్వ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 12 కళాబృందాల్లో 313మంది కళాకారులు పాల్గొని ప్రదర్శనలిచ్చారు. బిహూ అస్సాంరాష్ట్ర సాంప్రదాయ జానపదనృత్యం. ఇది సాధారణంగా వసంతరుతువును స్వాగతిస్తూ యువతీయువకులు ప్రదర్శించే నృత్యం.మహారాష్ట్రకు చెందిన జానపదనృత్యం సోంగి ముఖోటాను పూణేకి చెందిన కళాబృందం ప్రదర్శించింది. 25మంది సభ్యులు 25కిలోల బరువున్న రంగురంగుల దుస్తులు ధరించి చక్కగా నృత్యప్రదర్శన చేశారు. శ్రీవేంకటేశ్వర సంగీత నృత్యకళాశాల విద్యార్థులు మోహినీ అవతార నృత్య ప్రదర్శన భక్తులను సమ్మోహనపరిచింది. రాజమండ్రికి చెందిన దుర్గానాగమణి బృందం డప్పు నృత్యం,హైదరాబాద్‌కు చెందిన అభిరామి బృందం ఒడిస్సీ నృత్యంతో అలరించారు. తెలంగాణా వరంగల్‌కు చెందిన రాహుల్ బృందం కావడి నృత్యాన్ని, రాజమండ్రికి చెందిన సుమన్ డ్రమ్స్ విన్యాసాలతో, కొత్తగూడెంకు చెందిన వాసు బృందం కోలాటాలతో అలరించారు. కర్నాటక బళ్ళారి కంప్లికిచెందిన కృష్ణ బృందం కొంబుకహాలేఅనే జానపదనృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## మహాచండీ దేవి అలంకారంలో ముత్యాలమ్మ అమ్మవారు



**శ్రీకాళహస్తి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. గురువారం అమ్మవారికి ప్రత్యేకత కాబట్టి మహిళా భక్తులు శక్తి ఆలయాలకు, కొండకింద వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ఏడుగంగమ్మలు నిలుచుస్థలంలోనూ శీతలాంబ ఆలయం, వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో మహిళా భక్తులు సందడి చోటు చేసుకుంది. గురువారం ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబదేవి ఆలయం ఎదురుగా ఉన్న బొమ్మల కొలువులో స్కందమాతాదేవి అలంకారం జరపగా, ముత్యాలమ్మకు మహాచండి దేవి ఆలంకారం జరిపారు. మహిళా భక్తులు భవానిమాల ధరించి పూజలకు హాజరయ్యారు. ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ ఆలయం, అలాగే ఏడుగంగమ్మల ఆలయంలో 'స్కందమాత ఆలంకారం'ప్రత్యేక అలంకారాలు జరిపారు.ఇక ఆలయాల్లో నేతి దీపాలతో కళకళ లాడింది. ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం, అలాగే తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి రూపాల అలంకారాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారం ప్రత్యేకంగా కనబడింది. ఇక బొమ్మల కొలువులో వెలసిన అమ్మవారికి స్కందమాతా దేవి అలంకారాన్ని ఆలయ అలంకార గురుకుల్ రాజేష్,సూరిలు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండపై అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించారు.కాగా బజారు వీధిలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మీ అలంకారం నిర్వహించారు.

**అమ్మవారి ఆలయాల్లో . . .**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని దక్షిణ కాళి మాత ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటేత్తారు. అమ్మవారి విగ్రహం ప్రత్యేక రూపంలో ఉంటుంది. అమ్మవారు వీణావాణిగా దర్శనమిస్తున్నారు. ఇక పట్టణంలోని పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకాకర్షణగా ఉంది.

## లిడ్‌క్యాప్ భూముల అన్యాక్రాంతంపై భవిష్యత్ పోరాటాలకు కమిటీ

### ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐక్య కమిటీ నేతలు



**తిరుపతి, అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** లిడ్ క్యాప్ భూముల్లో మాదిగ లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణకు వారంరోజుల్లో ఓ కమిటీ ఏర్పాటుకు సమావేశం తీర్మానించింది. గురువారం లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ పి.సుబ్బయ్య అధ్యక్షతన తిరుపతిలో జరిగిన సమావేశంలో ఎస్సీఎస్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరాటపు సుధాకర్ మాట్లాడుతూ మాదిగల సంక్షేమం కోసం వారి అభివృద్ధికి ఐదు ఎకరాల భూములను ప్రభుత్వం కేటాయిస్తే, ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. లిడ్‌క్యాప్ భూములను ఎవరు అక్రమణలకు ప్రయత్నించినా అడ్డుకుంటామని తిరుపతి,చిత్తూరు ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యకమిటీ స్పష్టం చేసింది. స్పందనలోకూడా ఈ భూముల పరిరక్షణకు వినతిపత్రం అందించినా, స్పందన లేదని అన్నారు. కొందరు కబ్జాదారులు తమకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయడంపై బెదిరిస్తున్నారని చెప్పారు.

## చెంగాళమ్మకు శాస్త్రోక్తంగా శివయ్య సారె అందజేత



చెంగాళమ్మ తల్లికి సారె తీసుకెళ్తున్న శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్, సభ్యులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు సారె అందించే మంచి సంప్రదాయాన్ని ప్రస్తుత శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సారథ్యంలో ప్రవేశ పెట్టారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం దసరా సంబరాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు శివయ్య సన్నిధి నుంచి పలు దేవాలయాలకు సారె అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో వెలసిన సూళూరుపేట చెంగాళమ్మ సారెను అందించారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు వేదపండితులు ఆలయాధికారులు కలసి అమ్మవారికి సారెను అందించారు.

**సమసమాజ స్థాపనకే సారె సంప్రదాయం:**

ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు సమన్వయంతో పని చేయాలనేలక్ష్యంతో దేవాలయాలను సమన్వయం చేస్తూ సారెఅందించే కొత్త సంప్రదాయాన్ని వైకాపా ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఈ నేపథ్యంలో తాము ఇటు కాణిపాకం,వెంకటగిరి, శ్రీశైలం, విజయవాడలకు సారె అందిస్తున్నట్లు వివరించారు.అంతేకాక ఆయా దేవాలయాల ప్రదాన్యతను గుర్తించి ఆయా జిల్లాల్లో ప్రచార రథాలను పంపుతున్నామని తెలిపారు. ఆలయాలకు సంబంధించి నేటి తరం యువతకు అవగాహనకు ప్రభుత్వం మంచి సంప్రదాయాలను అమలు చేస్తున్నట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

## ఆచార్య రాచపాళెంకు సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం



**అనంతపురం బ్యూరో: అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రముఖ సాహితీవేత్త ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డికి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం దక్కింది. 2006 నుండి సాహితీ వేత్త శాంతినారాయణ సతీమణి విమలశాంతి జ్ఞాపకార్థం స్థాపించిన 'విమల శాంతి సాహిత్య సేవా సమితి' ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో తెలుగు సాహితీ వేత్తలకు ప్రతిష్టాత్మకంగా సాహిత్య పురస్కారాలు అందించి గౌరవిస్తున్న విషయం తెలిసిందే. 2021నుండి విమల స్మారక సాహిత్య పురస్కారాలతోపాటు విమల స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారాలను అందిస్తోంది. ఇందులో భాగంగాఈ సంవత్సరం సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డిని జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. ఈ పురస్కారసభ స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలోనిఆడిటోరియంలో ఈ నెల 22న ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## 'గరుడ'కు అశేష భక్తజనం

### మధ్యాహ్నం 2గంటలకే నిండిన గ్యాలరీలు

**తిరుమల,అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు... ఆపై నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ కావడంతో వాహనాన్ని వీక్షించేందుకు గురువారం తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. గరుడసేవ రద్దీ ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు,ఏర్పాట్లు చేపట్టారు. మాడ వీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా వెల్లడించారు. అశేషంగా వచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ వీక్షణకు ఆంధ్రప్రదేశ్ నుంచేగాక తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. మధ్యాహ్నం 2గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.50లక్షల మంది భక్తులు నిండిపోయారు. దాదాపు 50వేలమందివరకు భక్తులు సాయంత్రం వరకు గ్యాలరీలోకిచేరుకున్నారు.

గ్యాలరీలను టిటిడి అధికారులు, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, పోలీసు అదికారులు మాడవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు తిరుమలలో ఆలయ దక్షిణమాడ, ఉత్తర పడమర వీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. గ్యాలరీల్లోని భక్తులకు 2వేల మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,మజ్జిగ పంపిణీచేశారు.

## 23 మందికి వైఎస్సార్ జీవన సాఫల్య, నలుగురికి సాఫల్య అవార్డులు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా గత మూడేళ్ళగా ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య.సాఫల్య పురస్కారాలను అందిస్తోంది.2023 సంవత్సరానికి ఈ పురస్కారాలకు ఎంపికైన వారి వివరాలు గురువారం ప్రకటించింది. అవార్డు గ్రహీతల వివరాలను ప్రభుత్వ (కమ్యూనికేషన్స్)సలహాదారులు జివిడి కృష్ణమోహన్ సచివాలయం పబ్లిసిటీ సెల్‌లోఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య, సాఫల్య పురస్కారాలను ఎపి ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఈఏడాది ఈ అవార్డులకు 27మంది ఎంపికయ్యారన్నారు. వీరిలో నలుగురికి సాఫల్య అవార్డులకు, 23 మంది జీవన సాఫల్య అవార్డులకు ఎంపికైనట్లు తెలిపారు.అన్ని రంగాల్లో లబ్దప్రతిష్టుల వ్యక్తిగత అభ్యర్ధన,జిల్లా కలెక్టర్లు నామినేషన్స్ చేసిన నామినేషన్స్ ద్వారా ఎంపిక చేసామన్నారు. వ్యవసాయరంగంలో పంగి వినీత(సాఫల్య పురస్కారం) వైవి మల్లారెడ్డి అనంతపురంలు కళలు, సాంస్కృతిక రంగంలో శ్రీకాకుళంకు చెందిన రంగస్థల కళాకారుడు యడ్ల గోపాలరావు,తిరుపతికి చెందిన కలంకారీ కళాకారుడు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హరికథా కళాకారుడు కోట సచ్చిదానందశాస్త్రి, శ్రీకాకుళంకు చెందిన తప్పెటగుళ్ళు కళాకారుడు కోస సన్యాసి, కాకినాడు ఉప్పాడ హ్యాండ్‌లూమ్స్‌కు, కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు ఎస్వీ రామారావు, నేపథ్య గాయని రావు బాలసరస్వతి,ప్రకాశం జిల్లాకు చెందిన చిత్రకారుడు, రచయిత తల్లావఝుల శివాజీ, అనంతపురానికి చెందిన చింగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లాకు చెందిన నాదస్వరం దంపతులు కలీ సాహెబ్ మహబూబ్, షేక్ మహబూబ్ దంపతులకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి.



అవార్డులు ప్రకటిస్తున్న జివిడి కృష్ణమోహన్

తెలుగు భాష-సాహిత్యంలో ఖదీర్ బాబు, మహెజబీన్‌లకు సాఫల్య, బేతవోలు రామ బ్రహ్మం, నామిని సుబ్రహ్మణ్య నాయుడు, అట్టాడ అప్పల నాయుడులకు జీవన సాఫల్య పురస్కారాలు లభించాయి. క్రీడల్లో కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీచంద్‌లకు, వైద్యరంగంలో ఇండ్ల రామసుబ్బారెడ్డి (మానసిక వైద్యం) ఈసీ వినయ్‌కుమార్‌రెడ్డి (ఈఎన్‌టీ)లకు, మీడియారంగంలో గోవిందరాజు చక్రధర్, హెచ్చార్కే, సమాజసేవలో బెజవాడ విల్సన్, శ్యాంమోహన్,విజయవాడ నిర్మల హృదయభవన్, గోపరాజు సమరంలకు జీవనసాఫల్య అవార్డులు లభించాయి. వీరందరికి అవార్డులను నవంబర్1న విజయవాడలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో సిఎం జగన్ స్వయంగా అందజేస్తారు. జీవన సాఫల్య పురస్కారంగా అవార్డికి రూ.10లక్షలు, జ్ఞాపిక, ఇతరాలు సాఫ్యల పురస్కార గ్రహీతకు రూ.5 లక్షల అవార్డు.జ్ఞాపిక ఇతరాలు అందజేస్తారు.అవార్డుల ఎంపిక కమిటీలో సజ్జల రామకృష్ణారెడ్డి,దేవులపల్లి అమర్, జివిడి కృష్ణమోహన్, సిఎం రాజకీయ కార్యదర్శి ముత్యాలరాజు, ఐఅండ్ పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి,వివిధ శాఖల ముఖ్యకార్య దర్శులు సభ్యులుగా ఉన్నారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME, STATION HQ (ECHS CELL), SECUNDERABAD. Ph.: 09154079624, E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

**(1)** ECHS invites applications to engage following Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis in 15 ECHS Polyclinics, under the AOR of Station Head quarters, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 07 | Anantapur, Chittoor, Golconda, Guntur, Mahbubnagar,Secunderabad-II & Vijayawada |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | Secunderabad-I, Golconda, Giddalur & Guntur |
| Medical Officer | MBBS | 75,000/- | 22 | Karimnagar, Anantapur, Chittoor, Eluru, Giddalur, Guntur, Kadapa, Khammam, Kurnool, Nellorae, Secunderabad-I Secunderabad-II, RC Hyderabad, Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 11 | Anantapur, Eluru, Giddalur, Golconda, Guntur, Kadapa, Kurnool, Mahbubnagar, Vijayawada Secunderabad-I & Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 07 | Anantapur, Chittoor, Guntur, Eluru, Kadapa, Golconda & Mahbubnagar |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 11 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Khammam, Kurnool, Nellore, Secunderabad-1 ,Vijayawada, Kadapa & Secunderabad-II |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 12 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Karimnagar, Khammam, Kurnool, Mahbubnagar, Nellore, Secunderabad-1, Vijayawada, Golconda |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 11 | Anantapur, Chittoor, Giddalur, Kadapa, Karimnagar, Nellore, Golconda, Secunderabad-1 & Secunderabad-II, |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Clerk & DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 07 & 03 | Chittoor, Golconda, Giddalur, Guntur, Secunderabad-I , Eluru Regional Centre, Hyderabad |
| IT Net Technician | Diploma/Certificate/Equivalent in IT Networking & Computer Application) | 28,100/- | 02 | Secunderabad-I & Regional Centre, Hyderabad |
| Female Attendant | Literate | 16,800/- | 03 | Anantapur, Kadapa & Chittoor |
| Chowkidar & Peon | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 05 & 01 | Chittoor, Eluru, Kurnool, Karimnagar & Nellore Golconda (Peon) |
| Driver | 8th Class / Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Anantapur, Chittoor, Kadapa, Khammam, Karimnagar, Mahbubnagar & Nellore |
| Safaiwala | Literate | 16,800/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-II & Vijayawada |

**(2) For Terms & Conditions, Application Form & Remuneration**. For qualifications, work experience and age limits, kindly see www.echs.gov.in>Polices>SOPs> General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters/ECHS Polyclinic. For additional details, contact on Tele No. **09154079624** & email ID : echsstnhqsecbad@gmail.com. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per requisite format alongwith self attested photocopies of testimonials in support of educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates,Discharge book & PPO) will be submitted to Station Headquarters ECHS Cell, c/o Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **04 Nov 2023 (1800hours)**. Any application received after **04 Nov 2023** will not be accepted. No online applications will be accepted. **(4) Interview Date, Timing & Venue**. Date & Time of interview will be intimated to all Accepted applicant through email. **(5)** Only candidates meeting the Qualitative Requirements should apply. **(6)** Candidates must bring all the original certificates, marks sheets of $10^{th}$, 10+2 & graduation/post-graduation/ diploma/course, work experience and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **(7)** No TA/DA is admissible.

వార్త

పీపా పెద్దదయినా చిన్న రంధ్రం ఉంటే అంతా వృధాయే.

-బేకర్ ఎడ్డి

# రైతుల చుట్టూ నేతల ప్రదక్షిణలు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనే పాతకాలపు సామెత వాస్తవమని అంగీకరించక తప్పని పరిస్థితులు రానున్నాయేమోననిపిస్తున్నది. ఊహించని విధంగా భూముల ధరలు విపరీతంగా పెరగడం, ఇంతకాలం భూమిని, ఆ భూమిని నమ్ముకున్న రైతులను పట్టించుకోని రాజకీయ నేతలు ఒక్కసారిగా రైతులపై కరుణ, అభిమానంతో వరాల వర్షాలు కురిపిస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సాధారణంగా ఆపదమొక్కులు మొక్కడం సహజమే. కానీ గత దశాబ్దకాలంగా రైతుల పట్ల అన్నోఇన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేస్తూనే ఉన్నారు. అందులో కొన్నిపార్టీలు కొంత మేరకు చేస్తున్నా మరికొందరు నేతలు మాటలకే పరిమితమవుతున్నారు. అయితే ఈసారి ఐదురాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో మాత్రం మేనిఫెస్టోలో కానీ, ప్రసంగాల్లో కానీ రైతులకు, వ్యవసాయానికి అగ్రపీఠం వేస్తున్నారనే చెప్పొచ్చు. రైతులను, వ్యవసాయరంగాన్ని విస్మరించడం వారి సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల పశ్చాత్తాపపడి త్రికరణశుద్ధిగా వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు ఈ వాగ్దానాలు, పథకాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారో లేక ఓట్ల ఆశలోపడి రైతుల మనసులకు దగ్గరయ్యేందుకు ఈ విన్యాసాలు చేస్తున్నారేమోకానీ దాదాపు అన్ని పార్టీలు అడిగినవే కాదు అడగని వరాలు కూడా ప్రకటిస్తున్నారు. వ్యవసాయ ఆధారితమైన భారత్ లాంటి దేశంలో ఈ పరిణామం ఆహ్వానించదగినదే. కానీ ఇలాంటి పరిణామాలు భవిష్యత్‌లో చోటు చేసుకుంటాయని ఒక సినీకవి ఎంతోకాలం క్రితమే ఊహించారు. దాదాపు ఆరేడు దశాబ్దాల క్రితం ఆయన ఒక పాటరాస్తూ 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా... పాలిటిక్స్‌తో బతికేవారు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లే, ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు, నీవే దిక్కని ఒత్తురుపోవోయ్... అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ కవి వ్యక్తం చేసిన ఆశాభావం ఇంతకాలం నిజమయ్యే రోజులు కనుచూపులో లేవని పెదవి విరిచిన వారే నేడు మారుతున్న పరిస్థితులు, పార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు, ప్రకటిస్తున్న పథకాలతో రోజులు మారుతున్నట్లు కన్పిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు వ్యవసాయరంగాన్ని పట్టించుకోలేదని, ఏమీ చేయలేదని చెప్పడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగంపై దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత మరోఅడుగు ముందుకువేసి రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టి, కరెంట్ సమస్యలు చాలా వరకు తగ్గించగలిగారు. ఇవే పథకాలు ఇతరరాష్ట్రాల్లో ప్రవేశపెట్టకపోయినా ఏదోఒక రూపంలో రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినా వ్యవసాయరంగ పరిస్థితి ఏ మాత్రం మారకపోగా దిగజారిపోతున్నది. వేలకువేలు అప్పు తెచ్చి సాగుచేసిన పంటలు రకరకాల కారణాలతో అడుగంటిపోతుంటే రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఈసారి దేశంలో సగానికిపైగా జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నాయని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడారైతులపై పగబట్టి, పంతంబూని వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కరవులకు, వరదలకు కొరత లేకుండాపోతున్నది. వ్యవసాయం తప్ప మరో జీవనాధారం లేక గ్రామాన్ని, పరిసరాలను వదిలిపెట్టిఎక్కడికి వెళ్లాలో తెలియకవారు పడుతున్న వేదన గుండెను పిండేస్తున్నది. మరోకపక్క దేశంలో ఎన్నో ప్రాంతాలు మంచి నీటి కాలుష్య కాటుకు గురైనవేనని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా భూగర్భజలాల వినియోగం నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా భూగర్భజలాల భర్తీకి నిర్దిష్టమైన ప్రణాళికాబద్ధమైన గట్టి ప్రయత్నాలు జరగడం లేదు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా యేటా 250ఘనపు మీటర్ల భూగర్భ జలాలు భారత్‌లో వినియోగిస్తున్నారు. దేశంలో 6వేల 572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో డెబ్భైశాతం పైగా బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఇదే పరిస్థితి మిగతా బ్లాకుల్లో కూడా విస్తరిస్తే పూర్తిగా భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్‌లో బోరుబావుల సంఖ్య గత ఏడుదశాబ్దాల్లో 160రెట్లకుపైగా పెరిగి దాదాపు మూడున్నర కోట్లకు చేరుకున్నట్లు అనధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటివల్ల పేద రైతులకు కొంత లాభం చేకూర్చినా నీటిసంరక్షణ పద్ధతులు పాటించకుండా బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తున్నది. పంజాబ్‌లో 75శాతం, రాజస్థాన్‌లో 60 శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భ జలాలు వాడుకుంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు, మూడు దశాబ్దాల్లో జలవనరుల్లో 60 శాతంపైగా నీరు హరించుకుపోతుందని ప్రపంచ బ్యాంకు నివేదిక హెచ్చరించింది. భూగర్భజలాలు అంతకంతకు అడుగంటిపోవడం, గ్రామీణ జీవనంపై తీవ్రప్రభావం చూపుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇక వ్యవసాయాన్ని సంక్షోభంలో నెడుతున్న నాసిరకం, నకిలీ విత్తనాలు, మందులతోపాటు గిట్టుబాటుధర విషయంలో కూడా పాలకులు దృష్టి పెట్టాలి. దేశవ్యాప్తంగా ఇప్పుడు రైతుల్లో ఆశలు పెరుగుతున్నాయి. మంచి రోజులు వస్తున్నాయనే విశ్వాసం ఏర్పడుతున్నది. విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. రైతుల్లో ఆ విశ్వాసం పెంపొందించేందుకు మాటలు, వాగ్దానాల్లో కాక చేతల్లో చూపాలి.

విషయాలను యథాతథంగా చూడగల నేర్పరితనంతోబాటు, వాటిని నిర్వహించవలసిన రీతిలో నిర్వహించడమే లోకజ్ఞానం.



చార్లెస్ ఎడ్వర్డ్

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవెన్సన్

## ప్రజావాక్కు



### అందరూ మోసగాళ్లే

తెలంగాణ ప్రజల కలనుసాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని, ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనంచేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నేనుండనని, దళితుడిని ఆపదవిలో కూర్చుండబెడతానని ఉద్యమ సమయంలో ఇలామాట్లాడిన కెసిఆర్ తన మాటలను మరచిపోయారు. సోనియాకి కోటి దండాలు కాదు కనీసం ఒక్క దండమైనా పెట్టలేదు. రాష్ట్రం తన చేతుల్లోకి వచ్చాక ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ మొహం అయినా చూడలేదు. ఆ పేరు కూడా ఎప్పుడూ ఉచ్చరించలేదు. కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు. కానీ తన కుటుంబ సభ్యులందరికి మంత్రి పదవులిచ్చుకున్నారు. మునుగోడులో బిఆర్ఎస్ గెలుపుకి సహకరించిన కమ్యూనిస్టులకి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. ఇక ముందు వారితో కలిసి పనిచేస్తానని అన్ని ఎన్నికల్లోనూ సీట్లు ఇస్తామని చెప్పి స్నేహహస్తాన్ని అందించారు. అయితే ఆ తరువాత ఆయన ఇవేమీ చేయలేదు. అందించిన హస్తాన్ని కూడా వెనక్కి పెట్టేసుకున్నారు. ఇలా ఎన్నోసార్లు మాట తప్పారు.

-మిథునం, హైదరాబాద్

### విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

తెలంగాణ వస్తే చదువులు, కొలువులు వస్తాయని ఆశించిన విద్యార్థులు, నిరుద్యోగులకు పదేళ్ల ఏలుబడి తర్వాత కూడా నిరాశేమిగిలింది. ముఖ్యమంత్రి కలగా మొదలు పెట్టిన కెజినుండి పిజి వరకు ఉచిత విద్య అద్దె భవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్య అందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరో పక్క భవనాలుఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్ధాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి.

-అమృతరాజ్, హైదరాబాద్

### దళిత వికలాంగుల సంక్షేమం!

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రాజకీయపార్టీ వారి మేనిఫెస్టోలో దళిత వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. సంక్షేమపథకాలలో దళితులు, వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రారంభించాలి. ప్రతిరాజకీయ పార్టీ తమ మేనిఫెస్టోలో వీరి సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించే విధంగా, నిధులు, నియామకాలకు ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### అతిపెద్ద మహమ్మారి

రెండేళ్లక్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గజగజలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకొకసారి అవకాశం ఉంటుంది. దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో60శాతం మంది మహిళలేఉన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 మిలియన్ల మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారు. ఇందులో కూడా 96.5 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోఉన్నారు. జనాభా 2050 నాటికి ప్రపంచ జనాభా 9.6 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేసి కొంతలో కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు. ఆహారపు కొరతను తగ్గించడానికి హరిత విప్లవం కొంతవరకు దోహదపడింది. అయితే దిగుబడులు పెంచడానికి రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల నేల కాలుష్యం పెరిగింది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

### అవార్డుల పండుగ

ఇటీవలే భారతదేశ రాజధాని ఢిల్లీ వేదికగా విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో భారతీయ సినిమా రంగానికి సంబంధించిన పలు భాషలకు చెందిన అత్యంత ప్రతిభావంతమైన అతిరథ మహారథులకు, నటీనటులకు, దర్శకులకు, నిర్మాతలకు, సంగీతదర్శకులకు, రచయితలకు, నేపథ్య గాయకులకు, సినీ విమర్శకులకు జాతీయ అవార్డులు లభించడం అనేది నిజంగా ఒకగొప్ప పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నది అనడంలో ఎలాంటి సందేహం లేదు. విధంగా చెప్పాలంటే ప్రజలను చైతన్యం చేయడానికి ఉపయోగపడే ఒక వేదిక.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### ఆధునిక టెక్నాలజీ అవసరం

తపాల శాఖ చాలా పోస్టాఫీసులను కంప్యూటీకరణ చేయాల్సిన అవసరం ఉంది. కంప్యూటీకరణ లేని కారణంగా ప్రజలు కొన్ని సేవలను ఉపయోగించుకోలేకపోతున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో పోస్టాఫీసుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉంది. పోస్టల్ సేవలు వినియోగించుకోలేని కారణంగా చాలామంది ప్రైవేట్ కొరియర్‌లను ఆశ్రయిస్తున్నారు. అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మానవ తప్పిదాల ఫలితమే పర్యావరణ కాలుష్యం

*దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయిం చారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి.*

డాక్టర్ రామ్ కిశోర్

నేడు ప్రపంచ దేశాల్లో జనాభా విస్తారంగా పెరిగిపోతుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం సహజ ప్రకృతి సౌందర్యంతో విలసిల్లే గ్రామాలను విడిచి పట్టణ ప్రాంతాలకు ప్రజలు వలసలు పోతున్నారు. ఈ వలసల పెరుగుదల కారణంగా పట్టణాల్లో మురికివాడలు ఏర్పడుతున్నాయి. శుచి శుభ్రత లోపిస్తుంది. తాగునీరు సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, గృహ నిర్మాణం, ప్రణాళికా బద్ధంగా ఉండదు. హానికర సూక్ష్మజీవులు, ఇతర బ్యాక్టీరియా క్రిములు వ్యాప్తితో పరిసర వాతావరణం దెబ్బతింటుంది. దీనికితోడు పరిశ్రమల వ్యర్థాలు, సర్జికల్ వేస్టు, ఎలక్ట్రానిక్ వస్తువుల వేస్టేజీ పెరుగుదల ప్రైవేట్, ప్రభుత్వ రవాణా వాహనాల వాయుకాలుష్యం, పంటల దిగుబడి పెంచడానికి రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. దీనితో పాటు ఇరుగుపొరుగు దేశాల మధ్య యుద్ధాలలో రసాయన ఆయుధాలు, జీవ సంబంధ ఆయుధాలు, క్లస్టర్ బాంబులు, సల్ఫర్ ఆయుధాలు, అణు ఆయుధాల పరిశోధనలు వాటి వినియోగం, విచక్షణారహితంగా ప్లాస్టిక్ వాడకం, ఖనిజ నిక్షేపాల కోసం గనుల తవ్వకం, ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, నేల, భూగర్భం కూడా విషకాసారాలుగా తయారవుతున్నాయి. రోజురోజుకి నాగరిక నగర జీవితం నరకప్రాయం అవుతుంది. కాలుష్య నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అంతర్జాతీయంగా శాస్త్రవేత్తల హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అనేక సలహాలు కూడా ఇస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, పర్యావరణ బోర్డు అనేక సూచనలు చేస్తున్నాయి. అయినా మన ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెడుతున్నాయి. ఏ దేశానికి ఆ దేశమే పొంతన లేని ఆచరణ సాధ్యంకాని, కాలయాపన విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యలను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాల్లో, పట్టణాల్లో పర్యావరణం విషపూరితం అవుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యేడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధాలు, ప్రస్తుతం ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతున్న బాంబుదాడులతో కూడా పర్యావరణం కలుషితం అవుతుంది. కోట్లాది మంది ప్రజలు కేన్సర్, శ్వాస కోశ వ్యాధులు లాంటి అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఏ మందులకూ లొంగని రకరకాల 'కరోనా' వంటి భయంకర వ్యాధులు అనేక పరివర్తనలు చెంది ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. ఈ ప్రభుత్వాలకు ప్రజారోగ్యంపై దీర్ఘకాలికమైన ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు ఉండవు. ఒకవేళ పాత నిబంధనలు, ప్రొటోకాల్స్ ఉన్నా వాటిని అమలు చేయరు. ప్రభుత్వాలు మారితే పాత నిర్ణయాలు, పథకాలు మారిపోతాయి. మంచి నిర్ణయాలను కూడా వక్రబుద్ధితో కొత్త ప్రభుత్వాలు అమలు చేయవు. దానితో కాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది. రానురాను మనిషి మాత్రమేకాదు సకల జీవకోటి మనుగడకే ప్రమాదం ముంచుకొస్తుంది. పర్యావరణవేత్తలు, పరిశోధకుల హెచ్చరికలకు విలువలేకుండాపోతుంది. అన్నింటి కంటే ముఖ్యంగా మానవుడు తన స్వార్థం కోసం అనవసర వస్తు వ్యామోహం కోసం, భౌతిక విషయ వాంఛల కోసం గొంతెమ్మ కోర్కెల కోసం ప్రకృతి విధ్వం సానికి పూనుకుంటున్నాడు. దానితో



సకలప్రాణుల హితాన్ని కోరే తల్లిలాంటి ప్రకృతి ఈ నవనాగరిక ముసుగులో కొనసాగే అతితెలివి మనుష్యజాతిపై అంతకు రెట్టింపు స్థాయిలో తిరగబడుతుంది. క్లౌడ్ బ్రస్టులు, ఉప్పెనలు, ప్రళయాలు, అకాల వర్షాలు, కరవుకాటకాలకు కారణం మానవ తప్పిదాలే కానీ మరొకటి కారణం కాదు. ఈ సమస్య ఒక్క భారతదేశానికే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉంది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర వహించే అడవులపై మానవుడు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల మందికిపైగా అటవీ వనరులపై ఆధారపడి జీవిస్తున్నారు. భూ తాపాన్ని పెంచే ఉద్గారాలను 12 నుంచి 20శాతం తగ్గించడంలో అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయి. ప్రాణవాయువు అందించే వర్షాలకు కారణమయ్యే అడవుల నరికివేతతో అడవుల విస్తీర్ణం నానాటికీ గణనీయంగా, వేగంగా తగ్గిపోతుంది. ఒక అంచనా ప్రకారం మొత్తం ప్రపంచంలో అటవీ విస్తీర్ణం దాదాపు 590 కోట్ల హెక్టార్లు దానిలో యేటా 1015 కోట్ల హెక్టార్ల అటవీ ప్రాంతం కోతలతో పాటు రకరకాల కారణాలతో అంతరించిపోతుంది. మన దేశానికి సంబంధించి 1952 నివేదిక ప్రకారం దేశ భూభాగంలో 33శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఎత్తైన పీఠభూమి ప్రాంతాల్లో 60 శాతం మైదాన భూముల్లో 20 శాతం ఖచ్చితంగా అడవులు ఉండాలి అని అటవీశాఖ నిబంధనలు ఘోషిస్తున్నాయి. కానీ ఈశాన్యరాష్ట్రాలు, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, అండ మాన్ నికోబార్ ప్రాంతాల్లో కొంతమేరకు నిబంధనల మేరకు అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ దేశవ్యాప్తంగా చూస్తే 2019 నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.61 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణలో కేవలం 18.36శాతం కాగా ఆంధ్ర ప్రదేశ్‌లో 17.78 శాతం మాత్రమే అటవీ భూమి ఉంది. కేరళలో మొత్తంలో 54.42 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 79.63 శాతం, మేఘాలయలో 76.33 శాతం మిగతా రాష్ట్రాలకన్నా ఆయా రాష్ట్రాలు కాస్త ముందంజలో ఉన్నాయి. మొత్తంమీద దేశ వ్యాప్తంగా పరిశీలిస్తే అడవుల విస్తీర్ణం రానురాను తగ్గిపోతుంది. దీంతో ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగి అధిక ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే వాతావరణంలో అతి ప్రమాదకరమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ఒక్క మానవుడికే కాదు మొత్తం ప్రాణకోటి మనుగడకే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకునే మున్ముందు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. 2015లో ఐక్యరాజ్యసమితి సూచన మేరకు ప్రపంచ రాజ్యాలు పారిశ్రామికీకరణకు ముందు కంటే రెండు డిగ్రీల సెంటి గ్రేడ్ ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా ప్రపంచ దేశాలు పట్టుదలతో కృషి చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించాయి. ఈ ఒప్పందం ప్రకారం మన దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి. ●

# దేశ ప్రగతి పథంలో విద్యుత్ రంగం కీలకం



మోటె చిరంజీవి

తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడితే చీకటే అన్న వారి జోస్యం తప్పని నిరూపిస్తూ తెలంగాణ అంతటా విద్యుత్ వెలుగులు నింపుతోంది విద్యుత్ శాఖ. 2014 నాటి పరిస్థితులు ఒకసారి అవలోకనం చేసుకుంటే విద్యుత్ కొరత ప్రధాన సమస్య. విద్యుత్ కోతలతో రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గల్లీ నుండి అసెంబ్లీ వరకు విద్యుత్ కోతలపై చర్చలు, రోడ్లపై ధర్నాలు, పొలాలు ఎండిపోయి, బోర్లలో నీరు ఇంకిపోయి రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా ఉండేవి. రాష్ట్రం ఏర్పడే నాటికి పీక్ డిమాండ్‌కి 2,700 మెగావాట్లు విద్యుత్ లోటు ఉండేది. రోజుకు నాలుగు నుంచి 8 గంటల వరకు గృహ అవసరాలతో పాటు, ఇతర వినియోగదారులకు కోతలు తప్పనిసరి. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్‌హాలిడే ప్రకటించే పరిస్థితులు ఉండేవి. వ్యవసాయరంగానికి నాలుగు నుంచి ఆరు గంటల విద్యుత్ అందించడం కష్టంగా ఉండేది. అదీ నాణ్యమైన విద్యుత్ అందించలేని పరిస్థితి. మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతుండేవి. పంటలు ఎండిపోయి రైతుల ఆత్మహత్యల వార్తలు ప్రతీ రోజూ పత్రికల్లో ప్రధానంగా కనిపించే పరిస్థితులు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం, పాముకాటుకు గురై రైతులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికీ తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉంది. నిత్యం కరెంటు కోతలు, పవర్ హాలిడేలు విధించేవారు. హైదరాబాద్ నగరంలో రోజూ రెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్ కోతలు అమలు అయ్యేవి. కావలసినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డవి. కరెంటు కోసం పారిశ్రామికవేత్తలు నిత్యం ధర్నాలు చేసేవారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు పెట్టాలంటేనే భయపడే వాతావరణం ఉండేది. వ్యవసాయానికి రెండు, మూడు గంటలు కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లు ఉన్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికి వచ్చిన పంట కళ్లెదుటే నాశనం అయ్యేది. లో వోల్టేజి సమస్యల వల్ల నిత్యం



మోటార్లు కాలిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి. నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజన చట్టంలో ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి అనేక సవాళ్లను ముఖ్యమంత్రి స్వీకరించారు. లోటు విద్యుత్ కలిగిన రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించుకోగలిగారు. నత్తనడక నడుస్తున్న భూపాలపల్లి, జూరాల, పులిచింతల, జైపూర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాలను పరుగులు పెట్టించారు. అతవేగంగా పూర్తయి ఉత్పత్తి ప్రారంభించే వరకు వెంటపడ్డారు. తెలంగాణలో పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ అవసరం కాబట్టి, ఎంత ఖర్చైనా వెనకాడకుండా ఎక్కడ కరెంటు అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తీసుకున్నారు. ఉత్తరాది నుంచి కరెంటు పొందడానికి వీలుగా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని పిజిసిఎల్ ద్వారా కొత్తలైన్ నిర్మాణం చేయించారు. కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూపకల్పన చేశారు. వ్యవసాయ సాగుకు తగినంత నీరు, బోరు లేదా బావుల ద్వారా అందుబాటులో ఉన్నప్పటికీ నిరంతర కరెంటుకోతల వల్ల వ్యవసాయాన్ని సాగు చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన సమస్య విద్యుత్ కనుక ప్రభుత్వం వ్యవసాయానికి 2018జనవరి 1నుంచి రైతులకు 24గంటలు కరెంటు ఉచితంగా అందిస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం 24.16 లక్షల వ్యవసాయ పంపుసెట్లను 24 గంటలతోపాటు నిరంతరాయంగా నాణ్యమై, ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కొత్తచరిత్రను లిఖించింది. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16రాష్ట్రాల్లో సగానికి పైగా బిజెపి పాలిత రాష్ట్రాలే. తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్, ట్రాన్స్మిసన్‌తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంటు సమస్య లేదు. సరైన ప్రణాళిక, బొగ్గువనరులు సమర్థవంతమైన నిర్వహణ కారణంగా మాత్రమే తెలంగాణ తన గరిష్ట డిమాండ్‌నుఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటుంది. ఆంధ్రప్రదేశ్‌తోసహా అనేక రాష్ట్రాలు డిమాండ్‌ను తీర్చడానికి గ్రిడ్ నుండి భారీగా విద్యుత్‌ను డ్రా చేస్తున్నాయి. థర్మల్ పవర్ ప్లాంట్లకు తగినంత బొగ్గు లభ్యత కోసం కేంద్రాన్ని అభ్యర్థించాయి. ఒక దేశం, ఒక రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తున్నదని చెప్పడానికి నిర్దేశించిన ప్రమాణాల్లో విద్యుత్ రంగం అత్యంత కీలకమైనది. అలాంటి రంగంలో దేశానికే స్ఫూర్తిగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం. ●

# పోషకాహార లోపంతో సంక్రమిస్తున్న వ్యాధులు!



రామకిష్టయ్య సంగనభట్ల

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బల వర్ధకమైన ఆహారం తీసుకోకపోవడం తో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వంకూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నా యి. ముఖ్యంగా అస్టియో పోరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకులు పెలుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవుతున్నారు. ఎక్కువగా వృద్ధు లకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో అస్టియో పోరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతియేటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ అస్టియో పోరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటులోకి రావడంతో శారీరక శ్రమ తగ్గింది. దీనికితోడు బలవర్ధకమైన ఆహా రం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేకపోవడంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమి తం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50-60 యేళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 యేళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం. వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడంద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 యేళ్ల పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. విటమిన్ డి లోపం, కాల్షియం తక్కువగా తీసుకోవడం, రుతుస్రావం తొందరగా ఆగిపోవడం, జన్యుపరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల



వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలకపోవడం, జంక్‌ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి' కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది. సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి సూర్యరశ్మి తగలకపోవడం, ఎసిలోనే ఎక్కువ సేపు గడపడం వల్ల కూడా అస్టియో పోరోసిస్ వస్తుంది. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, హైపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించుకోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కిమోథెరపీ చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేకపోవడం, రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్న చిన్న దెబ్బలకే విరిగిపోతుంటాయి. గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగిపోతుంటాయి. బోలు ఎముకల వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం, శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషికదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియంఉండే ఆహార పదార్థాలతోపాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడకబెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చికారెట్, ఉడకబెట్టిన క్యాలీఫ్లవర్ తీసుకోవాలి. ఉడకబెట్టిన బెండ, బటానీలు, సోయాబీన్స్, ఉడకబెట్టిన పాలకూర, స్వీట్ పొటాటో తరచూతీసుకోవాలి. ఖర్జూరం, కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూతీసుకోవాలి. బాదంపప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు, తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది. ప్రధాన జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్తపడాలి. వ్యాధికి గురికాకుండా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. యువతీయువకులు మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి. వ్యాధిగ్రస్తులు దృఢమైన ఎముకల కోసం పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి. తృణధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడానికి నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. ఇంజక్షన్లతోపాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 45 సంవత్సరాలు పైబడినవారు తప్పనిసరిగా ఎముకల పరీక్ష చేయించుకోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్‌లో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలి. వ్యాధిపై నిర్లక్ష్యంవద్దు. ●

# రేపు గగన్‌యాన్ టివి-డి1 ప్రయోగం

- మానవ సహిత ప్రయోగానికి ముందు క్రూ ఎస్కేప్ పరీక్ష
- ప్రధాని నరేంద్రమోడీ సైతం ఈ ప్రయోగంపై ఆసక్తి
- ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాలు



**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 19 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ ప్రయోగానికి ముందు శనివారం ఉదయం జరపనున్న టెస్ట్ వెహికల్ డి1 ప్రయోగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ చిన్న రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇది కేవలం 16.9 కిలోమీటర్ల దూరం మాత్రమే ప్రయాణిస్తుంది. అయితే భవిష్యత్‌లో ఈ పరిశోధన ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో అవసరమై ఉంది. గగన్‌యాన్ ప్రయోగంలో వ్యోమగాములను అంతరిక్షంలోకి చేర్చే ఘట్టంలో భాగంగా ఏదైనా అవాంతరం చోటుచేసుకుంటే క్షేమంగా వారు తప్పించుకోవడానికి ఈ క్రూ ఎస్కేప్ సిస్టంను ఉపయోగిస్తున్నారు. మనుషులు ప్రయాణించే క్రూ మాడ్యూల్ ఖాళీగా ఉంచి ఒక చిన్న రాకెట్ ద్వారా ఈ ప్రయోగం చేపడుతున్నారు. ఇది అంతరిక్షంలో తక్కువ దూరంలో చేరిన తర్వాత రాకెట్ నుంచి విచ్చుకొని పారాచూట్ల సహాయంతో సముద్రంలో ఒక చోట అత్యంత భద్రంగా దిగడం ఈ ప్రయోగం ప్రాధాన్యత. అనంతరం క్రూ మాడ్యూల్‌ను షిప్‌ల ద్వారా భూమికి తీసుకొస్తారు. ఇటువంటి ప్రయోగాలు గగన్‌యాన్‌కు ముందు ఇంకా అవసరమై ఉన్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆసక్తి ప్రధానమంత్రి గగన్‌యాన్ ప్రయోగాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగంపై కూడా అంతే ఆసక్తి కనబరుస్తున్నారు. చంద్రయాన్-3 ప్రయోగం ఇచ్చిన ఉత్సాహంతోనూ, ఆదిత్య ఎల్1 కూడా సూర్యుని వైపు లాగ్రాంజ్ పాయింట్‌కు దగ్గరవుతున్న సమయాన ప్రధానమంత్రి గగన్‌యాన్‌ను విజయవంతంగా ప్రయోగించడానికి శాస్త్రవేత్తలను ఉత్సాహ పరుస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఇటీవల శాస్త్రవేత్తలు కేంద్ర ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వాస్తవానికి 2025లో మాత్రమే అసలుసిసలైన గగన్‌యాన్ ప్రయోగం జరపనున్నారు. అప్పటికి మనుషులను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి ఇస్రో మరో చరిత్రకు శ్రీకారంచుట్టనుంది.

అంతకుముందు జరిగే వివిధ పరిశోధనలు, పరీక్షలను సక్రమంగా జరపడానికి కేంద్రప్రభుత్వం ఇస్రోకు అన్ని విధాలా సహాయం చేస్తోంది. ఈ కారణంగా శనివారం శ్రీహరికోట నుంచి జరిగే క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగం సైతం శాస్త్రవేత్తలు ఆశించిన మేరకు విజయవంతం కావాలని అందరూ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

# ఇజ్రాయెల్ బాధలో ఉంది.. ఉగ్రవాదంపై పోరులో మేము ఆ దేశం వెంటే : రిషి సునాక్

**జెరూసలెం,అక్టోబర్ 19 :** ఇజ్రాయెల్- హమాస్ మధ్య పోరు సాగుతున్న సమయంలో ప్రపంచస్థాయి నేతలు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు.ఏమేము ఉన్నాంఏఅంటూ సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఇజ్రాయెల్-హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వేళ బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ ఇజ్రాయిల్ పర్యటన చేపట్టారు. గురువారం ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా టెల్ అవీవ్‌లో దిగిన ఆయన.. ఆ దేశ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహుతో భేటీ కానున్నారు. హమాస్‌తో పోరు జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్‌కు సునాక్ మద్దతు ప్రకటించారు.ఏనేను ఇజ్రాయెల్‌లో ఉన్నాను. ఈ దేశం బాధలో ఉంది. ఇప్పుడూ, ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఈ దేశం పక్షాన నిలబడతాన్ఞు అని ఆయన అన్నారు. సునాక్ పర్యటన ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఇజ్రాయెల్ వచ్చారు. హమాస్ వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరుకు అమెరికా మద్దతుగా నిలుస్తుందనే విషయాన్ని చెప్పడానికి ఇజ్రాయెల్ గడ్డపై అడుగుపెట్టినట్లు స్పష్టం చేశారు. బైడెన్ పర్యటన ముగించుకొని వెళ్లిపోయిన తర్వాత హమాస్ రాకెట్ల వర్షం కురిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.



## గాజాకు అమెరికా 100 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం

ఇజ్రాయెల్ దాడులతో గాజా ప్రాంతం ధ్వంసమైంది. వైమానిక దాడులతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడడంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. అనేక భవనాలు, ఇళ్లు నేలమట్టమై పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. వేల సంఖ్యలో గాయపడ్డారు. లక్షలాదిమంది ఆశ్రయం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. తినడానికి తిండి లేక, తాగడానికి మంచినీరు లేక, ఉండడానికి నివాసం లేక వారంతా రోడ్డునపడ్డారు. ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఏ క్షణంలో ఎటువైపు నుంచి ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోననే భయంతోనే సగం చచ్చిపోతున్నారు. కనీసం తమ ఆకలి, దాహం తీర్చే వారికోసం ఎదురుచూస్తున్నార. ఈ క్రమంలోనే గాజా వాసులకు చేదోడువాదోడుగా నిలవడానికి అగ్రరాజ్యం అమెరికా ముందుకొచ్చింది. గాజకు 100 మిలియన్ డాలర్ల మానవతా సాయం చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉన్న బైడెన్ గాజా ప్రజలకు ఆహారం, నీరు, మందులు, ఆశ్రయం అవసరమని పేర్కొన్నారు. గాజా పౌరుల ప్రాణాలను రక్షించేందుకు మానవతా సహాయాన్ని అందించడానికి అంగీకరించాలని ఇజ్రాయెల్ మంత్రివర్గాన్ని కోరినట్లు కూడా ఆయన చెప్పారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఎక్స్ (ట్విట్టర్)లో ఓ ట్వీట్ ద్వారా వెల్లడించారు. గాజా, వెస్ట్‌బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సాయం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ మిలియన్‌పైగా ఉన్న పాలస్తీనియన్లకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సాయం బాధితుల వద్దకు చేరుకోవడానికి తమ వద్ద అవసరమైన యంత్రాంగాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. వాస్తవానికి గాజాలోకి ప్రవేశించాలంటే గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఉన్న రఫా సరిహద్దు క్రాసింగ్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. అయితే పలు కారణాలతో ఈ సరిహద్దును ఈజిప్ట్ మూసేసింది. దీంతో ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెలన ఫతా అల్ సిసితో బైడెన్ చర్చలు జరిపారు. చర్చల ఫలించి రఫా బార్డర్ క్రాసింగ్‌ను తెరిచేందుకు ఈజిప్ట్ అంగీకరించింది. దీంతో గాజాకు సాయం చేయడానికి మార్గం సుగమమైంది. ఈ మేరకు వైట్‌హౌస్ నుంచి కూడా అధికారిక ప్రకటన విడుదలైంది. అలాగే హమాస్‌తో వివాదంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడంపై కూడా అమెరికా వైఖరిని బైడెన్ పునరుద్ఘాటించారు. ‘ఇజ్రాయెల్‌పై దాడి చేయాలని ఆలోచిస్తున్న ఏ రాష్ట్రానికైనా లేదా మరే ఇతర శత్రువులకైనా నా సందేశం వారం క్రితం మాదిరిగానే ఉంది - వద్దు. చేయవద్దు. వద్దు’ అని అన్నారు. అలాగే ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని యుఎస్‌లోని 9బై11 ట్విన్ టవర్ దాడులతో బైడెన్ పోల్చారు. ఈ దాడిని ఇజ్రాయెల్ 9బై11గా వర్ణించడాన్ని తాను చూశానని పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ బలైంది వాస్తవమే.. కానీ: బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు



హమాస్‌పై పోరు సాగిస్తున్న ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ టెల్ అవీవ్‌లో పర్యటించిన విషయం విదితమే. దీనిలో భాగంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇజ్రాయెల్ దారుణంగా బలైందని (హమాస్ మిలిటెంట్ల దాడులను ఉద్దేశిస్తూ) అన్నారు. అయితే గాజా వాసుల బాధను పోగొట్టే మార్గాలను కూడా ఇజ్రాయెల్ అన్వేషించాలని సూచించారు. ఇజ్రాయెల్ పర్యటన ముగించి బైడెన్ వాషింగ్టన్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ,‘ ప్రస్తుత పరిస్థితుల్లో ఇజ్రాయెల్ బాధిత దేశం అనేది వాస్తవం. కానీ మరో విషయం ఏంటంటే, గాజా నుంచి ఎటూ వెళ్లలేని అమాయక పౌరుల బాధను తీర్చే అవకాశం గనుక వారికి ఉంటే ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఒకవేళ అలా చేయలేకపోతే, జరిగేదానికి వారిని బాధ్యుల్ని చేస్తారు. అది బహుశా అన్యాయమే అవుతుంది. ఇక్కడ నేను చెప్పేది ఒక్కటే. ఒకరి బాధను తగినగంచే అవకాశముంటే తగ్గించాలి. లేదంటే ప్రపంచం దృష్టిలో మనం విశ్వసనీయతను కోల్పోతాం. దీని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నా’ అని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ సెగ అమెరికా కేపిటల్ భవనాన్ని తాకింది. హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ కొందరు ఆందోళనకారులు కేపిటల్ భవనాన్ని ముట్టడించారు. ఈ ఉద్రిక్తతలను ఆపేలా అమెరికా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆందోళనకారులను అడ్డుకున్నాయి. దాదాపు 300 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.

## బిజెపితో పొత్తు వివాదం: రాష్ట్ర కమిటీని రద్దు చేసిన దేవెగౌడ

**బెంగళూరు, అక్టోబరు 19:** బీజేపీతో జేడీ(ఎస్)పొత్తుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన పార్టీ కర్ణాటక శాఖ అధ్యక్షుడు సీఎం ఇబ్రహీంపై పార్టీ అధినేత హెచ్‌డీ దేవగౌడ గురువారం చర్యలు చేపట్టారు. ఆయనను పార్టీ నుంచి తొలగించారు. అలాగే జేడీఎసన రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దు చేశారు. తన కుమారుడు, మాజీ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని పార్టీ రాష్ట్ర శాఖ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా దేవగౌడ మీడియాతో మాట్లాడారు పార్టీ రాజానయంగం ప్రకారం ఇబ్రహీంను తొలగించినట్లు తెలిపారు. కొత్త అధ్యక్షుడిగా హెచ్‌డీ కుమారస్వామిని నియమించినట్లు చెప్పారు.



## పిఎంవో నకిలీ ‘అధికారి’ కేసు.. రంగంలోకి సిబిఐ


**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రధానమంత్రి కార్యాలయంలో తానో ఉన్నతాధికారినని పేర్కొంటూ సెటిల్‌మెంట్ వ్యవహారానికి దిగిన మోసగాడు మయాంక్ తివారీ కేసులో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ తాజాగా తివారీకి సంబంధించిన వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ఈ సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ కేసులో తివారీని ఇంకా అరెస్టు చేయలేదని తెలిపారు.‘ డాక్టర్ అగర్వాల్ అనే కంటి ఆసుపత్రితో ఇందౌర్‌కు చెందిన ఓ ఆసుపత్రి గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే ఒప్పందం నిబంధనలను ఇందౌర్ ఆసుపత్రి ఉల్లంఘించడంతో డాక్టర్ అగర్వాల్ ఆ అగ్రిమెంట్‌ను రదునద చేసుకున్నారు. ఇది కాస్తా ఇరు వర్గాల మధ్య విభేదాలకు దారితీసింది. విషయం హైకోర్టు వరకు వెళ్లడంతో డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రికి రూ.16.43కోట్లు చెల్లించాలని ఇందౌర్ ఆసుపత్రిని కోర్టు ఆదేశించింది. ఈ వివాదం సమయంలో మయాంక్ తివారీ నుంచి అగర్వాల్ ఆసుపత్రి ప్రమోటర్ అయిన డాక్టర్ అగర్వాల్‌కు వరుస మొబైల్ సందేశాలు వచ్చాయి. ఆ సొమ్మును ఇక మర్చిపోయి పరిష్కారం కుదుర్చుకోవాలంటూ అందులో తివారీ బెదిరించాడు.

## డికె శివకుమార్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ

**బెంగళూరు, అక్టోబరు 19:** కర్ణాటక పిసిసి చీఫ్, ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌కు కర్ణాటక హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదు అయిన అక్రమ ఆస్తుల కేసు కొట్టేయాలని ఆయన వేసిన పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టేసింది. అంతేకాకుండా సిబిఐ విచారణ నిలుపుదల పేరిట గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్ని ఎత్తేస్తూ మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి పూర్తి నివేదిక సమర్పించాలని కోర్టు దర్యాప్తు సంస్థను ఆదేశించింది. ఆదాయానికి మించిన ఆస్తుల్ని కలిగి ఉన్నారంటూ డికె శివకుమార్‌పై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కేసు నమోదుచేసింది.



## చైనాలో పుతిన్ ప్రసంగం.. సభనుంచి వెళ్లిపోయిన ఐరోపా నేతలు



**బీజింగ్, అక్టోబరు 19:** బీజింగ్‌లో జరిగిన సభలో పుతిన్ మాట్లాడుతుండగా .. కొందరు ఐరోపా నేతలు అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చైనా పర్యటనలో చేదు అనునభవం ఎదురైంది. బీజింగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఐరాపాకు చెందిన నేతలు,ప్రతినిధులు సభ నుంచి వెళ్లిపోయారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియాకు కథనాలు వెల్లడిమచాయి. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ మూడో శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు పుతిన్ ఇటీవ చైనాలో పర్యటించిన విషం తెలిసిందే. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి పుతిన్‌తో సహా పలు దేశాల నేతలు 1000 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ వేదికపై తొలుత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మాట్లాడారు. అనంతరం పుతిన్ ప్రసంగించారు ఆ సమయంలో ఫ్రాన్స్ మాజీ ప్రధాని జీన్ పెర్రీ రఫరీన్ సహా కొందరు ఐరోపా నేతలు, ప్రతినిధులు సభాప్రాంగణం నుంచి వెళ్లిపోయారు.

## అయోధ్య ఆలయంలో పూజారి దారుణ హత్య - గొంతుకోసి చంపిన దుండగులు

**లక్నో, అక్టోబర్ 19 :** అయోధ్యలో అత్యంత దారుణ ఘటన చోటుచేసుకుంది. రామ జన్మభూమిలో ఉన్న ప్రఖ్యాత గర్హి ఆయల పూజారిని గుర్తు తెలియని దుండగులు కోసి హత్య చేశారు. సీనియర్ పోలీసు సూపరింటెండ్ రాజ్ కరణ్ నయ్యర్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్ గర్హి ఆలయంలో పూజారి రామ్ సహారే దాస్(44) పూజలు నిర్వహిస్తుంటారు. ఈన ఇద్దరు శిష్యులతో కలిసి ఆలయానికి పక్కనే ఉన్న గదిలోఆయన ఉంటున్నారు. రామ జన్మభూమి ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఉన్న ఓ గదిలో రామ్ సహారే విగత జీవిగా కనిపించారు. విషయం తెలుసుకున్న పోలీసుల అక్కడికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. ఆయనను గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించారు.



## హమాస్ కంటే కాషాయ పార్టీ తక్కువేంకాదు: సంజయ్ రౌత్

**ముంబయి, అక్టోబరు 19:** శివసేవ యూబీటీ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ వివాదాస్పద వ్యాఖలు చేశారు. కాషాయ పార్టీ ఉగ్ర సంస్థ హమాస్‌తో పోల్చడం దుమారం రేపింది. శివసేన యూబీటీ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కాషాయ పార్టీని ఆయన ఉగ్రసంస్థ హమాస్‌తో పోల్చడం దుమారం రేపింది. ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఇజ్రాయెల్-హమాస్ వివాదం గురించి చేసిన వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందనకు కౌంటర్ ఇస్తూ రౌత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అసోం సీఎం హిమంత శర్మ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ హమాస్ కంటే తక్కువేం కాదని, కాషాయ పార్టీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించి విపక్షాన్ని నిర్వీర్యం చేస్తోందని సంజయ రౌత్ మండిపడ్డారు. శర్మ ముందుగా చరిత్రను చదివి అర్థం చేసుకోవాలని హితవు పలికారు. అసోం సీఎం బీజేపీకి చెందిన నేతని, ఆయన ముందుగా పాలస్తీనా-ఇజ్రాయెల్‌పై మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వైఖరి గురించి తెలుసుకోవాలని అన్నారు. కాగా, అంతకు ముందు శరద్ పవార్ ఆయన కూతురు సుప్రియా సులేపై హిమంత శర్మ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శరద్ పవార్ తన కూతురు సుప్రియా సులేను హమాస్ తరఫున పోరాడేందుకు గాజా పంపుతారని తాను అనుకుంటున్నానని అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసేముందు శరద్ పవార్ ప్రసంగాన్ని బీజేపీ శ్రద్ధగా వినాలని శర్మ వ్యాఖ్యలపై స్పందిస్తూ సుప్రియ సులే పేర్కొన్నారు. హిమంత శర్మ, తాము ఒక డీఎన్ఏ కలిగి ఉన్నామని, ఇద్దరూ కాంగ్రెస్‌లో పనిచేశామని ఆమె గుర్తు చేశారు. బీజేపీ మహిళలను ఎలా అవమానిస్తుందో తెలిసినా, హిమంత శర్మపై తనకు ఆశలుండేవని, కానీ కాషాయ పార్టీలో చేరగానే ఆయన పూర్తిగా మారిపోవడం ఆశ్చర్యం కలిగించదని అన్నారు.

# సిఎం పదవిని విడిచిపెట్టాలనుకున్నా, అదే నన్ను వదిలిపెట్టడంలేదు

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ సంచలన వ్యాఖ్యలు

**జైపూర్, అక్టోబరు 19:** వచ్చే నెలలో జరగబోయే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు దేశంలో రాజకీయ వేడిని పెంచాయి. ప్రధాన పార్టీలన్నీ, అభ్యర్థుల ఎంపిక, ప్రచారాల్లో మునిగిపోయాయి. మిజోరాం, తెలంగాణలో ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కువ ఉన్నప్పటికీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్ మధ్యే ద్విముఖ పోరు నెలకొని ఉంది. ఈ మూడింటిలో రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ అధికారంలో ఉంది. 200 స్థానాలున్న రాజస్థాన్ అసెంబ్లీకి నవంబర్ 25న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తాజాగా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ప్రధాన ప్రత్యర్థి, కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్‌ని పరోక్షంగా టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. దేవుడి దయతో తనను నాలుగోసారి ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నట్లు ఒక మహిళ తనతో చెప్పారని, తాను ఈ సిఎం పదవిని వదిలిపెట్టాలని అనుకుంటున్నప్పటికీ అది తనను విడిచిపెట్టడం లేదని ఆమెతో చెప్పినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తనను విడిచిపెట్టదు అని కూడా చెప్పారు. తనలో ఏదో ఉందని, అందుకే పార్టీ హైకమాండ్ తనను రాష్ట్రానికి నాయకత్వం వహించడానికి మూడుసార్లు ఎంపిక చేసిందని అన్నారు. అయితే హైకమాండ్ తీసుకునే ఏ నిర్ణమైనా అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. సోనియాగాంధీ జాతీయ అధ్యక్షురాలు అయ్యాక ఆమె తీసుకున్న తొలి నిర్ణయం తననుసిఎం చేయడమేనని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేసిందన్న ప్రశ్నకు గెహ్లాట్ స్పందిస్తూ ప్రతిపక్ష బిజెపి మాత్రమే ఆ విషయంపై చింతిస్తోందని కౌంటర్ వేశారు. తాము పోట్లాడటం లేదని బిజెపి ఆందోళన చెందుతోందని చురకలంటించారు. అందరి అభిప్రాయాలను పరిశీలించి, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. తాను సచిన్ పైలట్ మద్దతుదారులతో కూడా మాట్లాడుతున్నానని, వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటున్నానన్నారు. నిర్ణయాలు సజావుగా జరుగుతున్నాయని, అందుకే బిజెపికి టెన్షన్ మొదలైందన్నారు. ఒకవేళ మంచి ప్రత్యామ్నాయాలు దొరికితే కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అభ్యర్థుల్ని మారుస్తుందని గెహ్లాట్ స్పష్టం చేశారు. తమ పార్టీలో ఎలాంటి చీలికలు లేవని, తాను క్షమించు, మరచిపో మంత్రాన్ని అనుసరిస్తున్నానని చెప్పారు. ఇంతకుముందు రాజస్థాన్‌లో కాంగ్రెస్ తిరిగి అధికంరలోకి వస్తుందని పైలట్ చెప్పడంతో అతని క్యాంప్‌లోని సభ్యులకు టికెట్లు లభిస్తాయన్న వార్తలు వస్తున్నాయన్నారు. కాగా గతంలో గెహ్లాట్, ఆయన మాజీ డిప్యూటీపైలట్



నేతృత్వంలోని క్యాంపుల మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. పైలట్ తన క్యాంప్‌తో తిరుగుబాటు చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలిపోయే పరిస్థితి వచ్చిందని, హైకమాండ్ ప్రభుత్వాన్ని కాపాడిందని, అవకాశం దొరికినప్పుడల్లా పైలట్‌పై గెహ్లాట్ విరుచుకుపడుతుంటారు. ఇప్పుడు మరోసారి అతనిపై మండిపడుతూ విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ రాజస్థాన్ మినహా నాలుగు రాష్ట్రాలకు కనీసం తమ తొలి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.

ఒక్క రాజస్థాన్‌ను మాత్రం హోల్డ్‌లో పెట్టింది. అధికార పార్టీ కాంగ్రెస్ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేయకపోవడం పెద్ద విషయమనే చెప్పాలి. సిఎం గెహ్లాట్, రెబల్ ఎమ్మెల్యే సచిన్ పైలట్ మధ్య ఉన్న ఘర్షణ కారణంగా అభ్యర్థుల జాబితాను బహిర్గతం చేయడంలో జాప్యం జరుగుతోందని భావిస్తున్నారు.

## న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు ‘సుప్రీం’ నోటీసులు




**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఢిల్లీ పోలీసులకు గురువారం సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఉపా కేసులో అరెస్టయిన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్‌ఆర్‌హెడ్ అమిత్ చక్రవర్తి దాఖలు చేసిన పిటిషన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. పురకాయస్థ, అమిత్ చక్రవర్తి తరఫు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, దేవదత్ కామత్ సుప్రీంకోర్టుల పిటిషన్ దాఖలు చేశారు. ఇద్దరు జైలులో ఉన్నారని, సత్వరమే పిటిషన్‌పై విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. పిటిషన్ జస్టిస్ బిఆర్‌గవాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ నెల 30 లోగా సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు పోలీసులకు జారీ చేసిన నోటీసుల్లో ఆదేశించింది. కోర్టు ఇంతకుముందు కేసును 16న విచారించేందుకు అంగీకరించింది. ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ నమోదు చేసిన ఉపాకేసులో అరెస్ట్, రిమాండ్ సవాల్ చేస్తూ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. న్యూస్‌క్లిక్ ఓ డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్. విదేశీ నిధుల వ్యవహారంలో కేసు నమోదైన విషయం తెలిసిందే.

## యుపిలో బిజెపి మహిళా కార్యకర్తల బాహాబాహీ

**లక్నో, అక్టోబరు 19:** ఉత్తరప్రదేశ్‌లో అధికార బిజెపి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమం రసాభాసగా మారింది. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా కార్యకర్తలు కొట్టుకున్నారు. దీనికి సంబంధించిన ఓ విడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే సదరు మహిళా కార్యకర్తలు ఎందుకు కొట్టుకున్నారు. గొడవకు కారణమేంటనే వివరాలు తెలియరాలేదు. నడివీధిలో మహిళలు జుట్టుపట్టుకుని మరీ కొట్టుకోవడం స్థానికంగా కలకలం సృష్టించింది. రాష్ట్రంలోని జాలౌన్ జిల్లాలో బిజెపి నారీశక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇందులో ఏం జరిగిందో తెలియదు కానీ ఇద్దరు మహిళల మధ్య గొడవ మొదలైంది. కోపం పట్టలేక ఓ మహిళ మరో మహిళ జుట్టు పట్టుకుని కిందపడేసి కొట్టడం మొదలుపెట్టింది. దీంతో మిగతా మహిళలు బాధితురాలికి సహాయంగా వచ్చారు. దాడి చేస్తున్న మొదటి మహిళగా పిడిగుద్దులు కురిపించారు. నలుగురు మహిళలు చుట్టూ మూగి కొట్టారు. ఓ యువకుడు కూడా మహిళపై దాడి చేయడం వీడియోలో కనిపిస్తోంది. ఇదంతా అక్కడే ఉన్న ఓ యువకుడు తన సెల్‌ఫోన్ కెమెరాలో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో విడియో కాస్తా వైర్‌గా మారింది. ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు స్పందిస్తూ, ఘటనపై విచారణ జరిపించి, చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సైబర్ నేరగాళ్లే లక్ష్యంగా 76 చోట్ల సిబిఐ సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వారే లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఆపరేషన్ చక్ర 2 కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 76 చోట్ల సోదాలు నిర్వహించింది. ఆర్థిక మోసాలకు సంబంధించి అయిదు వేర్వేరు కేసులు నమోదు చేసిన సిబిఐ ఈ దాడులకు ఉపక్రమించింది. క్రిప్టోకరెన్సీ మోసానికి పాల్పడుతూ దాదాపు రూ.100 కోట్లను దండుకున్న రాకెట్‌కు సంబంధించి సిబిఐ ఇటీవల ఓ కేసు నమోదు చేసింది. ఫైనాన్షియల్ ఇంటలిజెన్స్ యూనిట్ అందించిన సమాచారంతో ఈ కేసు నమోదైంది. కాల్ సెంటర్లను ఏర్పాటు చేసుకుని సాంకేతిక సహాయసిబ్బందిగా వ్యవహరిస్తూ విదేశీయులే లక్ష్యంగా కొందరు మోసాలకు పాల్పడుతున్నారంటూ అమెజాన్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు ఫిర్యాదు చేయడంతో సిబిఐ రెండు కేసులు నమోదు చేసింది.



ఎఫ్‌బిఐ, ఎఫ్‌బిఐ, ఇంటర్‌పోల్‌తోపాటు ఇతర అంతర్జాతీయ విభాగాల నుంచి అందిన సమాచారం మేరకు ఆపరేషన్ చక్ర 2 చేపట్టినట్లు సిబిఐ వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, తమిళనాడు, పంజాబ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో దాడులు జరిపినట్లు పేర్కొన్నాయి. తాజా సోదాల్లో తొమ్మిది కాల్ సెంటర్లలో సోదాలు జరిపినట్లు తెలిపింది. ఆపరేషన్ కొనసాగుతున్నందున మరో రెండు కేసులకు సంబంధించిన సమాచారాన్ని మాత్రం తెలియజేయలేదు. ఇదిలా ఉంటే సైబర్‌నేరస్థులే లక్ష్యంగా గతేడాది ఆపరేషన్ చక్ర పేరిట సిబిఐ దేశవ్యాప్తంగా 115 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో కేవలం రాజస్థాన్‌లోని రూ.కోటిన్నర నగదు, అరకేజీ బంగారం స్వాధీనం చేసుకుంది.

## తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు



**చెన్నై, అక్టోబరు 19:** తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన సెంథిల్ బాలాజీ తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ రోజు వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయచంద్రన్ బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చారు. ఇప్పటికే పిటిషనర్ సోదరుడు పరారీలో ఉండటం, బెయిల్ ఇస్తే బాలాజీ సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలు కూడా ఉండటంతో చివరకు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. గతంలో అన్నాడింఎకె హయాంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న సెంథిల్ బాలాజీ ఆ సమయంలో ఉద్యోగాల విషయంలో నగదు కుంభకోణానికి పాల్పడ్డారని ఆయనపై ఆరోపణలున్నాయి. దీంతో ఉద్యోగాల విషయంలో నగదు కుంభకోణంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జూన్ 14న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బాలాజీని అరెస్టు చేసింది. అరెస్ట్ చేసిన వెంటనే ఆయనకు ఛాతి నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించారు.

కావేరి ఆసుపత్రిలో బాలాజీకి బైపాస్ సర్జరీ కూడా జరిగింది. అనంతరం జులై 17న పురుఖల్ సెంట్రల్ జైలులోని జైలు ఆసుపత్రికి తరలించారు. అయితే తాను 100 రోజులకు పైగా జైలులో ఉన్నానని, విచారణకు కూడా సహకరించానని బెయిల్ దరఖాస్తులో బాలాజీ పేర్కొన్నారు. ఇప్పటివరకు పిటిషనర్ కానీ, అతని కుటుంబసభ్యులు కానీ సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు కూడా రాలేదని సెంథిల్ బాలాజీ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కానీ పిటిషనర్ సోదరుడు పరారీలో ఉండడం, దీంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలు ఉంటాయని నమ్మిక కోర్టును ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# ర్యాలీలు, రైతుల రథాలతో చంద్రబాబుకు సంఘీభావం




**అమరావతి, అక్టోబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పార్టీ శ్రేణుల నిరసనలు 37వ రోజు కొనసాగాయి.. అద్దంకి నియోజకవర్గంల సంతమాగులూరు మండలంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవిసైకిల్ యాత్ర చేపట్టారు.. సజ్జాపురం ఎస్సీ కాలనీ నుంచి పత్తేపురం వరకు సైకిల్ర్యాలీ నిర్వహించారు.. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్ శ్రీకాళహస్తీశ్వరంలోని శివునికి ప్రత్యేక పూజలు చేశారు.. చంద్రబాబు ఎటువంటి మచ్చలేకుండా అక్రమ కేసు నుంచి త్వరగా బయటకు రావాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యానిన ప్రసాదించాలని అర్చనలు, పూజలుచేయించారు. తిరువూరు నియోజకవర్గం ఇన్‌చార్జి శావల దేవత్ స్థానిక నాయకులతో కలిసి తిరువూరు పట్టణంలో వేంచేసి ఉన్న షిరిడీసాయిబాబా ఆలయంలో పూజలుచేశారు.. ఆదోని టిడిపి ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు ఆదోని నుంచి ఊరుకుంద ఈరనన స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేశారు.. ఈ పాదయాత్రలో మంత్రాలయం ఇన్‌చార్జి పాలకర్తి తిక్కారెడ్డి, పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, ఉమాపత్రి నాయుడు పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత నవరాత్రుల సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామంఒలని ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో దీపోత్సం నిర్వహించారు.. 9 మంది మహిళల చేత ఒక్కొక్క మహిళ 365 దీపాలు కలిగిన పత్తి దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు పేరున అర్చనలు చేయించారు. ఎలమంచిలి నియోజకవర్గం ఆశ్వాపురం మండలం మూడిమడక వద్ద పార్లమెంట్ అధ్యక్షుడు బుద్దా నాగజగదీశ్వరరావు, మాజీ ఎంపి పప్పుల చలపతిరావు, స్థానిక నాయకులతో కలిసి సముద్రంలోకి దిగి నిరసన తెలిపారు.. సైకో పోవాలి, సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు.. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో 58వ వార్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో 2019 ఎంపి అభ్యర్థి భరత్, టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ రైతులు వినూత్నంగా నిరసన తెలిపారు.. తెలుగు దేశం హయాంలో రైతు రథం పథకం కింద లబ్దిపొందిన రైతులు ఆ నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలం గోనభావి గ్రామం వద్ద ట్రాక్టర్లతో చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించారు.. వ్యవసాయ పనులను మానుకుని వివిధ గ్రామాలకు చెందిన రైతులు గోనభావి వద్దకు చేరుకున్నారు. అనంతరం తమ ట్రాక్టర్లను వరుసగా నిలబెట్టి మేము సైతం చంద్రబాబు కోసం అంటూ నినదించారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర ంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు.. పెద్దఎత్తున టిడిపి నాయకుఉల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు - రాజమండ్రి కార్పొరేషన్ల డ్రైనేజి వ్యర్థాల ప్రక్షాళనకు 210 కోట్లు

## ఎబిఆర్ టెక్నాలజీతో శుద్ధి చేసిన తర్వాతే నదుల్లోకి డ్రైనేజి నీరు విడుదల- అమృత్ నిధులతో 2 ప్రాజెక్టులు అమలు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాల్లో మురికినీరు నేరుగా సమీపంలోని నదుల్లోకి విడుదల చేయకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయి. డ్రైనేజి నీరు నదుల్లోకి వదలడం వల్ల పవిత్ర జలాలు కలుషితమవుతున్నాయని నిపుణులు హెచ్చరించారు. దీంతో పెద్ద పట్టణాల్లో డ్రైన్ వాటర్‌ను కొత్త టెక్నాలజితో శుద్ధి చేసిన తర్వాతనే నదుల్లోకి విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ స్కీం ద్వారా ఎస్‌బిఆర్ టెక్నాలజితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కర్నూలు, రాజమహేంద్రవరం, కార్పొరేషన్లలో 2 పథకాల అమలుకు 210.47 కోట్లు నిధులు మంజూరయ్యాయి. కర్నూలు కార్పొరేషన్‌లో డ్రైనేజి నీరు ప్రస్తుతం తుంగభద్రనదిలో కలుస్తోంది. అలాగే రాజమండ్రి కార్పొరేషన్ డ్రైనేజి నీరు గోదావరి నదిలో కలుస్తోంది. భవిష్యత్తులో ఫొల్యూషన్ సమస్య రాకుండా ఉండేందుకు నేషనల్ రివర్ కన్సర్వేషన్ ప్లాన్ కింద రాజమహేంద్రవరంలో 78.65 కోట్లతో పథకాన్ని అమలు చేయనున్నారు. ఇన్విస్టిగేషన్, సర్వే, డిజైన్, సప్లై, నిర్మాణం సమకూర్చడం, టెస్టింగ్ పనులు కూడా గుత్తేదారే సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఐదేళ్ల పాటు కాంట్రాక్టరే ఈ పథకాన్ని నిర్వహణ చేయడంతో పాటు రెండు సంవత్సరాలు ఎలాంటి సమస్య వచ్చినా గుత్తేదారే బాధ్యత వహించాల్సి ఉంటుందని టెండరు షరతుల్లో పేర్కొన్నారు. నవంబరు 3 నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తవుతోంది. అలాగే కర్నూలులో 131.84 కోట్లతో ఈ పథకాన్ని చేపట్టనున్నారు. ఈ టెండర్లు కూడా నవంబరు 3 నాటికి చివరి తేదిగా నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీరింగ్‌శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాల వైఫల్యం

## - రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు - అంబానీ అదానీలకు కల్పించిన ఊరట రైతులకు కల్పించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



పొలాన్ని సందర్శిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** శింగనమల నియోజకవర్గం పరిధిలోని గార్లదిన్నె ప్రస్తుత వర్షాకాలంలో సకాలంలో వర్షాలు రాకపోవడంతో రైతులు సాగు చేసిన పటలు, పత్తి, ఆముదం, వేరుశనగ, కంది, పెసర, అలసంద, తదితర పంటలు పూర్తిగా నష్టపోయారని కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గురువారం గార్లదిన్నె మంలడం ఎగువపల్లి గ్రామంలో వేరుశనగ పత్తి ఆముదపంటలు నష్టపోయిన రైతుల పొలాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్‌లు పరిశీలంచి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శ కె.రామకృష్ణ మాట్లాడుతూ.. ఎకరాకు 40వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, పంటను రైతులు సాగు చేశారని, అయితే సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగుబడి 90 శాతం తగ్గిపోయిందన్నారు. దీని వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. శింగనమల నియోజకవర్గంలో హెచ్ఎల్‌సి కాలువ రైతులకు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్త చేయకపోవడంతో వ్యవసాయానికి సాగునీరు అందలేకపోయిందన్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో చర్చించి వైసీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాల్యం నారాయణస్వామి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వైఎల్ రామాంజినేయులు, సిపిఐ శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శచెన్నప్ప యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శ రాము, సిపిఐ గార్లదిన్నె మండల కార్యదర్శి శర్మాస్‌వలి, రైతు సంఘం కార్యదర్శి వన్నూరు వలి, నూర్‌బాషా, చౌడప్ప, చిరు, షాషావలి, సుబ్బారెడ్డి, చిన్న వన్నూర్, ఖాదర్‌బాషా, దస్తగిరి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కక్షసాధింపే చంద్రబాబు అరెస్టు

## ఎన్ని కుట్రలు పన్నినా టిడిపి విజయాన్ని ఆపలేరు - గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్; అక్టోబర్ 19 ప్రభాతవార్త** నిజాయితీకి అవినీతి భయపడుతుంది....నిజానికి అబద్ధం బెదురుతుంది.... దొరను చూచి దొంగ తలదించుకుంటాడ్ను. అనే ఈ సూక్తికి నిలువెత్తు సాక్ష్యం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంటూ మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఎద్దేవా చేశారు. నీతికి నిదర్శనం.. నిజాయితీకి ఆదర్శంగా ఉండే చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం తీవ్ర అన్యాయమని ఆయన వాపోయారు. దీన్ని జగన్ కక్షసాధింపు చర్యగానే ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు.



గురువారం ధర్మవరంలోని తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని అణగదొక్కాలని చేసిన కుట్రలో చంద్రబాబు అరెస్టు ఒక భాగమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతి లేకపోయినా ఉన్నట్లు సృష్టించి కేసులు బనాయించడం అన్యాయమన్నారు. తొలుత రూ.3వేల కోట్లు చంద్రబాబు ఖాతాలోకి వెళ్ళినట్లు వైసిపి నాయకులు చెప్పగా, చట్టాన్ని ఉల్లంఘించి ఢిల్లీ, హైదరాబాద్‌లలో సిబిసిఐడి అధికారులు విలేకర్ల సమావేశాలు ఏర్పాటు చేసి రూ.371 కోట్లు అని ఒక సారి రూ.27 కోట్లు అని మరోసారి చెబుతూ చంద్రబాబు ఖతాకు వెళ్ళినట్లు కల్పించడాన్ని ఏమనాలని ఆయన ప్రశ్నించారు. ఆ మొత్తాలు ఎవరినుండి వెళ్ళాయో చెప్పకపోవడం వారి తప్పుడు లెక్కలకు నిదర్శనమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుండి 2.40 లక్షల మంది శిక్షణ పొందారని, వారిలో 85 వేల మంది దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. గుజరాత్‌లో రూ.580 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ పనిచేయగా రాష్ట్రంలో రూ.370 కోట్లతో నిర్వహించినట్లు తెలిపారు. సిమెన్ కంపెనీ 90 శాతం భరించగా రాష్ట్రం 10 శాతం మాత్రమే భరించినట్లు తెలిపారు. లేని ఇన్నర్ రింగ్ రోడ్డు విషయంలో అవినీతి జరిగిందని తప్పుడు కేసులు బనాయించడం జగన్‌మోహన్‌రెడ్డి కుట్రకు నిదర్శనమన్నారు. ఎపి ఫైబర్ నెట్ వర్క్ ద్వారా గుజరాత్ కంటే అతి తక్కువ మొత్తానికి కనెక్షన్లు ఇచ్చిన విషయం ప్రజలకు తెలుసన్నారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలన్న లక్ష్యంతో జగన్‌మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా బాబు విజయాన్ని ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు కోసం ప్రపంచంలోని తెలుగు వారందరూ పరితపిస్తున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు చలువవల్లనే దేశ విదేశాల్లో లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబును జైల్లో పెట్టి ఎన్నికల్లో గెలవాలన్న ధ్యేయంతోనే ప్రతిపక్షాల మద్దతు ఓటర్లను తొలగిస్తున్నారని ఆయన వాపోయారు. చంద్రబాబుకు మద్దతు పెరుగుతుండడంతో సహించలేని జగన్ రాష్ట్రంలో 144 సెక్షన్‌తో పాటు 30 యాక్ట్ అమలు చేస్తున్నారన్నారు. ఈ చట్టాలు ప్రతిపక్షాలకు మత్రమే వర్తింపజేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది ప్రజా స్వామ్యమా .. పాలేగాళ్ళ రాజ్యమా.. అంటూ ఆయన ప్రశ్నించారు. పాలెగాళ్ళ రాజ్యంలో ఇంత అరాచకం ఉండదని ఆయన తెలిపారు. నిజంగా చంద్రబాబు తప్పుచేసి ఉంటే అధికారంలోకి రాగానే ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు జైలు లోపల ఉండి నిజాయతీపరునిగా నిరూపించుకోవాలని సజ్జల రామక్రిష్ణారెడ్డి అనడం సబబా అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. 30 కేసుల్లో జైలుకు వెళ్ళిన జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు తన నిజాయితీని నిరూపించుకోలేదని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులు నోరెత్తితే కేసులు బనాయించడం పరిపాటి అయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడని ఆయన ప్రశ్నించారు. జగన్ కుటుంబంతో పాటు వైసిపి ఎంఎల్ఎలు, ఆ ఎంఎల్ఎల అనుచరులు మాత్రమే అభివృద్ధి చెందినట్లు ఆయన స్పష్టం చేశారు. చిన్నాన్నను చంపిన అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయకుండా పోలీసు వ్యవస్థను తన చెప్పు చేతల్లో పెట్టుకుని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. 8 సార్లు కరెంట్ బిల్లులను పెంచి రూ.58వేల కోట్ల భారాన్ని ప్రజలపై ఉంచారని ఆయన విమర్శించారు. ఈ మొత్తంలో జగన్ బినామీ సంస్థ అయిన షిర్డీసాయి ఎలక్ట్రికల్ సంస్థ ఖాతాకు 60 శాతం పోతుందన్న విషయం ఎవరికి తెలియదని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులు పెంచలేదన్న విషయం కూడా తెలుసన్నారు. ఇప్పటికైనా చంద్రబాబును విడుదల చేసి చేసిన తప్పును ఒప్పుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

# విశాఖ బీచ్‌లో ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు గల్లంతు

## - ఒకరి మృతదేహం లభ్యం

**విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్తవిశాఖ** నగరంలోని ఆర్కే బీచ్ వద్ద విషాదం చోటుచేసుకుంది. బీచ్‌లో ఈతకు వెళ్ళిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులు గల్లంతయ్యారు. గల్లంతైన ఇద్దరిలో ఓ యువకుడి మృతదేహం లభ్యమయ్యింది. మరో యువకుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసులు సమాచారం నగరంలోని ఎన్నారై జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్దులకు దసరా సెలవులు రావడంతో గురువారం ఉదయం 8 మంది యువకులు బీచ్‌కి వెళ్ళారు. బీచ్‌లో దిగి స్నానం చేస్తుండగా సముద్రంలోని భారీగా ఎగసిపడిన అలలకు ఇద్దరు విద్యార్థులు లోనికి కొట్టుకుపోయారు. దీంట్లో కంచరపాలెం ప్రాంతానికి చెందిన దాడి హర్షవర్ధన్ (17), ఎండాడ ప్రాంతానికి చెందిన గొల్లపల్లి రాహుల్ (17)లు ఉన్నారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనలో వీరిద్దరూ లోనికి కొట్టుకుపోగా కల్లూరిరాజేష్, పప్పుల హారీష్, శశికిరణ్, నిమ్మకాయల చైతన్య, సోము సంజయ్ ప్రాణాలతో బయటపడ్డారు. సముద్రంలో కొట్టుకుపోయిన ఇద్దరిలో హర్షవర్ధన్ మృతదేహం ఒడ్డుకు కొట్కుఉ వచ్చింది.రాహుల్ జాడ కోసం పోలీసులు వెతుకులాట చేస్తున్నారు. విహారం కోసం వెళ్ళిన ఈ విద్యార్థులకు విషాదం మిగిలింది.మీ కుటుంబీకులకు ఓకాన్ని గిల్చింది. హర్షవర్ధన్ రాహుల్ కుటుంబీకులు సాగర తీరాన కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గుండెలవిసేలా రోధిస్తున్నారు. కేసు నమోదుచేసి త్రీటౌన్ ఎస్ కోరాడ రామారావు నేతృత్వంలో దర్యాప్తు జరుగుతుందన్నారు.

# విద్యార్థుల్లో వ్యూహాత్మకతలను పెంచేది చదరంగం

## - అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు లంకా రవి




**పెద్దాపురం,గ్రండేపల్లి ,అక్టోబర్ 19, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా పెదాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన సీబీఎస్ సౌత్‌జోన్ వన్ చెస్ పోటీలు ముగింపు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు రాజమండ్రి ఓఎన్జిసి జనరల్ మేనేజర్‌గా పనిచేసిన లంకా రవి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, ఈ చదరంగం ఆట వలన విద్యార్థుల్లో మేదాశక్తి , విజ్ఞాన పరిజ్ఞానం వ్యూహాత్మకత పెంపొందించ బడతాయని నేటి కాలంలో విద్యార్థులకు చెస్ పట్ల ఆశక్తి చాలా పెరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఎంతో ప్రొత్సహిస్తున్నారని ఇది చాలా శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. ఈ చెస్ పోటీలకు పర్యవేక్షణ అధికారి ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్ అసోషియేషన్ అధ్యక్షులు కెవివి శర్మ మాట్లాడుతూ గత సంవత్సరం ఈ పోటీలు తమిళనాడులో జరిగాయని ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లోని పెద్దాపురంలో ఈ పోటీలకు వేదిక కావడం చాలా సంతోషమని, ఈ పోటీలు ఇక్కడ నిర్వహించడానికి గల ఘనత శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయ ప్రకాష్‌కే దక్కుతుందని నాలుగు రాష్ట్రాల నుండి 300 పాఠశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులకు భోజన వసతి ఏర్పాట్లు చేయడం సామాన్య విషయం కాదని ఈ విషయంలో ఇక్కడకు విచ్చేసిన ప్రతీ క్రీడాకారుడు మేనేజర్లు కోచ్‌లు తల్లితండ్రులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. చెస్ పోటీల నిర్వాహకులు శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయ ప్రకాష్ మాట్లాడుతూ నేటి విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరగాలంటే ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడతాయని , ప్రతీ విద్యార్థి ప్రతీ రోజూ ఎంతో కొంత సమయం చెస్ ఆడటానికి కేటాయించాలని అప్పుడు మాత్రమే కొత్త కొత్త ఆలోచనలు రూపుదిద్దు కుంటాయని చెప్తూ ప్రముఖ క్రీడాకారిని బొడ్డ ప్రత్యూష శ్రీ ప్రకాష్ పాఠశాలలో చదువుకునే చెస్‌లో ఆ స్థాయికి రావడం చాలా గర్వంగా ఉంటుందని గోదావరి జిల్లాలు ఆతిథ్యానికి పేరని వచ్చిన వారంతా చక్కని ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసోషియేషన్ కార్యదర్శి ఎస్.భీమారావు, శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ ఎస్బీబీఎస్ మూర్తి ఈ పోటీలకు చీఫ్ రిఫరీగా వ్యవహరించిన జీవి కుమార్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తమిళనాడు రేషన్ బియ్యం పట్టివేత

## - వెయ్యి బస్తాలు స్వాధీనం: రెండు లారీలు సీజ్

**బంగారుపాళ్యం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రానికి చెందిన రేషన్ బియ్యంను అక్రమంగా కర్నాటకకు తరలిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు పట్టుబడ్డారు. రెండు లారీల్లో వెయ్యి బస్తాల బియ్యంను తరలింపుకు స్మగ్లర్లు పూనుకున్నారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఈశ్వర్‌రెడ్డికి అందిన సమాచారం మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయకుమార్‌రెడ్డి తమ సిబ్బందితో దాడిచేసి రెండు లారీలను పట్టుకుని సీజ్ చేశారు. వివరాలిలా వున్నాయి. నెల్లూరు నుండి కర్నాటక బంగారుపేటకు ఒక లారీల్లో 500 బస్తాలతో తమిళనాడు రేషన్ బియ్యం తరలింపుకు చేపట్టారు. ఈలారీని మహాసముద్రం టోల్‌గేట్ వద్ద స్వాధీనం చేసుకుని అందులో వున్న 27 టన్నుల బియ్యంను బస్తాలను రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈబియ్యం విలువ 8 లక్షలతో పాటు పట్టుబడ్డ లారీ విలువ 10 లక్షలు వుంటుందని అధికారులు అంచనా వేశారు. అలాగే నగరి నుండి కర్నాటక బంగారుపేటకు మరో లారీలో 464 బస్తాలలో 22 టన్నుల బియ్యంను తరలిస్తుండగా కె.జి.సత్రం వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈబియ్యం విలువ 6.60 లక్షలు పాటు పట్టుబడ్డ లారీ విలువ 10 లక్షలు వుంటుందన్నారు. ఈరెండు లారీల్లోని వెయ్యి బస్తాల బియ్యంను రెవెన్యూ అధకారులకు అప్పగించగా వారు చిత్తూరు ఎఫ్‌సీఐ గోడౌన్‌కు తరలించారు. బియ్యంతో పాటు లారీ డ్రైవర్‌లు వేణు, జేసురాజులను అదుపులోకి తీసుకున్నట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిజిస్టార్ తెలిపారు. ఈడాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై రామకృష్ణ నాయక్ సిబ్బంది సత్యరాజు, రామచంద్ర, జయచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

# బాబుపై ఉన్నవన్నీ సాక్ష్యాధారాలతో ఉన్న కేసులే : మంత్రి రోజా



**నగరి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** బాబుపై ఉన్నవన్నీ సాక్షాధారాలతో ఉన్న కేసులే అని మంత్రి రోజా అన్నారు. గురువారం నగరి పట్టణంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం చంద్రబాబు అరెస్టు అయిన కేసులకు సంబంధిత విచారణ 2017లోనే మొదలైందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కూడా ఆయనే అన్నారు. తీగలాగితే డొంకంతా కదిలిందన్నట్లు నాడు ఈడి లాగిన తీగకు నేడు చంద్రబాబు డొంకంతా కదిలిందన్నారు. ఇందులో ప్రస్తుత ప్రభుత్వం పాత్ర ఏముందన్నారు. తప్పించుకోవడానికి జనంలో సానుభూతికే భువనేశ్వరి, లోకేష్, టీడీపీ శ్రేణులు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారన్నారు. బాబు తప్పు చేయలేదన్న ఆధారాలు, సాక్ష్యాలు ఉంటే అధికారులను జడ్జిని సంప్రదించాలి కాని మీడియా ముందుకు వెళ్ళడం దేనికన్నారు. కోట్లకు కోట్లు పెట్టి రప్పించుకున్న లాయర్లపై నమ్మకం లేదా అని ప్రశ్నించారు. బాబుపై ఉన్నవన్నీ సాక్షాధారాలతో ఉన్న కేసులే అన్నారు. అన్నిటికీ శిక్ష పడితే ఆయన జీవితాంతం జైల్లో ఉండాల్సిందేనన్నారు. భవిష్యత్ గ్యారెంటీ అంటూ టీడీపీ నాయకులు ప్రగల్బాలు పలుకుతున్నారని చంద్రబాబు ఎప్పుడు వస్తారో గ్యారెంటీ లేదని, లోకేష్ జైలుకు వెళ్ళడు అనడానికి గ్యారెంటీ లేదని, 175 స్థానాల్లో వంద స్థానాల్లో క్యాండెట్స్‌కు గ్యారెంటీ లేదని, దీంతో ఆ పార్టీ భవిష్యత్‌కే గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. నిజాలు మాట్లాడితే టీడీపీ నాయకులు క్యారెక్టర్ అసాసియేషన్ చేస్తున్నారన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు దేశానికి వెన్నుముకలు యువకులను విలువలతో పెంచడం, మహిళలను గౌరవించడం అందులో భాగమన్నారు. వీటిని విస్మరించి టీడీపీ నాయకులు మహిళలని నీచంగా మాట్లాడడం, చిన్న పిల్లలచేత నీచ రాజకీయాలు మాట్లాడిస్తూ వాళ్ళలో విషం నింపుతూ సాంప్రదాయాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. మహిళ గురించి ఏదో తెలిసినట్లుగా మాట్లాడిపేరు ప్రతిష్టలను భ్రష్టు పట్టించే హక్కు ఎవరికి లేదన్నారు. ఇలా మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఖండించాలన్నారు. తప్పు ఎక్కడ జరిపినా ఆపాలి తప్ప దాన్ని వీడియోలు, సెల్ఫీలు తీసుకుని ప్రచారం చేయకూడదన్నారు. ఎక్కడ మహిళలన్ని గౌరవిస్తారో అక్కడ దేవతలు కొలువుంటారన్నారు. అందుకే ముఖ్యమంత్రి ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతో అమలు చేస్తూ రాజకీయంగా వారికి విలువనిస్తూ మహిళా సాధికారతకు బాటలు వేస్తున్నారన్నారు.

# రైల్వే సిబ్బందికి బోనస్ చెల్లింపులో గుంతకల్లు డివిజన్ రికార్డు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 19 ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అర్హులైన సిబ్బందికి 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను రైల్వే శాఖ 78 రోజుల ఉత్పాదకతతో కూడిన బోనస్ మంజూరు చేసింది. నిబంధనల ప్రకారం ఒక్కో కార్మికుడు రూ.17వేల 951ల బోనస్‌ను పొందనున్నట్లు రైల్వే అధికార వర్గాలు కార్మికుల ఖాతాల్లో జమా చేశాయి. దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలో బోనస్ ప్రక్రియను పూర్తి చేసిన తొలి డివిజన్‌గా గుంతకల్లు రైల్వే డివిజన్‌రికార్డు నమోదు చేసింది. డివిజన్ పరిధిలో మొత్తం 151 బిల్ యూనిట్‌లలో పనిచేస్తున్న 12,663 మందిసిబ్బందికి సంబంధించి, రూ.22క్లోల 6 లక్షల 47వేల 031 రూపాయల బోనస్‌ను గురువారం పర్సనల్, అకౌంట్స్ విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబులుతమ తమతమ కార్యాలయాల్లోనే ఉండి, స్వయంగా పర్యవేక్షిస్తు కేవలం ఆరు గంటల స్వల్పకాల వ్యవధిలో బోనస్ బిల్లులను ఆమోదించి ఇందుకు సంబంధించిన చెక్కులను కార్మికుల బ్యాంకు ఖాతాలుగల బ్యాంకులకు పంపించారు.

దీంతోదక్షిణ మధ్య రైల్వే జోన్ పరనిధిలో బోనస్ ప్రక్రియను కేవలం ఆరు గటల స్వల్ప కాల వ్యవధిలో పూర్తి చేసిన తొలి డివిజన్‌గా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోనే గుంతకల్లు రైల్వే డివిజన్ రికార్డు నెలకొల్పింది.

# శ్రీసిటీని సందర్శించిన జపాన్ వ్యాపార ప్రతినిధుల బృందం

**సత్యవేడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ఒకాసాలోని జపాన్ ఎక్స్‌టర్నల్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ మురహషి యుసుయుకి, ఒకాసా ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఇంటర్నేషనల్ బిజినేస్ కమిటీ చైర్మేన్ టొమిటామినోరు ఆధ్వర్యంలో 23మంది ప్రముఖ జపాన్ వ్యాపార ప్రతినిధుల బృందం గురువారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ ఆఫరేషన్ ప్రెసిడెంట్ సతీస్‌కామత్ వీరికి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ అత్యున్నతస్థాయి మౌళిక సదుపాయాలు, వేగవంతమైన అభివృద్ధి, శ్రీసిటీలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ బోడ్గన్‌జార్జ్ వివరించారు. జపాన్‌కు చెందిన ప్రముఖ వ్యాపార ప్రతినిధులు, జైట్రో, ఓసిసిఐ ఉన్నతాధికారులు శ్రీసిటీ పర్యటనకు రావడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శ్రీసిటీలోని వ్యాపారానుకూలత వాతావరణం, ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రభుత్వ సహకారం తప్పకుండా వీరిని విశేషంగా ఆకట్టుకుంటాయని, ఫలితంగా శ్రీసిటీలో జపాన్ పెట్టుబడులు మరింతపెరగడానికి దారితీస్తుందన్నారు. జపనీస్ భారీ పరిశ్రమలకు అవసరమైన సరఫరా గొలుసు సంస్థలు కూడా తమ పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేట్టు ప్రొత్సహించే అనువైన పర్యావరణ వ్యవస్థ శ్రీసిటీ ఉందని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం పట్ల టొమిటామినోరు సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీసిటీ వ్యాపార సామర్థ్యం, వేగవంతమైన అభివృద్ధి తమను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు.



జపాన్ వ్యాపార ప్రతినిధుల బృందంతో శ్రీసిటీ ఎండి

# రైల్వే ఎంప్యానెల్డ్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర నగదు రహిత చికిత్స పథకం మూసివేత

## - ఆదేశాలు జారీచేసిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 19 ప్రభాతవార** . రైల్వే సిబ్బందికి, ఉద్యోగ విరమణ గావించిన వారికి, మృతిచెందిన వారి వారి కుటుంబాల ఆరోగ్య రక్షణ కవచంగా ఉన్న రైల్వే ఎంప్యానెల్డ్‌ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర పరిస్థితుల్లో నగదు రహిత చికిత్స పథకం (సిటిఎస్‌ఈ)ను మూసివేస్తు రైల్వే బోర్డు ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.మల్హోత్ర ఆదేశాలు జారీ చేశారు. రైల్వే మంత్రిత్వ శాఖ పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభంలో మెట్రో నగరాల నుంచి 2016లో ప్రారంభించిన ఈ పథకాన్ని క్రమేనా దేశ వ్యాప్తంగా రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించే రైల్వే ఆసుపత్రుల రెఫరల్ లేకుండా, కేవలం ఉమ్మిద్‌కార్డు/సిటిఎస్‌ఈ కార్డుల ఆధారంగా లబ్దిదారులు తమ సమీప ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర పరిస్థితుల్లో రైల్వే ఆసుపత్రుల నుంచి ఎలాంటి రెఫరెల్ లేకుండానే రైల్వే ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో అడ్మిషన్‌తోపాటు చికిత్సలు సైతం పొందే విధానం అమలులో ఉండేది. అయితే రైల్వే బోర్డు 2021 జూన్ 16న జారీ చేసిన ఉత్తర్వులను సమీక్షించి, సుదీర్ఘంగా చర్చించి సిటిఎస్‌సీ పథకాన్ని తక్షణం ఉపసంహారించుకోనే విధానపరమైన ఈ నిర్ణయాన్ని రైల్వే బోర్డు ఆమోదించింది. దీతంఓ లబ్దిదారులకు ఎంతో ఉపయోగకరమైన ఈ విధానానికి స్వస్తి పలికింది. అలాగే సిటిఎస్‌ఈ కార్డు దారులు డిపాజిట్ చేసిన మొత్తాన్ని వాపసు ఇవ్వబడదని రైల్వే బోర్డు తమ ఆదేశాల్లో ఈ మేరకు స్పష్టంగా పేర్కొనడం గమనార్హం.



స్వాధీనం చేసుకున్న నగదును పరిశీలిస్తున్న సిపి చౌహాన్

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో తనిఖీలు ముమ్మరం

### పది రోజుల్లో రూ. 13 కోట్లు జప్తు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళి ని పాటిస్తూ ఎలాంటి అక్రమాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ రాచకొండ కమీషనరేట్ పరిధిలో ప్రతి ఒక్కరూ విధులు నిర్వ హిస్తున్నామని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. ఎన్నికల బందో బస్తు గురించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి వచ్చినప్పటి నుండి గురువారం వరకు రూ. 13 కోట్లు విలువ చేసే నగదు, బంగారం, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా చైతన్యపురి పోలీస స్టేషన్‌పరిధిలో గురువారం ఉదయం పోలీసులు తనిఖీలు చేస్తుండగా రాజేష్ అనే వ్యక్తి తన వాహనంలో రూ. 97 లక్షల నగదుతో ప్రయాణి స్తుండగా దొరికిపోయారు. ఈ నగదుకు ఎలాంటి రశీదులు లేకపో వడంతో వాటిని సీజ్‌చేసి అతన్ని అరెస్ట్ చేశామని సిపి తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అందరం అప్రమత్తంగా ఉన్నామని, రోజురోజుకు తనిఖీలు ముమ్మురం చేస్తామని సిపి పేర్కొన్నారు.

### ఎసిబికి చిక్కిన అవినీతి టౌన్‌ప్లానింగ్ తిమింగలాలు

### నిర్మాణ అనుమతికి రెండు లక్షల డిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ మజీద్‌అలీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** టౌన్‌ప్లానింగ్ విభాగంలోని అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగం లో అధికారులపై ఎన్ని ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. వలవేసిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హయాత్‌నగర్ సర్కిల్ టిపిఎస్ ఉమా, చైన్‌మాన్ లక్ష్మణులను గురు వారం సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి మాజీద్‌అలీ తెలిపిన వివరాల ప్రకారం గుర్రంగూడాకు చెందిన సుధాకర్‌రెడ్డి బిఎన్‌రెడ్డిలో ఇల్లు నిర్మించనున్నాడు. ఇంటి నిర్మాణానికి సంబంధించి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా టిపిఎస్ ఉమా, చైన్‌మ్యాన్ లక్ష్మణులు రూ.2లక్షలు డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేనని బాధితుడు సుధాకర్‌రెడ్డి చెప్పగా ఇరువురు మధ్య రూ.1.50 లక్షకు అవగాహన కుదుర్చుకున్నారు. అనుమతికి తప్పని సరిగా డబ్బులు ఇవ్వాలని వేధించడంతో సుధాకర్‌రెడ్డి ఎబిసి అధికారులను ఆశ్రయించాడు. హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో చైన్‌మ్యాన్ లక్ష్మణ్‌కు రూ.1.50లక్షల నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన టిపిఎస్ ఉమ, చైన్‌మ్యాన్ లక్ష్మణ్‌లను విచారిస్తున్నామని విచారణ అనంతరం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు.

### దసరా, దీపావళి పర్వదినాలకు

## ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

### సికిందరాబాద్, కాకినాడ, విశాఖపట్నం, కర్నూలు పట్టణాలు కవర్

**హైదరాబాద్, అక్టోబుటు 19, ప్రభాతవార్త :** దసరా, దీపావళి పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్, కాకినాడ, విశాఖపట్నం, కర్నూలు పట్టణాలను కవర్ చేస్తూ ఈ రైళ్లు నడవనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. సికింద్రాబాద్ సంత్రగాచి మధ్య ఈనెల 20న ఉదయం 8.40కి బయలుదేరి ఆ తరువాతి రోజు గమ్యస్థానాన్ని చేరుకుంటుంది. ఇక 21న మధ్యాహ్నం సంత్రగాచి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.20కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. నాందేడ్ నుంచి కాకినాడ వెళ్లే రైలు ఈనెల 21న 15.25 గంటలకు బయలుదేరి తరువాతి రోజు 7 30కు కాకినాడ చేరుకుంటుంది.

ఇక తిరుగు ప్రయాణంలో ఈనెల 22న 21.00 గంటలకు కాకినాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు 13.50కి నాదేడ్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ నర్సాపూర్ మధ్య నడిచే రైలు సికింద్రాబాద్ నుంచి 22.05 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 7.10 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. విశాఖ కర్నూలు సిటీ మధ్య నడిచే రైలు విశాఖ నుంచి 17 35కు బయలుదేరి మరుసటి రోజు 13 25కు కర్నూలు చేరుకుంటుంది. ఈ రైలు అక్టోబర్ 24, 31, నవంబర్ 7,14 తేదీల్లో ప్రయాణిస్తుంది.

కర్నూలు సిటీ విశాఖపట్నం మధ్య నడిచే రైలు కర్నూలు నుంచి 15.30కి బయలుదేరి మరుసరి రోజు 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు అక్టోబర్ 25తో పాటు నవంబర్ నెలలో 1,8,15 తేదీల్లో నడుస్తుంది.

## ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు ఎప్పుడో?

**ఇంకా ఖరారుకాని విధివిధానాలు**

**అయోమయంలో ఆర్టీసి ఉద్యోగులు**

**ఎన్నికల కోడ్ ముగిశాకే**

**స్పష్టత వస్తుందంటున్న అధికారులు**

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ విలీనం ప్రక్రియ పూర్తయినప్పటికీ ట్రెజరీ నుంచి వేతనాలు ఎప్పుడు అందుతాయి అనే విషయంపై ఉద్యోగులు అయోమయంలో ఉన్నారు. మిగతా ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందుకుంటామని ఆశించిన ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికల షెడ్యూల్ రూపంలో తీవ్ర ప్రతిబంధకం కలిగింది. దీనికి సంబంధించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు గవర్నర్ తమిళిసై కొన్ని సందేహాలను నివృత్తి చేసుకుని సంతకం చేశారు. దీంతో ఆ బిల్లును చట్టరూపంగా అమలులోకి తీసుకొస్తూ గత నెల 15న గెజిట్ నోటిఫికేషన్‌ను న్యాయ శాఖ కార్యదర్శి జారీ చేశారు. దీంతో 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారినట్లయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ప్రభుత్వం ఖజానా ద్వారా కార్మికులకు వేతనాలు ఇచ్చే ప్రక్రియను సైతం పూర్తి చేస్తుందని కార్మిక సంఘాల నేతలు భావించారు. అయితే, విలీన విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది. ప్రభుత్వం కమిటీని వేసిన పక్షంలో ఆ కమిటీ ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో ఏయే కేడర్‌లతో సమంగా ఉండాలి ? వారి పే స్కేల్ ఎలా ఉండాలి ? పదవీ విరమణ వయసు, పింఛన్ విధానం, ప్రస్తుతం ఆర్టీసీలో కొనసాగుతున్న బెన్‌ఫిట్స్ ఉండాలా ? వద్దా ? వంటి అనేక అంశాలపై స్పష్టత ఇస్తూ ప్రభుత్వానికి సిఫారసులు అందించాల్సి ఉంది. అయితే, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపిన తరువాత కూడా విధి విధానాల అమలుకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటులో చేసిన జాప్యం కారణంగా ఉపయోగాలు, అందడం లేదని కార్మిక సంఘాల నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గెజిట్ నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ గత రెండు నెలలుగా ఆర్టీసీ కార్మికులు కార్పొరేషన్ నుంచే వేతనాలు తీసుకుంటున్నారు. ట్రెజరీ నుంచి వేతనాలు ఎప్పటి నుంచి చెల్లించాలో స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉన్నందున అప్పటి వరకు ఆర్టీసీ నుంచే యధావిధిగా జీతాలు చెల్లించాల్సి ఉంటుందని టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వు జారీ అయితే, ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు ఎప్పుడు అందుతాయి అనే అంశంపై స్పష్టత వచ్చేదని చెబుతున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ఎంత చెల్లిస్తుందో, ప్రభుత్వం కూడా అంతే చెల్లిస్తుందనీ, విధివిధానాలు ఖరారు అయ్యాకే అసలు జీతాలపై స్పష్టత వస్తుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ప్రసుతం రాష్ట్రంలో కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రక్రియ పూర్తయితేనే మళ్లీ ఈ అంశానికి సంబంధించిన పనులు వేగవంతం అవుతాయని స్పష్టం చేశారు.

## తగ్గిన షిర్డీ యాత్ర ధర.. 25వ తేదీ నుంచి అందుబాటులోకి

### కొత్త ప్యాకేజీ ప్రకటించిన ద మ రైల్వే

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** పర్యాటక ప్రదేశాలకు కొత్త ప్యాకేజీలను ప్రకటించడం ద్వారా అదనపు ఆదాయంపై ద.మ.రైల్వే దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి షిర్డీతోపాటు శనిసింగనాపూర్‌కు కొత్త టూర్ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీ ఈనెల 25 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. సాయి సన్నిధి ఎక్స్ హైదరాబాద్ పేరుతో అందుబాటులో ఉండే ఈ టూర్ ప్యాకేజీ 2 రాత్రులు, 3 రోజులు ఉంటుంది. ప్రతీ బుధవారం ఈ ప్యాకేజీని అమలు చేస్తున్నారు. సికిందరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి సాయంత్రం 6.50కి బయల్దేరి రాత్రంగా ప్రయాణం ఉంటుంది. రెండోరోజు నాగర్‌సోల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుని అక్కడి నుంచి షిర్డీకి వెళతారు. అక్కడ సాయినాథుని దర్శనం చేసుకున్న అనంతరం శనిసింగనాపూర్‌కు అక్కడి నుంచి నాగర్‌సోల్ రైల్వే స్టేషన్‌కు బయల్దేరుతారు. మూడోరోజు ఉదయం 8.50కి సికిందరాబాద్‌కు చేరుకోవడంతో టూర్ ప్యాకేజీ ముగుస్తుంది. కాగా, హైదరాబాద్ షిర్డీ టూర్ ప్యాకేజీ ధరలు చూస్తే సింగిల్ షేరింగ్‌కు రూ.13,100 ఉండగా, డబుల్ షేరింగ్‌కు రూ.8,020గా ఉంది. అలాగే, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.6,390గా నిర్ణయించారు. కంపార్ట్ క్లాస్ కోచ్‌లో ఈ ధరలు ఉంటాయి. చిన్నారులకు వేర్వేరు ధరలు ఉన్నాయి. ఇక స్టాండర్డ్‌క్లాస్‌లో చూస్తే సింగిల్ షేరింగ్‌కు రూ.11,410, డబుల్ షేరింగ్‌కు రూ.6,330గా నిర్ణయించారు. గత నెలలో ఈ టూర్ ప్యాకేజీ ధరలు ఎక్కువగా ఉండగా, తగ్గించిన ధరలను ఈనెల 25 నుంచి అమలు చేయనున్నట్లు ఐఆర్‌సిటిసి ప్రకటించింది.

### ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా

## లెక్కకు మించిన నగదు ఖాతాల సమాచారమివ్వాలి

**● బ్యాంకు మేనేజర్ల సమావేశంలో ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్**

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులలో అనుమానిత నగదు, లావాదేవీలు లెక్కలు మించిన నగదు అకౌంట్‌ల సమాచారాన్ని ఎన్నికల నోడల్ ఆఫీసర్ అకౌంటింగ్‌కు రోజువారీగా రిపోర్టు ద్వారా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో పన్వర్‌హాల్‌లో హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బ్యాంకులలో జరిగే డిజిటల్ లావాదేవీలలో అనుమానిత, లెక్కకు మించిన నగదు అకౌంట్‌లపై నిఘా ఉంచి వాటి సమాచారాన్నిన ప్రతి రోజు ఉదయం 10గంటలలోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. యుపిఐల ద్వారా ఎక్కువ అకౌంట్‌లకు నగదు ట్రాన్స్ ఫర్ అయ్యే అకౌంట్‌లకు సంబంధించిన సమాచారాన్ని అందించాలన్నారు. ఏటిఎంలలో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలకు ఆయా బ్యాంకులు తప్పనిసరిగా జిపిఎస్‌ను ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు అధికారులు తరలిస్తున్న నగదుకు తప్పనిసరిగా డాక్యుమెంట్లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నగదుకు సంబందించిన రిసిప్టులను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

డిప్యూటీ డిఈఒ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పట్టుబడుతున్న నగదును పరిశీలించి ఎటువంటి సమస్య లేనప్పుడు వాటిని వేగవంతంగా రిలీజ్ చేస్తున్నామన్నారు. అభ్యర్థుల తుది జాబితా నవంబరు 13వ తేది నుంచి 30వ తేది వరకు పోటీలో పాల్గొనే రాజకీయ పార్టీల అభ్యర్థుల అకౌంట్ నెంబర్లను సంబంధింత బ్యాంకులను అందించడం ద్వారా వారి లావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అభ్యర్థి, అభ్యర్థి సంబంధీకుల అకౌంట్‌ల నగదును లావాదేవీలను అందించాలన్నారు. పొలిటికల్ పార్టీలు ఒక లక్షకు మించి నగదు లావాదేవీలపై సమాచారం అందించాలన్నారు.

అన్ని బ్యాంకులు, అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు డిపాజిట్ అయిన అకౌంట్‌లు, రాజకీయ పార్టీల అకౌంట్‌లపై సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి శరత్ చంద్ర, ఎలక్షన్ అదనపు కమిషనర్ శంకరయ్య, ఐటి అధికారులు మనీష, ఆర్‌బిఐ మనేజరు, హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

**రూ.7,91,720 నగదు సీజ్**

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా గురువారం రూ.7,91,720 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ద్వారా ఇప్పటి వరకు రూ.1,07,99,970 నగదును సీజ్ చేయగా, పోలీసు అథారిటీ ద్వారా రూ.11,58,40,600 సీజ్ చేయగా ఇప్పటి వరకు రూ.35,28,48,715 సీజ్ చేసినట్లు తెలిపారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలను డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం డీజీపీ కార్యాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకల్లో డీజీపీ అంజనీ కుమార్, అడిషనల్ డీజీ సౌమ్యా మిశ్రా, అభిలాష బిస్ట్, సంజయ్ కుమార్ జైన్, రమేశ్ రెడ్డి, ముఖ్య పాలనాధికారి నవాణీతతో సహ పలువురు పోలీస్ ఉన్నతాధి కారులు హాజర య్యారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో పోలీస్ మహిళా అధికారులతో సహా అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఒక చోట ఉంచి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ బతుకమ్మ వేడుకలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా అధికారులు బతుకమ్మపై రాసిన కవితలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇటీవల కాలంలో వెలుగులోకి వచ్చిన మున్సిపల్ కార్మికురాలు నారాయణమ్మ తన పాటలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో మహిళలను శక్తి స్వరూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనలో ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులంతా కలసి పేర్చిన రంగురంగుల బతుకమ్మల ఎదుట పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు.

## 65 టికెట్లు రూ.650 కోట్లకు విక్రయించారు!

### రేవంత్‌రెడ్డిపై ఇడికి కురువ విజయ్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 65 కాంగ్రెస్ టికెట్లు రూ.650కోట్లకు విక్రయించుకున్నారని గద్వాల కాంగ్రెస్ నాయకులు కురువ విజయ్‌కుమార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. టికెట్ల కేటాయింపులో మనీల్యాండరింగ్ జరిగిందని ఫిర్యాదులో విజయ్ పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారితో రాత్రికి రాత్రి బేరం కుదుర్చుకొని పార్టీ టికెట్లు కేటాయించారని ఆయన ఆరోపించారు. వెంటనే విచారణ జరుపాలని హైదరాబాద్‌లోని ఇడి జాయింట్ డైరెక్టర్‌కు సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేశారు. గద్వాలకు చెందిన కురవ విజయ్‌కుమార్ బహుదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన ఖాలిమ్‌బాబాలతోపాటు కాంగ్రెస్ బహిష్కృత నేతలు కూడా రేవంత్‌పై ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## ఉద్యోగాల ఖాళీలు, భర్తీ అంశాల్ని పార్టీల మేనిఫెస్టోల్లో చేర్చాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఇటీవల బిఆర్ఎస్‌తోపాటు వివిధ పార్టీలు ప్రకటించిన తమ మేనిఫెస్టోల్లో ఉద్యోగాల ఖాళీలు, భర్తీల ప్రస్తావన లేదని దీన్ని వెంటనే సరిచేసి ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ ఏ పార్టీలు నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ అంశం విస్మరిస్తుందో ఆ పార్టీని చిత్తుగా ఓడిస్తామన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో వారికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, పార్టీలకు ఉందన్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా భువనగిరి సాయిబాబాను నియమిస్తూ ఆర్.కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు.

## రైతుల ఆదాయం పెంపునకు కృతనిశ్చయంతో మోడీ సర్కారు

**● బిజెపి ఎంపి డా.లక్ష్మణ్**

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో రబీ పంటకు కనీస మద్దతు ధర పెంపును బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు, ఎంపి డా.లక్ష్మణ్ స్వాగతించారు. రైతులకు దీపావళి కానుకగా అభివర్ణించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గోధుమల ఎంఎస్‌పిని క్వింటాలుకు రూ.150 నుంచి రూ.2275కు పెంచడం ఇప్పటి వరకు అత్యధికంగా ఉందన్నారు. దీంతో పాటు వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సు ఆధారంగా మోడి ప్రభుత్వం వరి, ఆవాలకు రూ.200, కుసుమ రూ.150, బార్లీ రూ.115, కంది రూ.105, కందులు రూ.105లు పెంచిందన్నారు. పండగ సీజన్‌కు క్వింటాల్‌కు రూ.425 పెరిగిందన్నారు. రైతుల ఇళ్లలో ఆనందం నింపేందుకు కృషి చేశారన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు మోడి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఆహార భద్రత పెంచేందుకు, దిగుములపై ఆధారపడకుండా ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెచేందుకు రైతులను ప్రోత్సాహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల ఫలితంగానే గత ఎనిమిది సంవత్సరాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 31శాతం పెరిగిందన్నారు. కేంద్ర ఉద్యోగుల, పెన్షనర్ల కరువు భత్యాన్ని నాలుగుశాతం పెంచడాన్ని సైతం లక్ష్మణ్ స్వాగతించారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయంతో దాదాపు కోటి పదిహేడు లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు లబ్ధిపొందుతున్నారన్నారు. పండగల సీజన్‌లో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లవిరిస్తుందన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదాన్ని పాటిస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి మోడీ ప్రభుత్వం శ్రేయోభిలాషి అన్నారు. రైల్వే ఉద్యోగులకు 78 రోజుల జీతంలో సమానంగా బోనస్ ఇవ్వాలని మోడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మోడికి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్ల కోసం మంత్రి కెటిఆర్ దిగజారుడు వ్యాఖ్యలు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఓట్ల కోసం మంత్రి కెటిఆర్ చేస్తున్న వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. నాడు పేపర్లు లీకై నిరుద్యోగులు రోడెక్కి ధర్నాలు చేస్తున్నప్పుడు, టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పనిచేస్తుందని చెప్పడం దారణం అన్నారు. ఇప్పుడు టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన అంటున్నారంటే చిన్న దొర తప్పు ఒప్పుకున్నట్లే కదా అన్నారు. ఉద్యోగాలు ఇవ్వండని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పలకలేదు కానీ, ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ఇస్తామని బొంతున్నారన్నారు. బోర్డు పారదర్శకంగా నడుస్తుందని ప్రకటించిన మీరే, పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగలేదని మీరే అంటున్నారు. ఇప్పుడు తప్పు జరిగిందని సర్వీస్ కమిషన్ ప్రక్షాళన అంటున్నది మీరే అన్నారు. ఇన్ని డ్రామాలన్ని ఎందుకు దొర? ఓట్ల కోసమే కదా అన్నారు. ఇన్ని రోజులు టిస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలు నిజం అన్నారు. మీరే పరీక్ష పేపర్లు అమ్ముకున్నారన్నది వాస్తవం అన్నారు. ఏళ్ల తరబడి నిరుద్యోగ జీవితాలో చెలగామాటి, ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ కురిపిస్తున్నారన్నారు.

## బంగ్లాను చిత్తుచేసిన భారత్.. 7వికేట్ల తేడాతో ఘనవిజయం

## సిక్స్‌తో సెంచరీ,మ్యాచ్ ముగించిన విరాట్ కోహ్లీ

**పూణే:** ఆఫ్గానిస్థాన్ ,నెదర్లాండ్స్‌లు అగ్రశ్రేణి జట్లకు షాకులివ్వడంతో భారత్ -బంగ్లాదేశ్ మ్యాచ్‌లో కూడా అలాంటి ఫలితమేమైనా పునరావృతమవుతుందేమోనని భావించిన క్రికెట్ విశ్లేషకుల అంచనాలు తలకిందులయ్యాయి. సంచనాలను పక్కనపెడితే బంగ్లా పులులు రోహిత్ సేనకు కనీస పోటీని కూడా ఇవ్వలేకపోయారు. లక్ష్యఛేధనలో మొనగాడు విరాట్ కోహ్లీకి తోడు శుభ్మన్‌గిల్, రోహిత్‌శర్మ, కెఎల్ రాహుల్ వీరవిహారంతో 41.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 7వికెట్ల తేడాతో విజయంసాధించింది. విరాట్ (93బంతుల్లో 103 నాటౌట్, 6ఫోర్లు, 4సిక్సర్లు )మెరుపు సెంచరీకి తోడు శుభ్‌మన్ గిల్ (55బంతుల్లో 53; 5ఫోర్లు, 2సిక్సరున్న ) రోహిత్ శర్మ (40బంతుల్లో 48, 7ఫోర్లు, 2సిక్సర్లు ), ఆఖర్లో కెఎల్ రాహుల్ (34బంతుల్లో 34నాటౌట్ ,3ఫోర్లు ,1సిక్సర్)తో రాణించడంతో భారత్ ఈజీ విక్టరీ కొట్టింది. 257 రన్‌ల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభ్‌మన్ గిల్‌లు తొలివికెట్‌కు 12.4ఓవర్లలో 88పరుగులు జోడించారు. ఈఇరువురూ కలిసి తొలి పవర్ ప్లేలోనే భారత్‌ను విజయం దిశగా నడిపించాడు. రోహిత్ తృటిలో అర్థ సెంచరీ కోల్పోయినా 52బంతుల్లో గిల్‌హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. వన్డే ప్రపంచకప్‌లో గిల్‌కు ఇదే తొలి అర్థ సెంచరీ కావడం విశేషం. రోహిత్ నిష్క్రమణ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీకూడా అదే దూకుడును కొనసాగించాడు. ఆడిన తొలి మూడుబంతుల్లోనే ఫోర్, సిక్స్ బాది తన ఉద్దేశాన్ని చాటాడు. అయితే అయ్యర్ నిష్క్రమించినా కెఎల్ రాహుల్‌తో కలిసి కోహ్లీ విజయం దిశగా నిడిపించాడు. చివర్లో భారత్ విజయం కంటే కోహ్లీ సెంచరీ చేస్తాడా ?లేదా ? అన్న ఆందోళన భారత్ అభిమానులను వేధించింది. కెల్‌రాహుల్ మ్యాచ్‌ను ముగించేందుకు దాటిగా ఆడటంతో ఆందోళన మరింత ఎక్కువైంది. కానీ ఒక్కోపరుగు కూడబెడుతూ 90లోకి వచ్చిన కోహ్లి ..నసుమ్ వేసిన 42ఓవర్ మూడోమంతికి సిక్సర్‌బాది సెంచరీ చేయడమేకాకుండా భారత్‌కు విజయాన్ని అందించాడు. కాగా వన్డే ప్రపంచకప్‌లో భారత్‌కు ఇది నాలుగో విక్టరీ కాగా బంగ్లాదేశ్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో మూడో ఓటమి.



**టాస్‌గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్...**

తొలుత టాస్‌గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 257 పరుగులు చేసింది. షకిబుల్‌హసన్ గైర్హాజరీలో బంగ్లాదేశ్‌కు నజ్ముల్ హోసెన్‌శాంతో సారధిగా వ్యవహరించాడు. తొలి ఐదు ఓవర్లు ఓపెనర్లు తాంజిద్, లిటన్‌దాస్‌లు పరుగులు చేయడానికి తంటాలు పడ్డా ఆతర్వాత జూలు విదిల్చారు. 41బంతుల్లో అర్థసెంచరీ చేసుకున్న తాంజిద్..కుల్‌దీప్ వేసి 14.4వ ఓవర్లో ఎల్బీగా నిష్క్రమించాడు. దీంతో 93 పరుగులకు తొలివికెట్ భాగస్వామ్యానికి తెరపిడింది. కెప్టెన్ శాంతో (8)ను జడెజా పెవిలియన్‌కు పంపగా క్రీజ్‌లో ప్రమాదకరంగా మారే హెహిదిహసన్ మిరాజ్‌ను సిరాజ్ తన సెకండ్ స్పెల్‌లో తొలిబంతికే ఔట్ చేశాడు. లిటన్‌దాస్‌ను కూడా జడ్డూ పెవలియన్‌కు పంపడంతో బంగ్లా ఆత్మరక్షణలోపడింది. తౌహిద్ హృదక్ (16)తో కలిసి ఐదో వికెట్‌కు 42పరుగులు జోడించిన ముష్పీకర్ బంగ్లా ఇన్నింగ్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. కానీ శార్దూల్ ఠాకూర్ వేసిన 37వ ఓవర్‌లో రెండో బంతికి తౌహిద్ ..గిల్ చేతికి చిక్కాడు. ముష్పీకర్ కూడా బుమ్రా బౌలింగ్‌లో జడ్డూకు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఆఖర్లో మహ్మదుల్లా ధాటిగా ఆడి బంగ్లాకు గౌరవ ప్రథమైన స్కోర్‌ను అందించాడు. మిడిల్ ఓవర్స్‌లో లైన్‌అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ వేసి భారత బౌలర్లు ..చివర్లో చేతులు ఎత్తేయడంతో బంగ్లా 257రన్స్‌ను భారత్ ముందు నిలిపింది. టీంఇండియా బౌలర్లలో బుమ్రా, సిరాజ్ జడేజా రెండు వికెట్లు పడగొట్టారు. కుల్‌దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్‌లు తలా వికెట్ తీశారు.



## వరుణ్‌తేజ్ 'ఆపరేషన్ వాలెంటైన్' షూటింగ్ కంప్లీట్

# డిసెంబర్ 8న వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు సన్నాహాలు

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తెలుగు, హిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'..తో హిందీలో అరంగేట్రం చేస్తున్నారు. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌గా కన్పించనున్నారు. ఈచిత్రం షూటింగ్ పూర్తయింది.. ఈచిత్రం షూటింగ్ పూర్తి అని రాసి ఉన్న పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్‌లో టీం మొత్తం ఆనందంగా కన్పించింది.. మానుషి చిల్లర్ ఈచిత్రంతో తెలుగులో అరంగేట్రం చేస్తున్నారు. ఇందులో ఆమె రాడార్ ఆఫీసర్ పాత్రలో కన్పించనున్నారు. దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన ఈచిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో తెరకెక్కించారు. ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన నవదీప్‌ను కూడ పోస్టర్‌ను చూడవచ్చు. ఈచిత్రం డిసెంబర్ 8న తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. భారతదేశం ఎన్నడూ చూడని అతిపెద్ద వైమానిక దాడుల్లో మన వైమానిక దళం హీరోలు, వారు ఎదుర్కొన్న సవాళ్లను చూపించే ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగతున్నాయి. ఈ విజువల్ వండర్‌ను భారీ కాన్వాయ్‌పై రూపొందిస్తున్నారు. ప్రతాప్ సింగ్ హడా ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శక్తి ప్రతాప్‌సింగ్ హడా, అమీర్‌ఖాన్, సిద్ధార్థ్ రాజ్‌కమార్ రైటర్లుగా పనిచేస్తున్నారు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ నుంచి సందీప్ ముద్దా నిర్మించారు.. నందకుమారి అబ్బినేని, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



న్యూ ఫొటో షూట్ నభానటేష్

# 'హ్యాపీ ఎండింగ్' లిరికల్ సాంగ్



టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్న యష్ పూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వ రావ్‌హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలిం స్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. యోగేష్‌కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహిస్తున్నారు..గురువారం ఓరి పిల్లగాడ.. లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఓరిపిల్ల గాడ ఓరకంట చూసి పోరా... అంటూ ఈపాట సాగింది..త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అజయ్ ఘోష్,విష్ణు, ఝాన్సీ, అనితచౌదరి, హర్షరోషన్, జియశర్మ, వంశీ నెక్కంటి, కెఎంఎం మణి, కమల్ తుము, శ్వేత నటిస్తున్నారు.



# విజయ్ దేవరకొండ మూవీ టైటిల్ 'ఫ్యామిలీ స్టార్'

స్టార్ హీరో విజయ్ దేవరకొండ కొత్త సినిమాకు ఫ్యామిలీ స్టార్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈసినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు , శిరీష్ నిర్మిస్తున్నారు. దర్శకుడు పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీస్టార్ ఎస్వీసీ సంస్థలో నిర్మితమవుతునన 54వ సినిమా . ఈచిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. గురువారం టీజర్‌ను విడుద లచేశారు. ఇంట్లో పనులు చేసేఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవరకొండ కన్పించారు. ఈ టీజర్‌తో ఈసినిమా కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. సంక్రాంతికి గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోది.. త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ చేయనున్నారు.

# తెలుగు ఫిలిం అండ్ టివి డ్యాన్సర్స్, డ్యాన్స డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

తెలుగు ఫిలిం అండ్ టివి డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ఎన్నికయ్యారు. తెలుగులో ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్‌కు ఆయన కొరియోగ్రఫీ అందించారు. కన్నడలో సుదీప్ రారా రక్కమ్మ , హిందీలో సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీకీ జాన్‌లోమూడు పాటలకు కొరియోగ్రఫీ అందించారు.. పాన్‌ఇండియా స్థాయిలో క్రేజ్‌ను సొంతం చేసుకున్న జానీ మాస్టర్ ప్రమాణ స్వీకారానికి తమిల, కన్నడ, మలయాళ భాషల నుంచి డ్యాన్స్ డైరెక్టర్లు హాజరయ్యారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు , ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ కెఎల్ దామోదరప్రసాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈసందర భ్ంగా దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, పాత బాడీ కావొచ్చు, కొత్త బాడీ కావొచ్చు.. ఎవరైనా సరే యూనియన్ సభ్యుల మంచి



కోసం పనిచేయాలన్నారు. గతం గత: ఏంచేస్తే మంచిదో ఆలోచించాలన్నారు. నిర్మాతల మండలి అధ్యక్ష డిగా, వాణిజ్యమండలి కార్యదర్శిగా నా మద్దతు డ్యాన్సర్స్ యూనియన్‌కు, సభ్యులకు ఎల్లపుడూ ఉంటుందన్నారు.. ముక్కురాజు గారి కుటుంబ సభ్యులను పాతవాళ్లను తీసుకురావటం నాకు సంతోషంగా అన్పించిందన్నారు. అందరూ కలిసి ఉండాలని, పనిచేసుకోవాలన్నారు. జానీ మాస్టర్ మాట్లాడుతూ, ఈ రోజు మాకు ఇంత పేరు వచ్చిదంటే ముక్కురాజు మాస్టర్ దయ వల్లే అన్నారు. మేం పిలవగానే ఆయన వంశం నుంచి ఒకరు వచ్చారన్నారు. అందుకు ధన్యవాదాలన్నారు. మా యూనియన్ తరపున ఆయన వాసురాలికి చిరుకానుకగా రూ.లక్షలు అందజేస్తున్నామని తెలిపారు.. ఇవాళ యూనియన్ ఇంతస్థాయంలో ఉందంటే ఆయనే కారణమన్నారు. కార్యక్రమంలో మద్రాస్ డ్యాన్స్ యూనియన్ ప్రెసిడెంట్ దినేష్ మాస్టర్ మాట్లాడుతూ, జానీ ఇకపై వనక్కి తిరిగి చూడొ ద్దు... ముందు చూపుతో డ్యాన్స్ యూనియన్ సభ్యుల మంచి కోసం ఏం చేయాలని ఆలోచించు అన్నారు.మీతోపాటు సీనియర్లను కూడ తీసుకెళ్లాలని నా రిక్వెస్ట్ అని అన్నారు. బెంగళూరు నుంచి వచ్చిన డ్యాన్స్ డైరెక్టర్లు తదితరులు మాట్లాడారు.

# 'రౌద్ర రూపాయ నమ:' నుంచి వీడియో సాంగ్

బాహుబలి ప్రభాకర్ ప్రధాన పాత్రలో రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రావుల రమేష్ నిర్మిస్తున్న చిత్రం రౌద్ర రూపాయ నమ:' ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రం నుంచి సెకండ్ లిరికల్ వీడియో సాంగ్‌ను ప్రముఖ నటుడు సాయికుమా ర్ విడుదల చేశారు. తళుకు తళుకుమను తారా.. కులుకులొలుకు సితారా... అంటూ సాగే ఈ పాటను సురేష్ గంతుల రచించగా, జాన్ భూషణ్ స్వరపరించారు.. సాయికుమార్ మాట్లాడుతూ, ఈచిత్రం టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. ఈచిత్రంలోని రెండు పాటలను చూశానని, ఒక డ్యూయెట్, మరొకటి ఐటమ్ సాంగ్ రెండూ చాలా బాగా తీశారన్నారు. బాహుబలి ప్రభాకర్ అద్భుతమైన పా త్రలో నటించిన ఈచిత్రం సక్సెస్ సాధించి పని చేసిన ప్రతిఒక్కరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ, సాయికుమార్ గారిచేతుల మీదుగా సాంగ్ విడుదల చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే విడుదలైన పాటకు మంచి స్పందన వస్తోందన్నారు. ఈసాంగ్‌ను కూడ పెద్ద హిట్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నటుడు రఘు, మోహన సిద్ధి, దర్శకుడు పాలిక్, రైటర్ తోటపల్లి సాయినాథ్ తదితరులు మాట్లాడారు..






# మమ్ముటి ప్రధాన పాత్రలో 'భ్రమయుగం' షూటింగ్ కంప్లీట్

తమ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న ' భ్రమయుగం' చిత్రీకరణ విజయవంతంగా పూర్తయిన విషయాన్ని నైట్ షిఫ్ట్ స్టూడియోస్ ఎంతో సంతోషంగా పంచుకుంది.. ఈ చిత్రం ఆగస్టు నుంచిఒట్టపాలెం, కొచ్చి, అతిరా పల్లి మొదలైన ప్రాంతాల్లో భారీస్థాయిలో చిత్రీకరణ జరుపుకుంది.. ఏకకాలంలో మలయాళం, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో 2024 ప్రారంభంలో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడు దల చేయాలనే



లక్ష్యంతో యూనిట్ ఇపుడు నిర్మాణానంతర కార్యక్రమాల్లో పూర్తిగా నిమగ్నమైంది.. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ త్వరోలనే ఈచిత్రానికి సంబం దించిన ప్రచార కార్యక్రమాలను ప్రారంభించనుంది.. భారీ అంచనాలు నెలకొన ఈచిత్రం నుంచి ఇటీవల విడుదలైన మమ్ముట్టి పోస్టర్ కు స్పందన వచ్చింది.. ఈచిత్రం కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో రూపొందుతోంది..

# విడుదలకు సిద్ధమైన 'అధర్వ'

సస్పెన్స్, క్రైమ్ జానర్లకు ఎపుడూ ఆదరణ ఉంటుంది. అయతే ఆ జానర్‌తో యూత్‌కు నచ్చేలా రొమాంటిక్, లవ్ ట్రాక్‌ను జోడించి అన్ని రకాల ఎమోషన్స్‌తో తెరకెక్కించిన చిత్రం అథర్వ.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది.. ఈసినిమాలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీకి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్స్‌గా వ్యవహరిస్తున్నారు. అథర్వ చిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన టీజర్, సాంగ్స్, పోస్టర్లు ఇలా అన్నీ కూడ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి.. అథర్వ సినిమాలో క్లూస్ టీం విశిష్టతను, ప్రాముఖ్య తను చూపించేలా గ్రిప్పింగ్ కథనంతో అందరినీ ఆశ్చర్యపర్చబోతున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి.. ప్రస్తుతం ఈసినిమా సెన్సా ర్‌కు వెళ్లింది.. అధ్వర్య అవుట్‌పుట్ పట్ల



దర్శక, నిర్మాతలు ఎంతో సంతృప్తిగా ఉన్నారు. తప్పకుం డా విజయం సాధిస్తుందనే నమ్మకంతో యూనిట్ ఉంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

# పనిని పూజిస్తే దేవుడ్ని పూజించటమే..

ప్రియమణి, సంజయ్ సూరి మెయిన్ లీడ్‌గా సర్వం శక్తిమయం. అనే వెబ్ సిరీస్‌ను ప్రదీప్ మద్దాలి తెరకెక్కించారు. ఈవెబ్‌సిరీస్‌కు బివిఎస్ రవి కథను అందించారు. అంకిత్, వినయ్ చద్దా, కౌముదికే నేమని ఈ వెబ్‌సిరీస్‌ను సంయుక్తంగా నిర్మించారు. ఆహాలో ఇది ఈ నెల 20 నుంచి స్ట్రీమింగ్ కానుంది.. అష్టాదశా పీఠాల గురించి తిరుగుతుంది.. ఓ శ్రీమంతుడు తన



సమస్యల పరిషాకరం కోసం కుటుంబంతో దక్షిణ భారతదేశంలోని శక్తిపీఠాలను దర్శించుకునే క్రమంలో ఏర్పడిన పరిస్థితులు, దేవుడి మీద కలిగిన నమ్మకం, అతనిలో వచ్చిన మార్పుల చుట్టూ కథనం తిరుగు తుంది.. ఈ వెబ్‌సిరీస్‌లో మొత్తం పది ఎపిసోడ్లు ఉంటాయి.. ఇక ఈ దసరా శరన్నవరాత్రలు ఉత్స వాల్లో అమ్మవారి దర్శనం జరగుతుంది.. మరోవైపు ఓటిటిలో ఇలా అష్టాదశ శక్తి పీఠాల మహత్యం చెప్పేలా వెబ్‌సిరీస్ రానుంది.. దీనికి సంబంధించి తాజాగా హైదరాబాద్‌లో మీడియాతో యూనిట్ మాట్లాడింది. బివిఎస్ రవి మాట్లాడుతూ, కోన వెంకట్‌గారు, కళ్యాణ్‌కృష్ణ, ఐఎస్ ఆఫీసర్ జయేష్ రంజన్‌గారు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిగారు అందించిన సపోర్ట్‌అంతా ఇంతా కాదన్నారు. వారివల్లే మేం 18 శక్తిపీఠాల గర్భగుడిలో మేం షూటింగ్ చేసుకునే అవకాశం కల్గిందన్నారు. అందుకు వారికి ధన్యవాదాలు అని చెప్పారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రదీప్ మద్దాళి,తనికెళ్ళ భరణి, హరీష్ శంకర్, సుబ్బరాజు, నిర్మాత కౌముది కె.నామాని,నిర్మాత విజయ్ చాడ, హేమంత్ మధుకర్, సిరాశ్రీ తదితరులు మాట్లాడారు.

# కళాహి మీడియా తొలి చిత్రం

ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషి రవి జంటగా నటిస్తున్న పిండం చిత్రాన్ని తొలిసారి దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న సాయికిరణ్ దైదా దర్శకత్వం వహించారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మాణా నంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది.. గురువారం ఈచిత్రానికి సంబంధించిన టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను హీరో శ్రీవిష్ణు ఆవిష్కరించి విజయాన్ని ఆశిస్తూ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పిండం అనేది కంప్లీట్ హారర్ చిత్రంగా ఉండబోతోందని దర్శకుడు సాయికిరణ్ తెలిపారు. ఇంత భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవవరకూ చూడలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. టీజర్‌నుఅక్టోబర్ 30న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. నవంబర్‌లో చిత్రం రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నట్టు నిర్మాత యశ్వంత్ తెలిపారు. శ్రీరామ్ హీరోగా నటిస్తున్నారు. ఖుషి రవి హీరోయిన్‌గా నటిస్తోంది.



# అమ్మవారిని తీర్చిదిద్దిన మహిళా శిల్పకారులు

కోల్‌కత్తా..దసరా ఉత్సవాలకు పెట్టింది పేరు. ఇక అక్కడి కుమర్‌తులి ప్రాంతం.. దుర్గామాత విగ్రహాల తయారీకి కేరాఫ్ అడ్రస్. సాధారణంగా విగ్రహాల తయారీ అంటే పురుషులే ఎక్కువగా కనిపిస్తారు. కానీ దుర్గామాత విగ్రహాలకు నెలవైన ఈ ప్రాంతంలో అరుదుగా కొందరు మహిళలూ తారసపడతారు. అయితే కుటుంబ నేపథ్యం ఉన్నా వీరు ఈ రంగలోకి రావడం అంత సులభం కాలేదు. మహిళలన్న కారణంతో వీరిని విగ్రహ తయారీకి అనుమతించలేదు. అయినా వివక్షను బద్దలుకొట్టుకొని మరీ ఈ రంగంలోకి అడుగుపెట్టి ఈ అతివలు.. తమ స్వస్తాలతో అమ్మకు అందమైన రూపమిస్తున్నారు. దేశంలోనే కాదు.. వీరి కళానైపుణ్యం విదేశాలకూ పాకింది.



అందుకే ఏటికేడు వివిధ రాష్ట్రాల నుంచే కాదు విదేశాల నుంచీ ఆర్డర్లు అందుకుంటున్నారు. మరి, ఈ దసరా ఉత్సవాల సందర్భంగా తమ స్వహస్తాలతో అమ్మవారిని తీర్చిదిద్దిన ఆ మహిళా శిల్పకారుల గురించి ప్రత్యేక కథనం తెలుసుకుందాం...

**ఒక్క రోజు గడువిచ్చారు......** దుర్గామాత విగ్రహాల తయారీలో నిమగ్నమైన తన తండ్రిని చూస్తూ పెరిగింది మాలాపాల్. ఈ క్రమంలో తానూ ఈ కళపై ఇష్టం పెంచుకుంది. ఈ మక్కువ తోనే ఒక్కోసారి విగ్రహతయారీ నేర్చుకుందామని మర్క్‌షాకి వెళ్లడానికి ప్రయత్నించేది మలా. కానీ మహిళ అన్న ఒకే ఒక్క కారణంతో ఆమెను వర్క్‌షాప్‌లోకి వెళ్లనిచ్చేవారు కాదు ఆమె కుటుంబ సభ్యులు. ఇరుగుపొరుగు వారు. అయినా ఆమె వెనకడుగు వేయలేదు. అయితే అంతలోనే ఆమె తండ్రి అనారోగ్యంతో కన్నుమూయడంతో తన సోదరుడితో కలిసి వర్క్‌షాప్ బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించుకుందామె. ఒకసారి ఒక వ్యక్తి తమకు ఒక్క రోజులోనే విగ్రహం తయారుచేసివ్వమని అడిగారు.కాస్త కష్టమే అయినా దాన్నే నేను సవాలుగా తీసుకున్నా. అనుకున్న సమయానికి అనుకున్నట్లుగా విగ్రహం తయారుచేసిచ్చా. విగ్రహ తయారీ మరింత అందంగా కుదరడంతో అందరికీ నా పనితనం అర్థమైంది. అప్పటిదాకా నన్ను విమర్శించిన వారూ ప్రోత్సహించడం ప్రారంభించారు. అంటోన్న మాలా.. ప్రస్తుతం అమ్మవారి విగ్రహాల్ని వినూత్నంగా తీర్చిదిద్దుతున్నారు.

**ఇంటికి పెద్ద కొడుకై.....** కుమర్‌తులి ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దుర్గామాత విగ్రహ తయారీ కళాకారుల్లో హేమంత్ కుమార్ పాల్ ఒకరు. అయితే తన తర్వాత తన ఇద్దరు కొడుకులకు ఇందులో శిక్షణ ఇవ్వాలనుకున్నారాయన, కానీ వారికి ఆసక్తి లేకపోవడంతో తన కూతురు చీనాపాల్‌ని అడిగి చూశారు. అలా నాన్న కోరిక మేరకు స్కూల్ మానేసి ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె. గత పాతికేళ్లుగా ఒంటి చేత్తో ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మరోవైపు పెద్ద కొడుకుగా కుటుంబ బాధ్యతల్నీ తానే మోస్తున్నానంటున్నారామె. 1994లో నాన్న పోయాక పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టా. అయితే అంతకంటే ముందు తరచూ స్టూడియోకొచ్చి నాన్న తయారుచేసిన పాత విగ్రహాలు పరిశీలించే దాన్ని. మట్టి ముద్ద తయారుచేయడం దగ్గర్నుంచి.. ముఖం, ఇతర శరీర భాగాల తయారీ గురించి నేర్చుకున్నా. మొదట్లో నాన్నలా విగ్రహాల్ని అందంగా తీర్చిదిద్దగలనా అన్న సందేహం కలిగింది. కానీ రాన్రానూ ఈ భావన పూర్తిగా తొలగిపోయింది. అయితే ఈ విగ్రహాల తయారీలో పలు సవాళ్లు ఉన్నాయి. ఒక్కోసారి డేట్స్ కుదరకపోవడం, కష్టమర్లు పెట్టిన గడువు తేదీ దగ్గరపడడం, వర్షాకాలంలో విగ్రహాలు తేమకు పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవడం..ఇవన్నీ క్రమంగా అధిగమిస్తూ ముందుకు సాగా. ఇక ఈ వృత్తిలోకొచ్చిన తొలినాళ్లలో కొంతమంది.. ఆడవాళ్లు దేవతామూర్తుల్ని తాకకూడదు. మగాళ్లలా ప్రతిమను అందంగా తీర్చిదిద్దలేరు. అన్న మాటలు వినిపించేవి. కానీ అవన్నీ నేను పట్టించు కోలేదు కాబట్టే పాతికేళ్లుగా ఈ రంగంలో రాణించగలుగు తున్నా.. అంటోన్న చీనా.. ఎత్తైన విగ్రహాల్ని కూడా మట్టి, వెదురు.. వంగటి సహజసిద్ధమైన పదార్థాల తోనే తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. దుర్గామాత విగ్రహాలే కాదు.. గణ పతి, ఇతర దేవతా మూర్తుల విగ్రహాలూ ఆమె చేతిలో రూపొందు తున్నాయి. తన శిల్పకళా నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు–రివార్డులు అందుకున్న చీనా.. ప్రత్యేక వర్క్‌షాప్స్ ఏర్పాటుచేస్తూ.. పిల్లలకు, ఔత్సాహికులకు విగ్రహ తయారీకి సంబంధించిన మెలకువలు నేర్పుతున్నారు.



**అమ్మే గురువు ....** ఓవైపు శిల్పకళా వృత్తిలోకి ఆడవాళ్లు రాకూడదంటూ సమాజం ఆంక్షలు విధిస్తుంటే కంచీపాల్ కుటుంబంలోని ఆడవాళ్లు తరతరాల నుంచీ ఇదే రంగంలో కొనసాగడం గమనార్హం. చిన్న వయసు నుంచే తన తల్లి అర్చనాపాల్‌వద్ద విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్న కంచి.. ప్రస్తుతం కుమర్‌తులి ప్రాంతంలోని పురుష శిల్పకళాకారులకు గట్టిపోటీ ఇచ్చే స్థాయికి చేరుకుంది. తల్లిదండ్రుల తర్వాత పూర్తిస్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. ఒంటి చేత్తో తన విగ్రహ తయారీ కేంద్రాన్ని నడపడమేకాదు.. ఇంటి బాధ్యతల్నీ భుజాలకెత్తుకుంది. ప్రస్తుతం విగ్రహ తయారీ దగ్గర్నుంచి, మా కేంద్రంలో పనిచేసే కార్మికుల పనితీరును పర్యవేక్షించడం, ఆర్థిక లావాదేవీలు.. వంటివన్నీ నేను చూసుకుంటున్నా ఈ రంగంలోకొచ్చిన కొత్తలో చాలామంది నన్ను నిరుత్సాహపరచాలని చూశారు. కానీ నా మనసుకు నచ్చిన పని చేస్తున్నానన్న సంతృప్తి ముందు ఆ మాటలేవీ నాపై ప్రభావం చూపలేకపోయాయి. అయినా విగ్రహాల తయారీకి నైపుణ్యాలుంటే చాలు. కానీ ఆడమగ అన్న తేడా ఎందుకు చూపుతారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. అంటోన్న కంచి.. తాను తయారుచేసిన విగ్రహాల్ని మన దేశంలోని వివిధ రాష్ట్రాలకే కాదు.. ఆస్ట్రేలియా వంటి దూర దేశాలకూ పంపిస్తున్నారు.

**సింగిల్ మదర్‌గా...** మాలా, చీనా, కంచీ పాల్‌లకు విగ్రహ తయారీ అంటే అది వారి రక్తంలోనే ఉంది కానీ కకోలీపాల్‌కు పెళ్లయ్యే దాకా ఈ శిల్ప కళ పెద్దగా పరిచయం లేదు. అందులో మెలకువలూ తెలియవు. అయినా అత్తారింట్లో అన్నీ నేర్చుకొని.. ప్రస్తుతం అమ్మ వారి విగ్రహ తయారీ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందామె.



బెంగాల్ నదియా జిల్లాలోని కృష్ణానగర్‌కు చెందిన ఆమె.. కుమర్‌తులి ప్రాంతానికి చెందిన ఓ శిల్పకారుడని వివాహం చేసుకుంది. ఆ తర్వాతే విగ్రహ తయారీ నేర్చుకున్నానంటోన్న కకోలీ.. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోయాకే పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టానంటోంది. పెళ్లయ్యాక నా భర్త ప్రోత్సాహంతోనే విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కానీ ఆయన పోయాక కుటుంబ బాధ్యతలన్నీ నామీదే పడ్డాయి. నిజానికి ఈ నైపుణ్యాలే కష్ట సమయంలో నాకు ఉపాధి మార్గం చూపాయనిపిస్తుంది. ఆ అమ్మవారి దయ వల్లే ప్రస్తుతం నా ఇద్దరు బిడ్డల్ని ఏలోటూ లేకుండా పెంచగలుగుతున్నా. అయితే విగ్రహ తయారీ కోసం మాకంటూ ప్రత్యేకంగా ఓ స్టూడియో లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంటోన్న కకోలీ. ప్రస్తుతం దుర్గామాత, గణపతి విగ్రహాలతో పాటు ఇంట్లో పూజల సమయంలో ప్రతిష్ఠించుకునే చిన్న చిన్న దేవతామూర్తులకూ తన స్వహస్తాలతో హంగులబద్దుతున్నారు. ❑

## నేటి అలంకరణ

# శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ



" ఘంటాశూల హలాని శంఖమునలే చక్రం ధనుస్సాయకం
హస్తాబ్జైర్దధతీం ఘనాంత విలసచ్ఛీతాంశు తుల్య ప్రభామ్
గౌరీదేహ సముద్భవాం త్రిజగతామాధారాభూతాం మహా
పూర్వ మత్ర సరస్వతీ మనుభజే శుంభాది దైత్యార్దినీమ్ ".

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 6వ రోజు మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువుల తల్లి సరస్వతీ రూపంతో దుర్గాదేవి దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతిదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. శ్వేత వర్ణంలో వుండే హంస ఈ తల్లికి వాహనం. ఆధ్యాత్మిక పరిభాషలో హంసను ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ప్రతీకగా పేర్కొంటారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా ఈ తల్లి మన మనో వికాసం, బుద్ధి, జ్ఞాన చైతన్యం కలిగించి మోక్షమార్గంలో పరమపద సోపానాన్ని కలిగిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసు మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. శరన్నవరాత్రులంటే శరత్ రుతువు కాలంలో వచ్చే మొదటి 9 రోజులు. అలాగే శారదా మాతను ఆరాధనకు ముఖ్యమైన రోజులు. అలాంటి శారదా మాతకు ప్రియమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సరస్వతీదేవిని కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాశం కలుగుతుంది. త్రిశక్తి స్వరూపాలలో సరస్వతీదేవి మూడో శక్తి స్వరూపం. సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రంపై ఈమె నివాసం ఉంటుంది.

అలంకారం : తెలుపు లేదా క్రీమ్ వర్ణంతో కూడిన పట్టుచీర అంచు మాత్రం మెరూన్ రంగు కలిగి వుండాలి.

మంత్రం : 'ఓం శ్రీం హ్రీం క్లీం మహాసరస్వత్యైననమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. పిల్లలకు పుస్తకాలు పంచుతూ, సరస్వతీదేవి అష్టోతరం పఠించాలి.

నైవేద్యం : అమ్మవారికి దద్దోద్యనం, పాయసం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# కండిషనర్ రాస్తున్నారా?



**ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలు తుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.**

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్ నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.
- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑

# చపాతీ పిండిని ఫ్రిజ్‌లో..

**గోధుమ పిండితో చపాతీ, పూరీ, పరాఠా, ప్యాన్ కేక్స్.. వంటి వివిధ రకాల వంట కాలు** చేసు కోవడం మనకు అలవాటే. అయితే పిండి మిగిలిపోయి నప్పుడు, ఎక్కువగా ముందే కలుపుకొన్నప్పుడు.. దాన్ని ఫ్రిజ్‌లో పెట్టుకొని మరో పూట ఉపయోగించు కోవాలనుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల పలు రకాల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

అదే కారణమా? .. పిండి కలిపిన రెండు గంటల తర్వాత అందులో రసాయనిక మార్పులు జరగడం.. బ్యాక్టీరియా, ఫంగస్‌లు అభివృద్ధి చెందడం మొదలవుతుంది. తద్వారా అందులో కొన్ని రకాల విషతుల్యాలు పెరిగిపోతాయి. ఇవి వివిధ రకాల జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. పైగా లోపలి పొర తాజాగానే ఉన్నా.. పై పొర నల్లగా మారడం మన గమనిస్తాం. అంటే దానిపై ఫంగస్ వృద్ధి చెందిందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకోవడం వల్ల అవి రుచించక పోగా ఆరోగ్యానికీ హాని చేస్తాయి. కాబట్టి పిండి కలిపిన రెండు గంటల్లోపే దాన్ని ఉపయోగించకునేలా, అవసరం ఉన్నంత మేర ఏ పూటకు ఆ పూట కలుపుకోవడమే మేలంటున్నారు నిపుణులు.



**ఈ సమస్యలొస్తాయ్ !** ◆ మిగిలిపోయిన పిండిని ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల వాటిలోని పోషకాలు నశిస్తాయి. సాధారణంగా గోధుమ పిండిలో క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు.. వంటివి ఉంటాయి. గంటలు గడిచే కొద్దీ ఇవి తొలగిపోయి.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందుతాయి. ఫలితంగా అజీర్తి, కడుపునొప్పి, విరేచనాలు వంటిజీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. ◆ పిండిని ఎక్కువ సేపు ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల.. ఫ్రిజ్‌లోని వాయువులు పిండిలోకి చేరే ప్రమాదం ఉంది. ఇది వివిధ రకాల అనారోగ్యాలకు, ఒకోకసారి ఫుడ్ పాయిజనింగ్‌కూ కారణముతుందని చెబుతున్నారు నిపుణులు. ◆ నానబెట్టన పిండి గంటలు గడిచే కొద్దీ త్వరగా పులుస్తుంది. అయితే ఇది మరీ ఎక్కువగా పులియడం వల్ల అందులో వృద్ధి చెందే బ్యాక్టీరియా హానికరంగా మారుతుంది. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తినడం వల్ల అది అరగకపోగా.. కడుపంతా పట్టేసినట్లుగా అవుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. ◆ ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఎక్కువంటున్నారు నిపుణులు. ◆ కొంతమంది పిండికలిపే క్రమంలో కొద్దిగా పాలు, ఇతర పాల పదార్థాల్ని కూడా ఉపయోగిస్తుంటారు. అయితే దీనివల్ల పిండి త్వరగా పాడై పోయే ప్రమాదం ఉంటుందట. ◆ సమయం గడిచే కొద్దీ పిండిలోని స్టార్ చక్కెరలుగా రూపాంతం చెందుతాయని, వీటిని తీసుకుంటే మధుమేహ సమస్య పొంచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు పిండిని ఏ పూటకు ఆ పూటే, సరిపడే మోతాదులో కలుపుకోవడం మేలంటున్నారు నిపుణులు. అయితే ఒకవేళ మిగిలితే ఫ్రిజ్‌లో భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.మిగిలిన పిండిని అల్యూమినియం ఫాయిల్ కవర్‌లో, లోపల గాలి లేకుండా దగ్గరికి చుట్టి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. ❑

# ప్రకృతితో మమేకమైన బతుకమ్మ

**పూర్వ కాలంలో ప్రకృతితో మమేకమై తమ చుట్టుపక్కల దొరికే పూలన్నింటినీ సేకరించి వాటిని బతుకమ్మగా పేర్చేవారు. ఆ బతుకమ్మను ఆడి తర్వాత నీటిలో నిమజ్జనం చేసేవారు. అయితే ప్రస్తుతం కాలం మారిపోయి.. మనకు బజార్లో దొరికే పూలతోనే బతుకమ్మ తయారు చేసేసి ఆడుకుంటున్నాం.**

ఒక రకంగా చూస్తే బతుకమ్మకు ప్రకృతిపరంగానూ ప్రాముఖ్యం ఉంది. వర్షాకాలం బాగా వర్షాలు పడి, పూలు విరగబూసి ఉంటాయి. ఆ పూలలో చాలా ఔషధ గుణాలూ ఉంటాయి. ఈ పూలన్నింటినీ తెచ్చి బతుకమ్మ ఆడి నీటిలో కలపడం వల్ల వాటిలోని ఔషధ గుణాలు నీటిలో కలుస్తాయి. ఇలా మన పెద్దవాళ్లు వాళ్లకు తెలియకుండానే ప్రకృతి తమకోసం అందించిన సహజసిద్ధమైన ఔషధాలను ఉపయోగించుకునే వారు. ఇంతకీ విషయానికొస్తే.. బతుకమ్మ తయారు చేయడానికి ఈ పువ్వా ఆ పువ్వా అని లేకుండా.. గడ్డి పువ్వు దగ్గర్నుంచి మన చుట్టూ దొరికే ప్రతి పువ్వూ ఉపయోగించ వచ్చు. అయితే సాధారణంగా మన పెద్ద వాళ్లు.. కొన్ని రకాల పూలను తప్పనిసరిగా ఉపయోగించేవాళ్లు. అవేంటంటే..





మధ్యకు విరుచుకోవాలి. పైభాగాన్ని బతుకమ్మ మధ్యలో వేయ డానికి ఉప యోగించు కోవచ్చు. కాడతో సహా ఉన్న కింది భాగాన్ని పేర్చడానికి ఉపయో గించాలి. మనకు కావాల్సిన రంగులో కొద్దిగా నీళ్లు పోసి, వాటిలో పూలను రుద్దాలి. దీంతో ఆ రంగు పూలకు అంటు కుంటుంది. వీటిని కాస్త ఆరబెట్టి ఆ తర్వాత ఉపయోగించు కోవచ్చు.

**పట్టుకుచ్చు పువ్వు ...** వీటినే కొన్ని చోట్ల సీతమ్మ జడ పూలు అని కూడా అంటారు. వెల్వెట్ క్లాత్‌లా చాలా మృదువుగా కనిపించే ఈ పూలు మంచి రంగుతో అందంగా మెరిసిపోతుంటాయి.



బతుకమ్మలో పేరిస్తే మంచి శోభని స్తాయి.

**తంగేడు...** తంగేడు పువ్వుప్పునే.. గౌరమ్మ.. తంగేడు కాయప్పునే.. అంటూ ఓ బతుకమ్మ పాట కూడా ఉంది. దీని ద్వారానే తెలిసిపోతోందిగా బతుకమ్మ తయారు చేయడంలో తంగేడు పూలకున్న **ప్రత్యేకత ఏంటో..** మన దగ్గర ఎన్ని రకాల పూలున్నా.. తంగేడు పువ్వు లేకపోతే బతుకమ్మ పూర్తవనట్టే అంటారు. కొంతమంది.. బతుకమ్మలో కనీసం ఒక్క తంగేడు పువ్వైనా తప్పనిసరిగా ఉండాల్సిందేట. పచ్చని రంగులో మెరిసిపోయే ఈ పువ్వు బతుకమ్మకు చక్కని రంగునిస్తుంది.

**గునుగు..** దీన్నే గునక పువ్వు అని కూడా అంటారు.



తెల్లగా, పొడుగ్గా ఉండే ఈ పువ్వునూ బతుకమ్మ తయారీలో ఎక్కువగా వాడతారు కేవలం తెల్లని పూలనే కాదు.. వాటికి రంగులద్ది రంగురంగుల పూలనూ బతుకమ్మలో వాడటం చాలాచోట్ల కనిపిస్తుంది. దీనిక ఇరంగు ఎలా అద్దాలంటే.. ముందుగా పూలను తీసుకొని వాటిని

**బంతి....** బతుకమ్మ పండగొచ్చిందంటే చాలు..



బంతి పూలతోనే శోభంతా.. పండగలో చాలామంది ఎక్కువగా ఈ పూలనే ఉపయోగిస్తూ ఉంటారు. పల్లెల నుంచి పట్టణాల వరకూ ఎక్కడైనా ఇట్టే దొరికే ఈ పూలు ముద్దగా, అందంగానూ ఉంటాయి. వీటిలోని వివిధ రకాల రంగులను వేర్వేరు వరుసల్లో ఉపయోగిస్తారు.



**చామంతి...** బతుకమ్మ తయారు చేయడంలో బంతి తర్వాత స్థానం చామంతిదే. ఈ సీజన్‌లో బాగా దొరికే పూలు ఇవే కాబట్టి వీటిని బతుకమ్మలో ఎక్కువగా వాడుతుంటారు.



**మందార...** ఎర్రటి మందార బతుకమ్మకు చక్కటి శోభను తీసుకొస్తుంది. ఒకే రెక్కతో ఉండే మందారాన్నైతే అన్నింటికంటే పైవరుసలో, ముద్ద మందారాన్నైతే కాంబినేషన్‌ని బట్టి బంతిపూలకు పై వరుసలో లేదా కింద ఉపయోగిస్తూ ఉంటారు.



**గులాబీ..** మందార పూలు దొరకకపోతే మంచి కాంబినేషన్ కోసం గులాబీలను కూడా ఉపయోగించుకోవచ్చు.



**గన్నేరు..** వీటిని కూడా బతుకమ్మ తయారీలో ఉపయోగించవచ్చు. మద్దగా ఉండే పూలైతే ఇంకా అందంగా ఉంటాయి.



**నందివర్ధనం...** తెల్లతెల్లని నందివర్ధనంతో అలంకరించిన బతుకమ్మ చక్కటి సువాసన వెదజల్లడమే కాదు.. అందంగానూ కనిపిస్తుంది. అందుకే నందివర్ధనాన్ని ఎక్కువమంది బతుకమ్మ కోసం వాడుతూ ఉంటారు.

**కూరగాయ పూలు...** మామూలు పూలతో పాటు కూరగాయ మొక్కలైన గుమ్మడి, బీర, సొర కాయలాంటి పూలను కూడా ఉపయోగిస్తారు.



.. వీటితోపాటు గడ్డిపూలు, చిట్టిచామంతి పూలు, జిల్లేడు పూలు, స్వర్ణ గన్నేరు, కాశీరత్నం పూలు, కలువపూలు, ఇలా మనకు నచ్చిన పూలు కూడా బతుకమ్మ అలంకరణలో ఉపయోగించుకోవచ్చు. ❑

# వేపకాయ బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో ఏడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఏడు వరుసఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.వేపకాయ బతుకమ్మగా ఆడతారు.

**ఈ రోజు నైవేద్యం :** సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.**(వేపకాయ బతుకమ్మ)**




## చెలి చిట్కాలు

మెంతిపొడిలో కాసిని నీళ్ల కలిపి మొటిమలు బాధించే చోట రాస్తే త్వరగా తగ్గుముఖం పడతాయి. ❑

# కొబ్బరి సేమియా పాయసం

**కావలసిన పదార్థాలు :** కొబ్బరి పాలు - ఒక కప్పు, సేమియా–అరకప్పు, యాలకుల గింజలు– అర టీ స్పూను, నీరు–పావు కప్పు, జీడిపప్పు తరుగు– 2 టేబుల్ స్పూన్లు, కుంకుమపువ్వు కాడలు–2, బెల్లం 2 టేబుల్ స్పూన్లు.

**తయారు చేసే విధానం :** కడాయిలో కొద్దిగా నెయ్యివేసి సేమియా దోరగా వేగించి పక్కనుంచాలి. మరో కడాయిలో కొబ్బరిపాలు పోసి వేడియేయాలి. తర్వాత అందులో నీరు, బెల్లం వేసి అడుగంటకుండా గరిటతో తిప్పుతూ ఉండాలి. రెండు నిమిషాలయ్యాక సేమియా వేసి ఒక పొంగు రాగానే చిటికెడు ఉప్పు వేసి మంట తగ్గించాలి. సేమియా చిక్కబడ్డాక జీడిపప్పు, కుంకుమపువ్వు కలిపి దించేయాలి. ఆ పాయసం మినప వడలతో కాంబినేషన్ బాగుంటుంది.❑






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.